### ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలి : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు




7లో

# జగనన్నకి చెబుదాం.. కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి



7లో

### మహిళలకు సంబంధించిన కేసుల్లో జాప్యం వహించవద్దు -విమ్స్ హాస్పిటల్‌లో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి -డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించండి -పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి -నెలవారీ సమీక్షా సమావేశంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

# పేదల ఇళ్లకు రూ. 15,810 కోట్లు

### ఇక ప్రతి శనివారం హౌసింగ్ డే : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పేదలందరికీ ఇల్లు కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది రూ. 15,810 కోట్లు ఖర్చు చేయనున్నట్టు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలను వెల్లడించారు. పేదల ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వ గత ఏడాది రూ.10,203 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఈమేరకు ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించనున్నట్టు సీఎం జగన్మోహన్‌రెడ్డి వెల్లడించారని అన్నారు. పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

**మే 9 నుంచి జగనన్నకు చెబుదాం**

ప్రభుత్వ సేవల్లో సమస్యలు సలహాలను నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేయటానికి మిగతా 7లో

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నక్కపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు ఎంఎన్‌వి పాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ శిరీష తెలిపారు. మండలంలోని సీతంపాలెంకి చెందిన కోడిబోయిన శ్రీను (30) నక్కపల్లి పెట్రోల్ బంకులో పని ముగించుకుని బైక్‌పై వెళుతుండగా వెనుక నుంచి బైక్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింన ఈ నెల 20న విశాఖలోని ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య వరలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# విశాఖ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో మరో ట్విస్ట్...!

### కేజీహెచ్ నుంచి వినయ్‌ను ఇంటికి తీసుకెళ్ళిపోయిన బంధువులు -వైద్యం సరిగ్గా అందట్లేదని బంధువుల ఆరోపణ -పోలీసుల అదుపులో తిరుమల ఆస్పత్రి యజమాని డాక్టర్ పరమేశ్వరరావు -చికిత్స చేసిన డాక్టర్ శ్రీకాంత్ కోసం గాలిస్తున్న పోలీసులు




7లో

## టిడిపి అధ్యక్షుడుని కలిసిన యనమల దివ్య



**అన్నవరం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడును శనివారం తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జి యనమల దివ్య మర్యాదపూర్వకంగా కలిసారు. కాకినాడ వచ్చిన అచ్చెన్నాయుడిని యనమల దివ్య కలిసారు. ఈసందర్భంగా తుని నియోజకవర్గం రాజకీయపరిస్థితుల గురించి అచ్చెన్నాయుడు ఆరాతీసారు. రాజకీయాలకు కొత్తే అయినప్పటికీ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారంటూ దివ్యను అచ్చెన్నాయుడు అభినందించారు. తుని నియోజకవర్గప్రజలంతా టిడిపి గెలవాలని కోరుకుంటున్నారని అక్కడ అన్యాయాలు ఆక్రమాలను ప్రజలు గుర్తించారని చెప్పారు. తండ్రి యనమలరామకృష్ణుడు స్ఫూర్తితో రాజకీయాల్లో దివ్య ఉన్నతస్థితికి చేరుకుంటారని తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు పొందుతారని చెప్పారు. టిడిపి అచ్చెన్నాయుడితో పాటు మాజీమంత్రి ప్రత్తిపాటిపుల్లారావు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



జెఈఈ మెయిన్సు 2023లో శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరచారు. ఆల్ఇండియా లెవెల్‌లో ఎస్‌సి కేటగిరిలో ఎన్‌సూర్యచరణ్ 61వ ర్యాంకు, జనరల్ విభాగంలో ఎస్‌అశోక్ 5961వ ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ భానుమూర్తి తెలిపారు. కళాశాలనందు ఇస్తున్న జెఈఈ మెయిన్సుకోచింగ్ ద్వారా ఈ సంవత్సరం 17 మందికిపైగా విద్యార్థులు జెఈఈ అడ్వాన్సుకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## ఆరోగ్యకార్యకర్తలులేకనే 'ఆశ్రమ'ల్లో హెల్త్‌సమస్యలు

### రీఓపెనింగ్‌కల్లా నియమించాలి-అధికారపార్టీ సర్పంచ్ నోటివెంట డిమాండ్‌మాట

**కొయ్యూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త**



ఏజన్సీలోని వివిధ ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్యకార్యకర్తలులేకపోవడంతో విద్యార్థినీవిద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలల రీఓపెనింగ్‌కల్లా ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్యకార్యకర్తలను నియమించాలని మండలంలోని యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ ఒకప్రకటనలో కోరారు. మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ పరిధిలోని యు.చీడిపాలెం, పలకజీడి ఆశ్రమపాఠశాలలను శుక్రవారం సచివాలయ అధికారులతో కలిసి సందర్శించిన ఆయన విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు చక్కని విద్యాభ్యాసంతోపాటు వ్యక్తిగతపరిశుభ్రతను అలవర్చుకోవాలని సూచించారు. అయితే విద్యార్థులు ఆరోగ్యపరమైన సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటున్నట్టు గుర్తించినట్టు సర్పంచ్ దడాలరమేష్ వివరించారు. గతంలో ఆశ్రమపాఠశాలల్లో ఆరోగ్యకార్యకర్తలు ఉండేవారని, ఇప్పుడు వారిని అర్థాంతరంగా తొలగించడంతోనే విద్యార్థులు ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్నారన్నారని, కొంతమంది విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని అన్నారు.. రీఓపెనింగ్‌కల్లా ఏజన్సీలోని అన్ని ఆశ్రమపాఠశాలల్లో ఆరోగ్యకార్యకర్తలను(ఎఎన్‌ఎం, హెల్త్‌అసిస్టెంటులు) నియమించాలని ఆయన కోరారు. ఈ విషయమై తాను స్వయంగా జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఓలను కలిసి విన్నవించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి రవీంద్ర, వెల్ఫేర్‌అసిస్టెంటు పద్మనాభం, ఉపసర్పంచ్ చిరంజీవి, దామోదర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాలారంలో మూడోవిడత వైఎస్ఆర్ కంటివెలుగు

### 75మందికి కంటిపరీక్షలు-10మందికి ఆపరేషన్‌కై సిఫారసు

**కొయ్యూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త**



శనివారం మండలంలోని కంతారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని బాలారంలో మూడోవిడత డా.వైఎస్ఆర్ కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి పరిధిలోని బకులూరు, ఎర్రదిబ్బలు, అంకంపాలెం, నెల్లిపూడి, బాలారం, పాతబాలారం, డి.మల్లవరం గ్రామాలకు చెందిన 75మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. వారిలో 10మందికి ఆపరేషన్లకై సిఫారసుచేసారు. మిగతావారికి కళ్లఅద్దాలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.ఎన్.వెంకటరమణ, డా.భాగ్యలక్ష్మి, ఎంపిహెచ్ఇఓ ఎన్.వెంకటరమణ, హెచ్‌వి జి.భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి శోభారాణి, హెల్త్‌అసిస్టెంటు లక్ష్మీరాజ్, ఎఎన్‌ఎం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన అంబేద్కర్ విగ్రహం స్థానే నూతనవిగ్రహం

### దుమంతి సత్యనారాయణ పిలుపుమేరకు ముందుకొచ్చిన సంఘప్రతినిధులు

**కొయ్యూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



ఇటీవల ఈదురుగాలులతో కురిసిన భారీవర్షం కారణంగా మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలోని గుడ్లపల్లిజంక్షన్‌లోని అంబేద్కర్‌విగ్రహంపై చింతచెట్టుకూలి విగ్రహం ధ్వంసమైన విషయం విధితమే. ఈమేరకు కొయ్యూరుకు చెందిన సేవాతత్పరుడు, రెవెన్యూఉద్యోగి దుమంతి సత్యనారాయణ స్పందించి ఈ విషయాన్ని పలు అంబేద్కర్ సంక్షేమ సంఘ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా శనివారం రాజేంద్రపాలెం వచ్చిన ప్రతినిధుధుల బృందం ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. అదేచోట నూతన విగ్రహం ఏర్పాటుకు ముందుకొచ్చారు. ఈ ప్రతినిధి బృందంలో అనకాపల్లి జిల్లా ఎఐఎం అధ్యక్షులు సాల్మన్‌రాజు, ఎపి ఆదివాసీహక్కుల సాధనసమితి రాష్ట్రఅధ్యక్షులు ఎన్.కళ్యాణ్ఆదివాసీ, నర్సీపట్నం ఎఐఎం డివిజన్‌కార్యదర్శి కె.మల్లేశ్వరావు ఉండగా, స్థానిక గిరిజన సంఘంనేత సరుమూర్తి సూరిబాబు పాల్గొన్నారు.

## సమాజంలో అసమానతలు తొలగేందుకు ఉన్నత చదువే మార్గం



**మాకవరపాలెం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రతీ ఒక్కరూ ఉన్నతమైన చదువు చదివితే అకుంబాలు అర్థికంగా బలపడి తద్వారా అసమానతులు తొలగేందుకు దోహదపడతాయని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు శనివారం మండలంలో బూరుగుపాలెం గ్రామంలో ఎస్సీకాలనీలో ఫౌరహక్కుల ధినోత్సవం జరిగింది. మండల తహాశీల్థార్ మండల మెజిస్ట్రేట్ ప్రసాద్‌రావు పాల్గోన్న సమావేశంలో ఎంపిపి మాట్లాడారు. ప్రతీ వ్యక్తికి సమాజంలో స్వేచ్ఛగా వారి హక్కులకు ఎటువంటి భంగం కలుగ కుండా జీవించే హక్కు ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ ఫౌరుడు తనహక్కులను వినియోగించుకునే అధికారం ఉందన్నారు.గ్రామంలో పోడు వ్యవసాయదారులకు న్యాయం చేసేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్థార్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ అసమానతలు రూపు మాపి సమాజంలో సమున్నత స్థానం చేరుకునేందుకు ఉన్నతమైన విధ్యను సాధించడంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ సభ్యులు ఎం. అప్పలరాజు సాంఘిక సంక్షేమశాఖ నుంచి ఎస్.ఎ.రెహమాన్ రెవినూ ఇన్‌స్పెక్టర్ జాబ్రీ గ్రామరెవిన్యూ అధికారి లక్ష్మణరావు ఎస్సీకాలనీలో ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## వాసవీమాత జయంతి సందర్భంగా శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి

### ఆలయంలో ప్రత్యేక పూజలు : హోమం, అన్నప్రసాద కార్యక్రమాలు

**పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

ఈనెల 30వ తేదీ ఆదివారం శ్రీవాసవీమాత కన్యాకా పరమేశ్వరీ జన్మదినం సందర్భంగా పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు,హోమం కార్యక్రమం అలాగే ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నామని వాసవీ ఎన్ గోల్డేన్ స్టార్,ఇంటర్నేషనల్ ప్రోగ్రామం కో ఆర్డినేటర్ సత్యవరపు సోమరాజు, ఉప్పల వెంకటరత్నం, డివిఎన్ అప్పలరాజు (మూర్తి) శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుట్టగుళ్లి సుబ్బారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టీపుల్ వుడా త్రినాధరావు, వాసవీ ఎన్ గోల్డెన్ స్టార్ శ్రీనాధు శ్రీను శిరీషా దంపతులు హాజరుకానున్నారని సత్యవరపు సోమరాజు,ఉప్పల వెంకటరత్నం, డివిఎన్ అప్పలరాజు (మూర్తి) తెలిపారు.

## విధుల్లో చేరిన డిఎస్పీ సత్యనారాయణ



**పరవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

స్థానిక పోలీసు సబ్‌డివిజనల్ అధికారిగా కేవి సత్యనారాయణ విధుల్లో చేరారు. ఈమేరకు శనివారం జెయన్ ఫార్మాసిటిలో ఉన్న డిఎస్పీ కార్యాలయంలో ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌చార్జి డిఎస్పీగా పనిచేసిన శ్రీనువాసరావు నుండి నూతన డిఎస్పీ చార్జి తీసుకున్నారు.నూతన జిల్లాలు ఏర్పాటు అయిన తరువాత అనకాపల్లి జిల్లాలో పరవాడ మండలం విలీనం అవడంతో పరవాడ, అచ్యుతాపురం, యలమంచిలి పారిశ్రామిక వాడలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పరవాడను ప్రత్యేకంగా సబ్‌డివిజన్‌గా మార్చి డిఎస్పీ పోస్టును సృష్టించారు. అప్పటి నుండి అనకాపల్లి యస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్పీ శ్రీనివాసరావు పరవాడ పోలీసు సబ్‌డివిజన్‌కు ఇన్‌చార్జిగా పనిచేసారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా పనిచేస్తున్న కేవి సత్యనారాయణ పరవాడ డిఎస్పీగా నియమితులైన సంగతి తెల్సిందే. నూతన డిఎస్పీని సబ్‌డివిజన్ పరిధిలోగల సిఐలు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా డిఎస్పీ సత్యనారాయణ డివిజన్‌లో ఉన్న సిఐలకు పలు సూచనలు చేస్తు శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని అన్నారు, సబ్‌డివిజన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహంగా మెలగాలని అనుకోని సంఘటనలు జరిగినప్పుడు పోలీసులను ఆశ్రయించిన భాదితులకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని సూచించారు.డివిజన్ పరిధిలో పోలీసు శాఖకు సంభందించి ఎటువంటి విషయాలనైనా తనకు తెలియపర్చాలని అంటు విధి నిర్వాహణలో పోలీసు అధికారులు, సిబ్బంది సక్రమంగా వ్యవహారించాలని సూచించారు.

## మే 10వ తేదీలోగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫీజులు చెల్లించాలి

### పాడేరు డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ చిట్టిబ్బాయి

**పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యాపకులు సహాయ కేంద్రం -128 ద్వారా 2017 నుంచి 2022 వరకూ అడ్మిషన్లు పొందిన ప్రథమ,ద్వీతీయ,తృతీయ సంవత్సరం బిఎ,బికాం,బిఎస్సీ విద్యార్థినీ విద్యార్థుల సెమిష్టర్ 6,4,2 పరీక్షా ఫీజులు వచ్చే నెల మే 10వ తేదీలోగా చెల్లించాలని కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి,అధ్యాయన కేంద్రం కో ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పరీక్షా ఫీజు యూనివర్సిటీ వెబ్ సైట్‌లో ఫీజు చెల్లించి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని అప్లికేషన్ నంబర్‌పై పరీక్షా ఫీజు చెల్లించవచ్చని ప్రిన్స్‌పాల్ తెలిపారు.అలాగే తృతీయ సంవత్సరం సైన్సు విద్యార్థులు సెమిష్టర్-5 యొక్క పై సైన్సుప్రాక్టికల్స్‌మే 1వ తేదీన జరగనున్నాయని విశాఖ మద్దిలపాలెం డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలిపారు.సైన్సు విద్యార్థులు సెమిష్టర్ -5 ప్రాక్టికల్స్‌కు తప్పని సరిగా హాజరుకావాలని కోఆర్డినేటర్ మురళీధర్‌రావు సూచించారు.మరిన్న వివరాల కోసం 9490458695,7382929728 లేదా 9494372020 సెల్ నంబర్లను సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ డాక్టర్ చిట్టిబ్బాయి సూచించారు.

## 166 కేజీల గంజాయితో ఇద్దరు అరెస్టు

### హోండా సిటీ కారు సీజ్

**పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు మండలం గుత్తులపుట్టు జంక్షన్ వద్ద వాహనాలు తనీఖీలు చేస్తుండగా అనుమాన స్పదంగా వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా అందులో 166 కేజీలు ఎండు గంజాయి అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నామని ఎస్‌ఈబి పాడేరు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం గుత్తులపుట్టు జంక్షన్ వద్ద వాహనాలు తనఖీ చేస్తుండగా అటుగా వస్తున్న కారును తనిఖీ చేయగా అక్రమ గంజాయి రవాణా బయటపడిందన్నారు.దీంతో గంజాయి స్వాధీనం చేసుకుని కారులో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న జి.మాడుగుల మండలం భీరం పంచాయితీ సలమరంగి గ్రామానికి చెందిన వంతాల కోటేశ్వరరావు, పెదబయిలు మండలం కుంతుర్ల పంచాయితీ గొలుగొండ గ్రామానికి చెందిన కొర్రా రాంబాబులను అరెస్టు చేసామని అలాగే ఎపి 16 ఎకె4689 నెంబర్ గల హోండా సిటీ కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు సిఐ సంతోస్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మే 1వ తేదీన పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

మే 1వ తేదీ (సోమవారం) పాడేరు పట్టణం సుంద్రుపుట్టు వద్ద నెలకొని ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సిద్ధమఠం వద్ద శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర గోవింద మాంబ అమ్మవారి కళ్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పాడేరు విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు నవర గోవిందరావు, సంఘం అధ్యక్షులు కొమ్మోజు వెంకటరమణ,ప్రధానకార్యదర్శి శ్రీశైలపు నానాజీ పేర్కొన్నారు.కళ్యాణ మహోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1వ తేదీ సాయంత్రం ఉత్సవ మూర్తులతో భారీ ఊరేగింపుగా నేల వేషాలు,బాణా సంచా కాల్చుతూ పాడేరు పట్టణపురవీధుల్లో నిర్వహించనున్నామని వారు తెలిపారు.అలాగే విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు,మహిళలతో అమ్మవారి సారె ఊరేగింపు నిర్వహించనున్నామని అలాగే ఆదివారం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమరాధ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయ వంతం చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు నవర గోవిందరావు, సంఘం అధ్యక్షులు కొమ్మోజు వెంకటరమణ, ప్రధానకార్యదర్శి శ్రీశైలపు నానాజీ కోరారు.

## 98వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పెందుర్తి ప్రభాతవార్త**

శనివారం 98వ వార్డు మైత్రినగర్‌లో సుమారు 19.5 లక్షలు జివిఎంసి తన సాధార నిధులతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్‌కు 98 వార్డు కార్పొరేటర్ పిసిని వరహానరసింహం మైత్రి నగర్ వాసులతో, సచివాలయం సిబ్బంది, జివిఎంసి సిబ్బందితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పిసిని వరహానరసింహం మాట్లాడుతూ ఈ నిధులు మంజూరుకు సహకరించిన మేయర్‌కు, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జివిఎంసి 98వ వార్డు అభివృద్ధి నిదులతో టెండర్లు పూర్తి చేసుకుని శంకుస్థాపనలు చేయడానికి పనులు ప్రారంభించిన సిద్ధంగా ఉన్న సిసి రోడ్లు రిటైనింగ్ వాల్స్, బీటి రోడ్లు, సిసి కాలువలు, ఎస్‌డబ్ల్యూ కాలువలు పనుల వివరాలు తెలియజేయడమైంది. పద్మావతి నగర్ మూడవ వీధి చివర గెడ్డకు రిటైనింగ్ వాల్ 19.95 లక్షలు, పద్మావతినగర్ మెయిన్‌రోడ్డు వరకు సి.సి రోడ్డు 18.60 లక్షలు, మైత్రినగర్ సి.సి రోడ్డు 15.30 లక్షలు, షిప్యార్డ్ లేఔట్ పార్క్ ఏరియా వద్ద సి.సి రోడ్డు 14.00 లక్షలు, శంకుస్థాపన కలుపుకోని మొత్తం 1.07 లక్షలు త్వరలో పనులు శంకుస్థాపన చేసుకుని పనులు ప్రారంభమవుతాయి. ఈ శంకుస్థాపన పై స్థానికలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఏఈ, 98వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచదర్లా. శ్రీనివాస్ ,వార్డు కార్యదర్శి ఊరివిటి ఈశ్వరరావు, యువత ఉపాధ్యక్షులు సారిపిల్లి నరసింహామూర్తి, మజ్జి చంద్ర శ్రీనివాసరావు, నరసింహామూర్తి రాజు మహిళలు, స్థానికలు పాల్గోన్నారు.

## రైతులకు వ్యవసాయ యంత్రాలు పంపిణీ

**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖ ద్వారా రైతు భరోసా కేంద్రంలో వైఎస్సార్ యంత్ర సేవ పథకంలో భాగంగా అర్హులైన రైతులకు కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా ఆరు గ్రామాల్లో అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్రలను పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి ఉమా ప్రసాదు ఆధ్వర్యంలో ట్రాక్టర్, రోటోవేట్స్, స్ప్రేయర్, సుమారు 3.5 లక్షల విలువైన యంత్రాలను శనివారం అందజేశారు. మండలంలో 14575 మందికి పీఎం కిసాన్ చేయాల్సి ఉండగా 1750 రైతులు మిగిలిపోయారని, తక్షణమే ఇకే వైసి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ డి.ప్రసాదు కంచాల రాజు, రైతులు అయినంపూడి సురేష్ రాజు, రామచంద్రరాజులు ఉన్నారు.

## సేవే మా లక్ష్యం... పేదలకు అండగా హెటిరో

### టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం పంపిణీ



**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సేవే మా లక్ష్యంగా మండలంలోనే కాకుండా జిల్లాలో పలుచోట్ల పలు కార్యక్రమాలు పేదలకు ఉపయోగపడే విధంగా చేపడుతు వస్తున్నామని హెటిరో సంస్థ స్టేఫ్టీ జిఎంఎస్. కుల్లయ్యరెడ్డి ఫైనాన్స్ జీఎం ఎం.సుబ్బారెడ్డిలు సంయుక్తంగా అన్నారు. చైర్మన్, రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారధి ఆదేశాల మేరకు పేదలను ఆదుకోవాలనే లక్ష్యంలో భాగంగా నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి పరిధిలో ఉన్న టీబీ పేషెంట్లకు ఆరు నెలలకు సరిపడే ఎనిమిది రకాల పౌష్టికాహారం బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ ఆదేశాలను అనుసరించి హెటిరో ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో ఉన్న 476 మంది టీబీ పేషెంట్స్‌కు ఆరెనెలల పాటు ఉపయోగపడే విధంగా రూ. 20లక్షలు ఖర్చుచేసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇదే కాకుండా 50 పడకల ఆసుపత్రి అభివృద్ధితో పాటు కంటి పరీక్షల ఆసుపత్రి ఉచితంగా కళ్లాద్దాలు ఇవ్వడం జరుగుతుందని కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డిలు చెప్పారు. హెటిరో విద్య, వైద్య, త్రాగునీరు, రహదారులు, మొక్కలు నాటే కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతూ వైద్యానికి పెద్ద పీఠ వేస్తున్నామన్నారు. కొద్ది రోజుల్లో చైర్మన్ బండి పార్థసారధరెడ్డి పరిశీలనలో ఉన్న నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి అన్ని అంగులతో అంబులెన్స్ దానికి అందుబాటులో ఉండే విధంగా డ్రైవర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వైద్యులు, సూపరింటెండెంట్ జనార్ధన్, పలువురు వైద్యులు బి.ఈశ్వర్ ప్రసాదులు మాట్లాడుతూ హెటిరో సేవలకు వెలకట్టలేమని, ఇలా ముందుకొచ్చి మేమున్నామని పేదలకు భరోసా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెటిరో సిబ్బంది సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## వైవి సుబ్బారెడ్డిని కలిసిన సచివాలయ కన్వీనర్లు కష్టపడండి - వైవి



**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

టీటీడీ చైర్మన్ వైకాపా రీజియన్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని మండలంలోని వేంపాడు, నక్కపల్లిలో ఉన్న సచివాలయ కన్వీనర్లు కలిశారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు సారధ్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో నక్కపల్లికి వచ్చిన సందర్బంగా కలిశారు. కలిసిన వారిలో నక్కపల్లికి చెందని మాజీ సర్పంచ్‌తుమ్మాకల్పన, ఎల్లేటి సత్యనారాయణ, వేంపాడుకు చెందిన అయినంపూడి సురేష్ వర్మతోపాటు కొల్నాటి దుర్గాప్రసాద్, గొడుగుల బంగారాజులు కలవగా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని వైవి సూచించారు.



## గ్రామీణంలో గొప్ప విద్యాసంస్థ గురూస్... ఉత్తమ విద్యార్థులే లక్ష్యంతో బోధన ఉండాలి

### అట్టహాసంగా గురూస్ వార్షికోత్సవం

**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



నక్కపల్లి గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ లక్ష్యాలతో ఉత్తమ విద్యార్థులను తయారు చేసే విధంగా అడుగులు వేస్తున్న గురూస్ లాంటి విద్యా సంస్థలు ఈ ప్రాంతంలో ఉండడం సంతోషదాయకమని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు అన్నారు. నక్కపల్లి పట్టణంలో ఉన్న గురూస్ విద్యాసంస్థల రెండవ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి కరస్పాండెంట్ సుబానీ అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





తల్లిదండ్రులను సంతోష భరితులను చేశారు. ఈ మేరకు జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ స్వంత, గడ్డపై ఎదిగిన సుబానీ ఈ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఎంతో కొంత అవకాశం కల్పిం చాలనే ఉద్దేశ్యంతో ముందుకువచ్చి గురూస్ విద్యా సంస్థల పేరున గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పడం వలన ఎంతో ఉపయోగాలు చూడగలుగుతున్నామన్నారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణగా నడుచుకుంటే అనుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతామని, ప్రవైవేటు విద్యాసంస్థ పేద విద్యార్థుల పట్ల సహకారులుగా ఉండాలని, సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం చైర్మన్ సుబానీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచ్ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, వైకాపా సీనియర్ నాయకులు శీరం నర్సింహామూర్తి, చేకూరి శ్రీరామచంద్రరాజు, రైతు నాయకులు అద్దేపల్లి నూకినాయుడు, పోలిశెట్టి పెద ఈశ్వరరావులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీకి రాజయ్యపేట కంచుకోట... నిరూపిద్దాం : కొప్పిశెట్టి

**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట పంచాయితీ పరిధిలో ఉన్న శివారు గ్రామాల్లో ఎన్ని పార్టీలు వచ్చినా టీడీపీ కంచుకోటగా నిరూపిద్దామని అందుకోసం ఇప్పటి నుంచే అడుగులు వేద్దామని మండలం టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. నక్కపల్లి నూకాలమ్మ గుడి వద్ద శనివారం రాజయ్యపేట టీడీపీ కార్యకర్తలతో భవిష్యత్తు కార్య చరణపై చర్చించారు. గ్రామంలో భారీ ఎత్తున ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేటట్టు, ప్రతీ ఓటరును కలిసేటట్టు, 2024 లో చంద్రబాబును సీఎంగా చేసేటట్టు సైనికుల్లా పనిచేసేటట్టు సమీక్ష చేశారు. ఒక్క సంవత్సరం పాటు కష్టపడితే మంచిరోజులు వస్తాయని, అటు చంద్రబాబు, ఇటు వంగలపూడి అనిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాజయ్యపేట పార్టీ నాయకులు పిక్కి శ్రీను, సత్తియ్య, గంగరాజు, వాసుపల్లి శివ, సిరిపల్లి అప్పలరాజు, కారేనల్ల, పిక్కి కోదండరావు, నాగరాజు, దేవుడు, లోవరాజు, తాతాజీ, కె.పెంటయ్య, పి.లక్ష్మణ, రమణ, వి.రాజు, పి.కాశీ, సిహెచ్ రామకృష్ణ, సిహెచ్ అప్పలరాజులు ఉన్నారు.



## శంకర్ ఫౌండేషన్‌లో గ్లూకోమా కుటుంబ కంటి వైద్య శిబిరం

పీఎం పాలెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాం చిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట, విశాఖపట్నం, గ్లూకోమా వ్యాధి నిర్మూలించడంలో కుటంబ కంటి వైద్య శిబిరం కార్యక్రమాన్ని నెలలో ప్రతీ ఆఖరి ఆదివారం ఆసుపత్రిలో నిర్వహించ బడుతోంది. ఆదివారం 30న ఈ కంటి వైద్య శిబిరాన్ని రోగుల సౌకర్యార్థం ప్రారంభిస్తారు. గ్లకోమా వ్యాధి కలిగిన రోగులు వారి కుటంబంలోని ప్రతీ ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దృష్టి లోపాన్ని సరిదిద్దుకోవాలని కే.బంగార్రాజు, డీజీఎం(పి.ర్.) తెలిపారు. శంకర్ ఫౌండేషన్ గ్లూకోమా స్పెషలిస్ట్ డా.తమ్మినేని రవీంద్ర ఆధ్వర్యంలోని డాక్టర్స్ గ్లకోమా వ్యాధిని నివారించడంలో తగిన చికిత్స, సలహాలను రోగులకు అంద చేస్తారు. గ్లకోమా అనేది నిశ్శబ్దంగా కంటి చూపును అపహరించేవ్యాధి అని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు, తగిన సమయంలో కంటి శస్త్ర చికిత్సలు చేయించుకొని, గ్లకోమా వ్యాధి నిరోధానికి ప్రజలు కృషి చేయాలనీ తద్వారా కంటిచూపును కాపాడుకోవాలని డా.రవీంద్ర తెలిపారు. గ్లకోమా వ్యాధిపై ప్రజలలో అవగాహనా, పరిజ్ఞానాన్ని కలిగించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. శంకర్ ఫౌండేషన్ గ్లకో మా వ్యాధిని నిరోధించడంలో ప్రజల్లో అనేక అవగాహనా కార్యక్రమాల ను చేపడుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వున్నసమాచారం ప్రకారం భారత దేశంలో సుమారు 40సం.లు, వయస్సుపై బడినవారు సుమారు కోటి పదిలక్షలు జనాభా గ్లకోమా వ్యాధితో బాధపడుతున్నారు. సుమారు యాభై శాతం ప్రజలు గ్లకోమా వ్యాధి గురించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోలేదని సమాచారం. కేటరాక్ట్ తరువాత గ్లూకోమా కంటి చూపుని హరించే వ్యాధి అని డాక్టర్స్ తెలియచేస్తున్నారు. ప్రపంచంలో 45లక్షలు జనాభా గ్లకోమా వ్యాధితో కంటి చూపును పోగొట్టుకున్నారని సమాచారం ఉందన్నారు.

## శిల్పారామంలో నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించనున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 4న సాయంత్రం 6గం. నుంచి టిఎస్ కళాసమితి హైదరాబాదు వారిచే కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## 76,196 గడపల్లో మా నమ్మకం నువ్వే జగన్

### 724 గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం -జగనన్నే మా భవిష్యత్తు -విలేఖరుల సమావేశంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

చింతపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త



జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గంలో ఉన్న 93,662 గడపలకు గానూ 76,196 గడపలను వైఎస్ఆర్ సీపీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సందర్శించి పార్టీపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగిందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ మేరకు జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం చింతపల్లి జిల్లా పరిషత్ అతిథి గృహంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆమె మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరంఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది మే11న ప్రారంభమైన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాను సంవత్సరం పొడవునా ప్రజల్లోనే ఉంటూ ప్రజలతో మమేకం అయ్యే ఉన్నానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగేళ్ల లో అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు తీరు ఎలా ఉంది, ప్రభుత్వం పైనా పార్టీ పైనా ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకోవాలనే ఉద్దేశంతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని భాగ్యలక్ష్మి చెప్పారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి ప్రజలు ఎటువంటి మార్పులు ఆశిస్తున్నారన్న విషయం తెలుసుకోవడం కోసమే తొలిసారిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ వినూత్న కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఇదే కార్యక్రమంలో భాగంగా సమస్యలను తెలుసుకోవడం, ఆయా ప్రాంతాలు, ఆయా గ్రామాల అభివృద్ధికి ప్రజల నుంచి నేరుగా సూచనలను స్వీకరించడం జరిగిందని చెప్పారు పాడేరు నియోజకవర్గంలో దాదాపుగా ఉన్న 97 గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రతి గ్రామంలోనూ సమస్యలు తెలుసుకోవడం వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఒక పక్క ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూనే మరోపక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కూడా నిర్వహించడం జరిగిందని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రతినిధిగా తాను వెళ్లి సమస్యల్ని తెలుసుకోవడం, సాధ్యాసాధ్యాలను బట్టి అప్పటికప్పుడు సచివాలయాలకు కేటాయించిన నిధులతో వాటిని పరిష్కరించడం కొన్ని ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. ఇదే మాదిరిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గృహసారథులు, కన్వీనర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారున్ని కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపైనా, ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సర్వేను నిర్వహించారన్నారు. పాడేరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఉన్న 93,662 గడపలలో 76,196 గడపలను మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా 1500కు పైగా వాలంటీర్లు, 3,002 మంది గృహసారథులు పాడేరు సందర్శించడం జరిగిందని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అర్హత ఒకటే ప్రామాణికంగా అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలే ఈరోజు ప్రతి గడపలోనూ అండగా నిలిచాయని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు.

## రెచ్చిపోతున్న కార్పొరేటర్ సురేష్

5వ పేజీ తరువాయి..

బర్మాకాలనీ, హనుమాన్ నగర్, నెహ్రూ నగర్ అశోక్ నగర్ ఎంబిజే కాలనీ వాసులపై జులాన్ని ప్రదర్శిస్తూ వారిని తమ దారిలోకి తెచ్చుకోవాలని రాత్రి అనక పగలనకుండా తమ దందాలను కొనసాగిస్తున్నారు. వీళ్లేతే వారి అదిరించి బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అందువల్ల ఆ ప్రాంత వాసులు తీవ్ర ఆగ్రహం సురేష్ పై వ్యక్తం చేస్తున్నారు. అందిన కాడికి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న వారికి పాస్‌లిప్పిస్తానంటూ (విధులకు హాజరుకాకుండా చేసేందుకు) ఒక్కొక్కరి నుండి అధిక మొత్తంలో డబ్బు దండు కుంటున్నారు. సురేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో పలు పరిశ్రమలు ఉండటం వల్ల ఆయన రొట్టె విరిగి నేతిలో పడినట్టు చందంగా ఆయన పెట్రేగిపోతున్నారు. అందినకాడికి దోచుకోవడం ఆయన నైజంగా మారింది. ఇక భవనిర్మాణాలు జరిగే చోటుకు తన అనుచరులను, జీవీఎంసీ అధికారులను పంపించి పరోక్షంగా వసూళ్లు కు పాల్పడుతున్నాడు. వారు కూడా మీరు కార్పొరేటరును కలవకపోతే నిర్మాణం పనులు ఆపేస్తామంటూ యజమానులపై ఒత్తిడి తెస్తేలా హుకుం జారీ చేస్తున్నారు. తన అనుచరులతో భారీ స్థాయిలో వసూళ్లు చేస్తున్నారని బాధితులు ఏ విధంగా సురేష్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని న్యాయం కోసం చూస్తున్నారు. ఆయన భూదందా భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ విభాగాలలో పనిచేసే సిబ్బంది, వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులే వాపోతున్నారు. సొంత పార్టీ కార్యకర్తలపైనా సురేష్ దాడులకు పాల్పడిన సంఘటనలు ఇప్పటికే మల్కాపురం పోలీసులు కేసులు నమోదు చేశారు. క్రమశిక్షణ తప్పడని ఒక్కప్పుడు పార్టీ నన్ను సస్పెండ్ చేయడంతో అందరి కాళ్లు పట్టుకుని కార్పొరేటర్‌ను అయిపోయాననే గర్వంతో విర్రవీగిపోతున్నాడని ఆ ప్రాంత వాసులే చెబుతున్నారు. కనీసం దళితులని కూడా చూడకుండా బ్యాగులు కట్టుకుని జీవిస్తున్న మహిళాలను కనకరాజు అనే వ్యక్తి దుకాణాన్ని దౌర్జన్యం చేయించిన వయనం పాటకులకు తెలిసిందే వ్యక్తి గత కక్షతో దుకాణ యజమాయిన్యాన్ని దగ్గర చేసుకుని ఓకేసారి రెండింతలు అద్దె పెంచేయడంతో లబ్ధిలో డిపాజిట్ వసూలు చేయాని ఒత్తిడి తెచ్చాదు చెప్పినంతా చెల్లించకపోతే దుకాణం మూసేయాల్సి వస్తుందంటూ సురేష్ అనుచరులు యజమానితో చెప్పించడంపై బాధితులు కన్నీరుమున్నీరయ్యాడు. సురేష్ ఆక్రమాలపై పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధమై పోయారు. ఆయన కు వ్యతిరేకంగా ఉండే వ్యక్తుల్ని పిలిపి మీరంతా తనకు మద్దతు పలకాలని లేదంటే ఇబ్బందులు తప్పవంటూ సురేష్ బెదిరింపులకు పాల్పడుడంపై బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. ఆయన వేద బొట్ట అనే తారతమ్యం లేదు దున్నలు ఇష్టే చేసుకునే వ్యక్తిని కూడా వదల్లేదు ఆయన పై తన ప్రతాపం చూపించాడు. సురేష్ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అయిపోవాలన్నారంటూ అందరి వద్ద గొప్పలు చెప్పుకుంటూ పార్టీ పెద్దలందరూ తన సొంత మనుషులే నేను పోటీ ఫైనల్లో ఉన్నానని చెప్పుకుంటున్నారు సురేష్ అండ్ బ్యాచ్ దోచుకుంటోంది. పేదల ఇళ్ల కట్టుకుంటుంటే జీవీఎంసీ అధికారులు నరకం చూపిస్తున్నారంటూ సాక్ష్యాత్తు జీవీఎంసీ కమిషనర్లను కలిసిన సేపే తప్పుడోవ పట్టిస్తూ తన పని చేసుకుంటూ పోతున్నాడు. సురేష్ దందాలపై విశాఖ నగర పాలక సంస్థలోనూ చర్చ నడుస్తోంది. అందరితో గొడవ పడటం ఆయన నైజంగా మారింది తొలినుంచి పార్టీని భుజాలపై నడిపిస్తున్న వారిని కాదని ఇతర పార్టీల కార్యకర్త లకు మద్దతిస్తుండడంపైనా వైసీపీ కార్యకర్తలు మండిపడుతున్నారు. పార్టీ పెద్దలు ఇకనైనా సురేష్ ఆక్రమాలపై దృష్టి సారించకపోతే పోయేది పార్టీ పేరు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు

## సమాజ సేవతోనే ఆత్మసంతృప్తి

### -వివేకానంద ఆశ్రమంలో అన్నదానం వస్త్రదానం

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అటువంటి తరుణంలోనే ఎవరికైనా ఆత్మసంతృప్తి సాధ్యమని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. వివేకానంద అనాథ వృద్ధుల ఆశ్రమంలో శనివారం ఆరోత్ అప్పలనాయుడు నాల్గో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు వేతులమీదుగా అన్నదానం వస్త్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ వివేకానంద సంస్థకి ప్రతియేట తానుకూడ వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, అనాథలు అనే భావనలేకుండా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఉండే మాదిరిగానే భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఈశ్వరరావు, గంగాధర్, బాలకోటి తదితరులు చేతుల మీదుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు తొలుత సంస్థ సభ్యులు ప్రార్థనలు చేపట్టారు.

## ఆకాంక్ష భరిత పరిపాలన సాగిస్తున్నాము

### ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలి : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

టిడిపి హయాంలో పింఛను తీసుకోవడానికి పడ్డ ఇబ్బందులను సిఎం జగన్ తొలగించారని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఒక లబ్ధిదారుడు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు అందుకే ప్రజలు ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగేస్తున్నారని బదులిచ్చారు. అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేసే మరల జాన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా దోహద పడాలని కోరారు. శనివారం మాడుగుల మండలంలోని ఎమ్.కోడూరు సచివాలయంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోడూరు గ్రామంలో 20 సంక్షేమ పథకాల ద్వారా 4,850 మందికి 11,94,16,081 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పారు. జగనన్న ఇళ్ళు పథకం ద్వారా 199 మంది లబ్ధిదారులకు 3.58 కోట్ల రూపాయలు విలువైన ఇంటి స్థలాలు, ఇళ్ళు నిర్మాణ వ్యయం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు కోసం రూ.70 లక్షల మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనుల ప్రారంభం కాగలవన్నారు. కోడూరు మెయిన్ రోడ్డు నుండి ఎస్టీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసి రోడ్డు ఆధునీకరణకు చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారు. సచివాలయం పరిధిలో ఉన్న అత్యవసర పనులను నిమిత్తం రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల త్వరితగతిన పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎంపిపి వి.రామధర్మజ, జడ్పిటిసి కె రమణమ్మ, గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంజీవ రావు, ఎంపిడిఒ పి మీనాకుమారి, మండల గ్రామ స్థాయి నాయకులు, అధికారులు,పాల్గొన్నారు.

## టి.డి.పి. ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు, భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గంలో ఉన్న 3,4,5, 6,7,8, 98 వార్డులో ఉన్న మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లకు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు, బూత్ ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. శిక్షణ కార్యక్రమం 30న ఆదివారం మధ్యాహ్నం 2గం.లకు చిట్టివలస శ్రీనివాస కళ్యాణ మండపం జరుగునని ఆర్టీఎస్, టెలిగ్రామ్ బాట్, మన టిడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ తదితర అంశాలపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించిన శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కావున పైన సూచించిన వారందరూ తప్పకుండా హాజరు కావాలని భీమిలి టి.డి.పి. అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరుతున్నామన్నారు.

## విశాఖ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో మరో ట్విస్ట్..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కిడ్నీ వ్యవహారంలో మరో ట్విస్ట్ జరిగింది.. కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారంపై డీసీపీ ఆనంద్ రెడ్డి నేతృత్వంలో సీసీఎస్ పోలీసులు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. కిడ్నీ బాధితుడు వినయ్ కుమార్‌ను ఈ నెల 27వ తేదీ రాత్రి 8గం.కు వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్ తరలించిన సంగతి కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో కేజీహెచ్‌లో ఉన్న బాధితుడు వినయ్ కుమార్ ను కుటుంబసభ్యులు బలవంతంగా ఇంటికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో వైద్యం సరిగా అందట్లేదని ఆరోపిస్తున్నారు. పరీక్షల పేరుతో రకారకాలు టెస్టులు చేస్తున్నారని అతని బంధువులు పేర్కొన్నారు. అయితే కెజిహెచ్ సూపరింటెండెంట్ పి.అశోక్‌కుమార్ మాత్రం కిడ్నీ బాధితుడు వినయ్‌కుమార్‌కు అన్ని రకాలుగా వైద్యం అందిస్తున్నట్టు ప్రకటన విడుదల చేశారు. జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, ఆర్థోపెడిక్స్ కన్సల్టేషన్స్ జరుగుతుందన్నారు. రక్త పరీక్షలు కూడా జరిపామని అవన్నీ సాధారణంగానే ఉన్నట్టు రిపోర్ట్స్ వచ్చాయన్నారు. ఇంకా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన ఉండగా వినయకుమార్ వైద్యులకు చెప్పకుండా ఆసుపత్రి నుండి అదృశ్యమైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల అదుపులో తిరుమల ఆసుపత్రి యజమాని డా.పరమేశ్వరావును విశాఖపట్నంలో కిడ్నీరాకెట్ వ్యవహారంపై బాధితుడు వినయ్ కుమార్ ఫిర్యాదు మేరకు తీగలాగితే డొంక కదులుతోంది. కిడ్నీ మార్పిడి వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన తిరుమల ఆసుపత్రి యజమాని డా.పరమేశ్వరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న ముఠా సభ్యులు కనకరాజు, శ్రీను, ఇలియానాను ప్రశ్నిస్తున్నారు. వారి నుంచి వివరాలు రాబడుతున్నారు. ఆసుపత్రిని సీజ్ చేసి తనిఖీలు చేపట్టారు. మరోవైపు అనుమతి లేకుండా చికిత్స చేసిన శ్రీకాంత్ కోసం ప్రత్యేక బృందాలు గాలింపు ముమ్మరం చేశారు. కాకినాడలో ఉన్నారన్న సమాచారంతో ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్లి గాలిస్తున్నాయి.

## సముద్ర కెరటాల్లో చిక్కుకొని బాలుడు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆహ్లాదంగా కనిపించే సముద్రంలో దాగిఉన్న రాక్షస కెరటాలకు చిక్కి ఓ విద్యార్థి మృత్యువాత పట్టాడు. స్నేహితులతో సముద్ర స్నానాయికి వెళ్లి విగత జీవిగా బయటకు వచ్చాడు. ఈ విషాద సంఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మధురవాడ టైలర్స్ కాలనీకి చెందిన రామపాత్రుని చరణ్(15) ఇటీవలే పదవ తరగతి పరీక్షలు రాసాడు. ఈ మేరకు శనివారం తన స్నేహితులతో కలిసి మధురవాడ ఐటి హిల్స్ ఎదురుగా బీచ్‌లోకి వెళ్లారు. సముద్రంలో స్నానం చేస్తుండగా కెరటాల్లో చిక్కుకొన్నాడు. స్నేహితులు కేకలు వేయడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న బీచ్ సాండ్ పెట్రోల్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టి చరణ్ ను బయటకు తీసుకొచ్చారు. అప్పటికే చరణ్ మృతి చెందాడు. సమాచారం అందుకొన్న పిఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సిఐ రామకృష్ణ నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రయాణీకుల ముసుగులో నేరాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రయాణీకుల ముసుగులో చోరీలకు పాల్పడిన ముగ్గురు మహిళా నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంధపు కూర్మారావు అనే వ్యక్తి సాలూరు పట్టణంలో తన భార్యతో బయలుదేరి విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దిగి సమీపంలో ఆటో ఎక్కారు. సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ దగ్గర దిగి తన భార్య హ్యాండ్ బ్యాగ్ చూడగా అందులో రూ.37500లు పోయినట్లు గుర్తించారు. దీంతో టూటౌన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు ఇచేసారు. కేసు నమోదు చేసిన అంతరం పోలీసులు బాధితులకు కొత్తవలస 202 కాలనీకి చెందిన పాత నేరస్తుల ఫోటోలను చూపించగా అందులో ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి నిందితులు గంటా కాళేశ్వరి, మేకల రేవతి, ఆవుల పార్వతీలను ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద అధుపులోకి తీసుకుని చోరీ సొత్తును రికవరీ చేశారు. ఈ కేసు ఛేదించడంలో ప్రతిభ కనపర్చిన ఏఎస్సై పైడితల్లి, హెచ్సి ప్రసాద్, పిసి వాసులను ఉన్నతాధికారులు అభినందించారు.

## భోగాపురం ఎయిర్పోర్ట్ -వైజాగ్ టెక్ పార్క్‌కు మూడో తేదీన శంకుస్థాపన

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలకు తలమానికంగా నిలవనున్న వివిధ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చే నెల మూడో తేదీన శంకుస్థాపన చేయనున్నారని వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు. సుమారు 3,500 కోట్ల రూపాయలతో విశాఖ ఐటీ సెజ్‌లోని హిల్ నెంబర్ 4మీద నిర్మించనున్న వైజాగ్ టెక్ పార్క్ (ఆదానీ డేటా సెంటర్)కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చే నెల మూడో తేదీన శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించి హిల్ నెంబర్ 3 మీద నిర్మిస్తున్న హెలిప్యాడ్‌ను హిల్ నెంబర్ 4 మీద నిర్మించనున్న డేటా సెంటర్‌కు సంబంధించిన ఏర్పాట్లను వైవి సుబ్బారెడ్డి రాష్ట్ర పరిశీల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యే ము త్తంశెట్టి శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ తదితరులు శనివారం ఉదయం పరిశీలించారు అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మిస్తామని చెప్పిందని అన్నమాట ప్రకారంమే వచ్చేనెల మూడో తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా వెంటనే పనులు మొదలుపెట్టనున్నారని చెప్పారు. అలాగే విశాఖ నగరానికి పేరు తెచ్చే విధంగా వైజాగ్ టెక ఫార్క్ (ఆదా నీ డేటా సెంటర్) నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడో తేదీన శంకుస్థాపన చేస్తారని ఆయన అన్నారు. 134 ఎకరాలలో నిర్మిస్తున్న ఈ టెక్ పార్క్ మూడు దశలలో ఏడేళ్లలో పూర్తి చేస్తామని సుబ్బారెడ్డి వివరించారు. ఈ టెక్‌పార్క్ ద్వారా సుమారు 39వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాం కాబట్టి ప్రజలు మమ్మల్ని విశ్వసిస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు.

### టిడిపి వి రాజకీయ ఫలకాలు మంత్రి అమర్నాథ్

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన శిలాఫలకాలు కేవలం రాజకీయం కోసమే అని అన్నారు. ఆ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క భారీ ప్రాజెక్టునైనా ప్రారంభించి పూర్తి చేసిందా? అని ఆయన ప్రశ్నించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని నమ్మలేదని, వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీకి చంద్రబాబు నాయుడుకి పలకలే మిగులుతాయని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కు రెండోసారి శంకుస్థాపన చేస్తున్నామని జరుగుతున్న దుష్ప్రచారంపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ 2019 మార్చి 10వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి ఫిబ్రవరి 15వ తేదీన శంకుస్థాపన చేసిన ఘనుడు చంద్రబాబునాయుడు అని అయాన అన్నారు. తమది నిబద్ధతతో కూడిన ప్రభుత్వం కాబట్టే ఎన్నికలకు సంవత్సరానికి ముందే భోగాపురం, ఎయిర్పోర్ట్ శంకుస్థాపన చేయడంతో పాటు వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. 2,200 ఎకరాలలో 35వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టుకు అన్ని రకాల అనుమతులు లభించాయని నిర్మాణ సంస్థకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుందని అమర్నాథ్ వివరించారు. అలాగే వైజాగ్ టెక్ పార్క్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 40వేల మందికి ప్రత్యక్షంగా 50వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి అని చెప్పారు.టెక్ పార్కు అందుబాటులోకి వస్తే విశాఖ ఆర్థికంగా ఎంతో ఉన్నతిని సాధిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సెప్టెంబర్ నుంచి విశాఖలోనే ఉంటారని మంత్రి అమర్నాథ్ పునరుద్ఘాటించారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులకు సెల్ఫీలు పిచ్చి పట్టుకుందని దమ్ముంటే ఆ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూడాలని సవాలు విసిరారు. అభివృద్ధిఏ మాత్రం పట్టని ఆ పార్టీ నాయులకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని, వీలైతే రాష్ట్ర అభివృద్ధికి సలహాలు ఇవ్వాలి లేకుంటే మాట్లాడకుండా ఉండడం మంచిదని ముత్తంశెట్టి శ్రీనివాసరావు హితవు పలికారు.

## జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ, వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి, త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డి.సి.పి-1(ఎల్ అండ్ఓ) వి.విద్య సాగర్ నాయుడు, డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, డి.సి.పి-2 (ఎల్ అండ్ ఓ) కే.ఆనంద రెడ్డిలతో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన నెలవారీ సమీక్షా సమావేశంలో పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ల పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమవర్మ మాట్లాడుతూ అధికారులకు ఆదేశించారు. బీచ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది చీకటిగా వుండే ప్రాంతాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేకంగా బీచ్ పెట్రోలింగ్ కోసమే వినియోగిస్తున్న ఇసుజు వెహికల్స్‌తో క్రైమ్ ఎక్కువుగా జరగడానికి అవకాశం వుండే ప్రాంతాలపై ఎక్కువుగా దృష్టి పెట్టాలనీ, ఏసిపి స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే రౌడీ షీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలపై వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. కేజీహెచ్ హాస్పిటల్ తరహాలో విమ్స్ హాస్పిటల్ లో కూడా ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ గతంలో కంటే ఈసారి మరింత ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు. చైన్ స్నాచింగ్ జరిగిన సందర్భాలలో ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, స్నాచింగ్‌లు జరగకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఈబి టీంలుగా ఏర్పడి నగరంలో వున్న విద్యాసంస్థలు వద్ద నిఘా ఉండేలా, ప్రముఖ ప్రాంతాల్లో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై బ్యానర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలు నగరంలో ఎక్కడ జరగకుండా నిరోధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. సీనియర్ అధికారులు పోలీస్ స్టేషన్ సందర్శనపై ఆరా తీశారు.

## మా నమ్మకం నీవే - ఆంధ్రా భవిష్యత్తు నీవే అంటున్న టిటిడి చైర్మన్

భీమునిపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం (రేవిడి)లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం ముగింపు సందర్భంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా రేవిడిలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవి సుబ్బారెడ్డికి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజుకి భారీ బైక్‌ర్యాలీతో పూలవర్షాల అభినందనలతో సాంస్కృతిక ఆటల పాటల మోతలతో అవంతి ఆధ్వర్యంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గంలో గడప గడపకు వెళ్ళి ఈ నాలుగేళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం ప్రజలకు వివరించి ప్రచారం చేసి మిస్ కాల్స్ ఇచ్చి సంపూర్ణ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గడప గడపకు వెళ్ళే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆరంభం మాత్రమే అంతం కావని ఇది వైసిపిలో నిరంతర ప్రక్రియ అని మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం రాష్ట్రంలో 1.45 కోట్లు కుటుంబాలు స్వచ్ఛందంగా పాల్గొన్నాయని 1.10 మిస్ కాల్స్ అందివ్వడం జరిగిందని భీమిలి నియోజకవర్గంలో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం చేసి విజయవంతం చేయడం జరిగిందని గత ప్రభుత్వాలు వారి పదవులు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ కోసం పని చేసారని వైసిపి ప్రభుత్వం మాటలతో కాదు చేతల్లో చేసి చూపే ప్రభుత్వం అని ప్రజాసేవ అనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన తండ్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి వచ్చిందని ఆయన స్ఫూర్తితో భీమిలి నియోజకవర్గంలో నిరంతరం ప్రజలు మధ్య తిరిగాడే నాయకుడైన నాకు అత్యంత స్నేహితుడు సోదరుడైన అవంతి శ్రీనివాసరావుని రాబోయే ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మీపై ఉందని భీమిలిపై సీఎంకి ప్రత్యేక దృష్టి సారించారని వైజాగ్ నుంచే పాలన ప్రారంభిస్తారని రాబోవు దినాల్లో భీమిలి అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంకి ప్రజలలో ఇంత మంచి స్పందన రావడానికి కారణం పాదయాత్రలో ఏదైతే మాటిచ్చారో ఇచ్చిన మాట ప్రకారం కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంపూర్ణంగా సేవలు నేరుగా గడప గడపకు అందివ్వడమే అని జగన్ పేదల పక్షపాతి పేదల జీవితాల్లో వెలుగులు నింపి వారి కళ్ళళ్ళో ఆనందం చూడటమే ఆయన లక్ష్యం అని ప్రజా పాలనలో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన చేస్తున్నప్పుడు ప్రజలు ముఖ్యంగా మహిళలు నుంచి మంచి స్పందన వస్తోంది అని ఇది రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపుకు నాంది అని నియోజకవర్గం వర్గం లో వైసిపి శ్రేణులు మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో ఏవిధంగా సమిష్టిగా పని చేసి విజయవంతం చేసారో రాబోయే ఎన్నికల్లో అలాగే పని చేసి పార్టీ గెలుపుకు పని చేయాలని గతంలో శిలాఫలకాలు వేసి పూర్తి చేయకుండా సెల్ఫీ చాలెంజ్‌లు చేయడం కాదు పని చేయడం కావాలని పని చేయని మీకు చేసే వారిని ఇలా ఎవరికి ఉపయోగం లేని ఇటువంటివి ప్రజలు ఎవరూ పట్టించుకోరని మాట్లాడారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి చేతులు మీదుగా కేకు కటింగ్ చేసి జై జగన్ నినాదాలతో హోరెత్తించి ప్రజా మద్దతు పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమెరికాను మించిపోయిన ...

5వ పేజీ తరువాయి..

ఏడు దశల్లో 543 సీట్లకు జరిగిన పోలింగ్‌లో 67.1 శాతం ఓటింగ్ నమోదయ్యింది. ఇదివరకు భారత పార్లమెంట్‌కు జరిగిన 16 ఎన్నికలతో పోల్చితే ఇదే కొత్త రికార్డు. నాలుగేళ్ల క్రితం ఇండియాలో 91,19,76,971 మంది ఓటర్లు ఉన్నారు. ప్రపంచ చరిత్రలో ఇన్ని కోట్ల మంది ప్రజలు పాల్గొన్న ఎన్నికల ప్రక్రియ ఇదే. కేంద్రంలో పాలకపక్షం మార్పునకు దారితీసిన 2014 లోక్‌సభ ఎన్నికల్లో 66.44 శాతం పోలింగ్ జరిగింది. ఇది కూడా అప్పటికీ రికార్డే. ఇక అధ్యక్ష తరహా పాలనా వ్యవస్థ అమలులో ఉన్న అమెరికా విషయానికి వస్తే 2020 అధ్యక్ష ఎన్నికల్లో 66.8 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా 21వ శతాబ్దంలో రికార్డే. ప్రజాస్వామ్య వ్యవస్థ 1788–89 నుంచి వేళ్లూను కోవడం మొదలైన అమెరికాతో పోల్చితే ఇండియాలో మొదటి నుంచి ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఎక్కువ. అలాగే భారత్‌లో మధ్యతరగతి, ధనిక వర్గాలతో పోల్చితే పేద ప్రజలు పెద్దసంఖ్యలో ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకుంటారు. అత్యంత ధనిక ప్రజాస్వామిక దేశమైన అమెరికాతో పోల్చితే ఇండియాలో అన్ని రంగాలు, వర్గాలకు చెందిన ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటారు. అమెరికాలో మాదిరిగానే భారతదేశంలోనూ పోలింగ్ రోజు పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది.

### అమెరికాలోనూ ఓటేయడంలో పురుషుల కన్నా స్త్రీలే ముందుంటారు!

దేశంలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువమంది ఓటు హక్కు వినియోగించుకుంటారని మన అనుభవాలు చెబుతున్నాయి. పేదలతో పాటు స్త్రీలు, అన్ని రంగాల అల్ప సంఖ్యాకవర్గాలు (మైనార్టీలు) పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ఓటేయడానికి భారత సామాజిక, ఆర్థిక పరిస్థితులే కారణం. అమెరికాలో సైతం పురుషుల కన్నా స్త్రీలే అధిక సంఖ్యలో ఓట్లేస్తారని 2020 నవంబర్ ఎన్నికలు రుజువు చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అమెరికాలోని పురుష ఓటర్ల పోలింగ్ శాతం 65.0 శాతంగా నమోదయ్యింది. మహిళల పోలింగ్ శాతం 68.4 శాతంగా రికార్డయిందని కిందటేడాది అమెరికా ఓటింగ్ సర్వే వివరాల్లో వెల్లడించారు. జాతీయ సగటుతో పోల్చితే ఆసియా దేశాల్లో మూలాలున్న ఓటర్ల పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని ఇదివరకు జరిగిన ఎన్నికలు చెబుతున్నాయి. కాని 2020 ఎన్నికల్లో మాత్రం ఆసియా అమెరికన్ ఓటర్లు 59.7 శాతం ఓటింగ్ నమోదు చేసుకున్నారు. అంతకు ముందు ఈ స్థాయిలో ఆసియా అమెరికన్లు ఓటు హక్కు వినియోగించుకోలేదు. అమెరికాకు సంబంధించి మరో ప్రత్యేకత ఏమంటే ఈ దేశంలో వయసు, విద్యార్హతలు, ఆదాయం పెరిగేకొద్దీ ఆయా వర్గాల పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని కూడా పాత సర్వేలు చెబుతున్నాయి. కోవిడ్ 19 మహమ్మారి అమెరికాను కుదిపేస్తున్న సమయంలో జరిగిన ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం భాగా పెరగడం విశేషం. ఈ ఎన్నికల్లో 66.8 శాతం పోలింగ్ నమోదయ్యింది. అంటే దాదాపు 15 కోట్ల మందికి పైగా ప్రజలు అమెరికాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక ఇండియా విషయానికి వస్తే ఇక్కడ మొదటి నుంచి నగర ప్రాంతాల్లో ప్రజలు తక్కువ సంఖ్యలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారు. అక్కడ పేదలు మాత్రమే బయటికొచ్చి ఓట్లేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, పెద్ద పట్టణాల్లో ప్రజలు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరి నిలబడడం ప్రతి ఎన్నికల్లో మనకు కనిపించే దృశ్యమే. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మహా నగరాలైన ఢిల్లీ, ముంబై, కోల్‌కత్తా, బెంగళూరు ప్రాంతాల్లో ఎప్పటిలాగానే చాలా తక్కువ పోలింగ్ శాతం నమోదైంది. ఇండియాలో పేదలు, మహిళలు, బడుగు వర్గాల ప్రజలు ఎక్కువ శాతం ఓట్లేయడం వల్లే భారత ప్రజాస్వామ్యం క్రమంగా బలోపేతమౌతోంది.

## పేదల ఇళ్లకు రూ. 15,810 కోట్లు

5వ పేజీ తరువాయి..

మే 9 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు విజయసాయిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజలతో నేరుగా ఫోన్ లైన్‌లో మాట్లాడే విధంగా ఏర్పాట్లు చేసినటన్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సేవల్లో సమస్యలు, సలహాలను ప్రజలు నేరుగా తెలియజేయవచ్చని అన్నారు. గ్రీవెన్స్ లు నమోదు కోసం 1902 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దొంగలించబడ్డ ఫోన్లు రికవరీలో అద్భుత ప్రగతి దొంగలించబడ్డ ఫోన్ల రికవరీలో ఏపీ పోలీస్ 100 గణనీయమైన ప్రగతి సాధించదని ఎంఎంటీఎస్ (మిసింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం) టెక్నాలీజీ ఉపయోగించి వేల సంఖ్యలో దొంగలించబడ్డ ఫోన్లు రికవరీ చేయడం ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఫలితాలనిచ్చాచని అన్నారు.

### నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ-2023తో ఇండియా స్వయం సమృద్ధి:

కేంద్రమంత్రి వర్గం నేషనల్ మెడికల్ డవవైస్ పాలసీ–2023 ని అమోదించిన అనంతరం ఇండియా వైద్య పరికరాల రంగంలో త్వరితగతిన స్వయం సమృద్ధి సాధిస్తుందని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. దేశీయంగా హెల్త్ కేర్ అవసరాలు తీర్చడంతో పాటు ఇతర దేశాల హెల్త్ కేర్ అవసరాలను తీర్చగల సత్తా భారతదేశానికి ఉందని అన్నారు. నేషనల్ మెడికల్ డివైస్ పాలసీ–2023 ద్వారా భారతదేశం ప్రస్తుతం ఉన్న 11 బిలియన్ల యూఎస్ డాలర్ల నుంచి 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేరుకోగలదని అంచనా వేశారు. పాలసీ ఆమోదిస్తే వైద్య పరికరాల రంగంలో కొత్త పరిశ్రమలు ఏర్పడతాయని ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు. అన్ని రకాల మెడికల్ పరకరాలు ఇండియాలోనే తయారవుతాయని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

## వాడవాడలా నేడు వాసవి మాత జయంతి ఉత్సవాలు



మాడుగుల,చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం వాడవాడలా నిర్వహించేందుకు ఆర్య వైశ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు వస్త్రదానం చలివేంద్రాలు ఏర్పాటు అమ్మవారికి కుంకుమ పూజలు పల్లకి సేవలు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దానిలో భాగంగా మాడుగుల శ్రీ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు పంచామృత అభిషేకాలు మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే మాడుగుల వాసవి క్లబ్, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నగర సంకీర్తన అమ్మవారి కుంకుమ పూజలు సాయంత్రం పల్లకి సేవ నిర్వహిస్తున్నారు. అలాగే మాడుగుల మండలం జంపెన కేజే పురం ఎం కోడూరు గ్రామాల్లో కూడా వాసవి మాత జయంతోత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జి.కొత్తపల్లి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. చోడవరం వాసవి క్లబ్, వనిత క్లబ్బు కపుల్స్ క్లబ్ యూత్ క్లబ్ అమ్మవారు దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పాడేరులో కూడా పెద్ద ఎత్తున అమ్మవారు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేటి నుంచి వెంకన్న కళ్యాణోత్సవాలు

మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మాడుగుల వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. మే ఆరో తేదీ వరకు జరిగే ఉత్సవంలో భాగంగా మే ఒకటో తేదీ రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో నిర్వహిస్తున్న స్వామివారి కళ్యాణ మహోత్సవాలను భక్తులందరూ జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## జీకేవీధి పంచాయితీ పెద గొందిపల్లి గ్రామానికి రహదారి, మౌళిక సదుపాయాలు కల్పించండి

### ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంటా బుజ్జిబాబు డిమాండ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలో జీకేవీధి పంచాయితీ పరిధిలో పెదగొందిపల్లి గ్రామానికి రహదారి, మౌలిక వసతుల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెదగొందిపల్లి గ్రామంలో మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంటా బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రహదారి సదుపాయం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని అనారోగ్య పరిస్థితులు ఎదురైనప్పుడు ఆస్పత్రులకు చేరుకోవాలంటే గంటలు వెచ్చించాల్సిన అవసరం ఏర్పడుతుందని గ్రామస్తులు తెలిపారు. పూర్వ గ్రామమైనప్పటికీ రహదారి నిర్మాణం ఇప్పటికే కాయ రూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బుజ్జిబాబు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని రహదారి నిర్మాణానికి, మౌళిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామంటున్న ప్రభుత్వం గ్రామాలలో కనీసం రహదారి సౌకర్యం కల్పించకపోవడం ఏమీ అభివృద్ధో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి రహదారి సదుపాయాన్ని కల్పించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెదవలస గ్రామ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే వైసీపీ ప్రభుత్వ పాలన : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మండలంలో పెదవలస గ్రామ సచివాలయ పరిధిలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గడప గడపకు సందర్శిస్తూ ప్రభుత్వ పాలన విధివిధానాలను, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన ఉందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడానికి ఎన్నో ప్రతిష్టాత్మక మైన నిర్ణయాలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేనటువంటి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, వైసిపి నాయకులు పిండి రామకృష్ణ, రామారావు, కంకిపాటి శంకర్రావు పాల్గొన్నారు.

## విజయవంతంగా జిల్లా స్థాయి సమ్మర్ మెగా వాలీబాల్ టోర్నమెంట్



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయితీ మెట్టబాదిపుట్టు గ్రామంలో జిల్లా స్థాయి సమ్మర్ మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఈ నెల 26 నుండి 29 వరకు విజయవంతంగా జరిగింది. 29న మొదట బహుమతి గెలుపొందిన వారు హుకుంపేట మండలం-కుంతుర్ల జట్టుకు ఎంపీపీ -వైస్ ఎంపీపీ చేతులు మీదగా రూ.20 వేలు సీల్డ్ ఇచ్చారు. మొదట బహుమతి రూ.20వేలు స్పాన్సర్ చేసిన వారు అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, రెండవ బహుమతి గెలుపొందిన వారు పాడేరు మండలం ఓనూరు జట్టుకు స్థానిక ఎస్ఐ, వైసీపీ మండల అధ్యక్షులు చేతులు మీదుగా రూ.10వేలు, సీల్డ్ ఇవ్వగా, రెండవ బహుమతి స్పాన్సర్ చేసిన వారు అరకు నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజారమేష్, మూడవ బహుమతి గెలుపొందిన వారు పెదబయలు మండలం -జంగంపుట్టు జట్టుకు రూ.5వేలు, సీల్డ్‌ను సర్పంచ్ వి.రత్న, ఎంపీటీసీ కొండమ్మ చేతులు మీదుగా అందజేశారు. స్పాన్సర్ చేసిన వారు సర్పంచ్, ఎంపీటీసీలు. స్పాన్సర్ చేసిన వారిందరికి మేనేజ్‌మెంట్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొండలరావు, జయదేవ్, జగన్నాధం, సురేష్, సాధురం, మోహన్, బొంజన్న, సోమన్న, నాగరాజు, గ్రామస్తులు, ఈ టోర్నమెంట్‌లో 48 జట్లు పాల్గొన్నాయి.

## 4 జూన్ నుంచి కలశస్థాపన ప్రతిష్ట శుభ ముహూర్త మహోత్సవం



చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన తూర్పు రాజ గోపుర పశ్చిమ గాలి గోపురములు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వవిప్ శాసనసభ్యులు జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో 7 జూన్ బుధవారం ఉదయం 7.49ని.లకు కలశస్థాపన ప్రతిష్ట శుభ ముహూర్త మహోత్సవం 4న ఆదివారం నుండి తేదీ 7జూన్ బుధవారం వరకు స్మార్తగమ సంప్రదాయ రీత్యా అత్యంత వైభవంగా భక్తులు విరాళ దాతలు ప్రోత్సాహంతో జరిపించుటకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.జయదేవ్, ఆలయ చైర్మన్నున్న నాగేశ్వరరావు ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు కార్యనిర్వహణాధికారి ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి, అభివృద్ధి ప్రోత్సాహకులు వడ్డాది నరసింహమూర్తి, పంతులు ధర్మకర్తలు సువ్వాడ వెంకట విజయలక్ష్మి, జ్యోతుల శ్రీను, పూసర్ల సుబ్బలక్ష్మి, కొణతాల జయలక్ష్మి, కొండల గణపతి, మెడికల్ మూర్తి తదితరులు సర్వేజనః సుఖినోభవంతు అనుశుభ సంకల్పంతో ఈ ప్రతిష్టా మహోత్సవం జరిపించుటకు శుభ నిర్ణయించారని తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో లక్ష్మిసూర్యకు 14వ ర్యాంకు

మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



జేఈఈ మెయిన్స్‌లో మాడుగుల మండలం కేజే పురం గ్రామానికి చెందిన కాళ్ల లక్ష్మీ సూర్యకు ఆల్ ఇండియా ఓబిసి విభాగంలో 14వ ర్యాంకు లభించింది. జాతీయస్థాయి జనరల్ కేటగిరిలో 94 ర్యాంకు సాధించాడు. కేజే పురం గ్రామానికి చెందిన కాళ్ల చిన్న అప్పలనాయుడు, ఉదయశ్రీ దంపతుల కుమారుడైన లక్ష్మి సూర్య గుంటూరు భాష్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివి జేఈఈ మెయిన్స్‌కు శిక్షణ పొంది ఓబిసి విభాగంలో మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు, విద్యార్థి పెదనాన్న కాళ్ల అప్పలనాయుడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ



ఎస్.రాయవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో రహదారి భద్రతపై మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపరాదు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదు. ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాధాలను అరికడదాం అనే స్లోగన్స్ పలుకుతూ ర్యాలీ నిర్వహించి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు నియమాలు పాటిస్తూ ప్రయాణించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం మన జీవితాలను, మన కుటుంబాలను చిన్నాభిన్నం చేసి నష్టం కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, ఎల్.సీసీ, 69 మంది వి.ఒ.ఎలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 23వరోజు మజ్జిగ పంపిణీలో భాగంగా ఆలయం వద్ద కొబ్బరిబోండాల వ్యాపారి పద్మనాయుడు వారి ఆర్థిక ప్రోత్సాహంతో మానవ సేవయే మాధవ సేవ అను శుభ సంకల్పంతో మజ్జిగ వితరణ జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, నరసింహమూర్తి పంతులు, నేమాల నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## బెన్నవోలు గ్రామపంచాయితీ ఆఫీస్‌లో గ్రామసభ

చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



బెన్నవోలు గ్రామపంచాయితీ ఆఫీస్‌లో పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు పౌర హక్కులకి సంబంధించిన వారు సమక్షంలో గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగుల శ్రీరామమూర్తి, కఠంరెడ్డి రామారావు, మజ్జి సూర్యారావు, మూడెడ్ల సుధీర్, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించిన జల్లేపల్లి రామన్న దొర



రంపచోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రంపచోడవరంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా రంపచోడవరం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్న దొర నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌కి రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మికి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్లవరంలో అనంతబాబు స్వగృహం నందు శనివారం ఎమ్మెల్సీ అనంత బాబుకి రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మికి జల్లేపల్లి రామన్న దొర కుటుంబ సభ్యులతో ఘనంగా సన్మానించారు. రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, వైఎస్ఆర్సిపి నాయకులు పండా రామకృష్ణ, రంపచోడవరం సర్పంచ్ మంగాబొజ్జయ్య, అన్నవరం బోర్డు మెంబర్ కారుకోడి పూజ, రంపచోడవరం ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

## జగనన్నపై ప్రజల నమ్మకం ఎప్పుడు తగ్గదు : అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ



హుకుంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మళ్లి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రజల భవిష్యత్ మరో విధంగా శతశాతం అభివృద్ధి సాధిస్తామని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం చివరి రోజు కావటంతో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజక వర్గంలో 96474 గృహాల ఉండగా వాటిలో 78421 గృహాల్లో ప్రతి కుటుంబాన్ని సందర్శించి జగన్ వారి నమ్మకం తెలుసుకు న్నామని తెలిపారు. దానితో పాటు 43919 మంది జగన్ ఫోన్లో మిస్డ్ కాల్ ఇచ్చారని తెలిపారు. నియో జకవర్గంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు 5 ప్రశ్నలు వేసి సమాదానాలు తెలుసు కున్నామని తెలిపారు. ఈ నెల 7వ తేది నుంచి 29వ తేది వరకు విశ్రాంతి లేకుండా పని చేసిన కన్వి నర్లకు, గృహసారధులను అభినందించారు. రాష్ట్ర ప్రజలు జగన్ పై పూర్తి నమ్మకంతో ఉన్నారని దీనికి నిదర్శనం జగనన్నే మాభావిష్యత్తు కార్యక్రమంలో తెలిసిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, జడ్పీటీసీ మత్యలింగం, పెదబయలు జడ్పీటీసీ బొంజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, కో -ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు, పరిశుభ్రంపై దృష్టి పెట్టాలి : జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ

హుకుంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



రానున్న ఎండకాలంలో తాగునీటి సమస్య గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని జిల్లా పరిష్యత్ సీఈవో సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలో కులపాడు, తడిపుట్టు, గడుగుపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు, మరమ్మతులు, తాగునీటి పథకాల వినియోగం మరమ్మతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండకాలంలో తాగునీటి సమస్య రాకుండా తాగునీటి వనరులను బాగు చేయాలని లేని ప్రదేశాల్లో బోర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రం మెరుగుప మెరుగుపరచాలని ఆయన కోరారు. అంగన్వాడీ భవనాలు మరమ్మతులకు గురైన వాటిని గుర్తించి బాగు చేయాలని అదేశించారు. పంచాయితీ కార్యదర్శులు వీటిపై బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ రమేష్‌బాబు, ఈవోపీఆర్డి పరుశురాం పాల్గొన్నారు.

## నర్సీపట్నం నారాయణ స్కూల్లో చిన్నారులు స్నాతకోత్సవ సందడి



నర్సీపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

నర్సీపట్నం నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం చిన్నారులు స్నాతకోత్సవ కార్యక్రమం ఎంతగానో అలరించింది. ప్రీప్రైమరీ విద్యార్థులు ప్రైమరీ స్థాయికి (ఫస్ట్ క్లాస్), ప్రైమరీ విద్యార్థులు హైస్కూల్కి 16వ క్లాస్ చేరిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ ఇన్‌చార్జ్ కె.రవికుమార్ విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించి వారు మరింత రాణించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.శ్రీరామమూర్తి, కో-ఆర్డినేటర్ గ్రేసి, అకాడమిక్ డీన్ నాగరాజు, హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.నాగేశ్వరరావు, ప్రైమరీ -వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీదేవి, ప్రీప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ గంగాదేవి పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గంలో విజయవంతమైందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు మండలాల పార్టీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు చేపట్టిన జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నాలు గు మండలాల ఎంపిపిలు, జెడ్పీటీసీలు, మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మే 1 నుండి ఉషు, తైక్వాండోలో బాలబాలికలకు ఉచిత శిక్షణ



నర్సీపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మే 1 నుండి 31వ తేదీ వరకు నింజాస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉషు, తైక్వాం డోలో 8 నుండి 14 సంవత్సరాలు బాలబాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నింజాస్ అకాడమీ కోచ్ యర్రా శేఖరు, పి.వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5గం.ల నుండి 7:30 వరకు శిక్షణ కొనసాగు తుందన్నారు. శిక్షణ 30. రోజుల అనంతరం క్రీడా ప్రాధాధికారి సంస్థ ద్వారా ధృవపత్రాలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి కలిగిన బాల బాలికలు ఆధార్ కార్డు జెరాక్స్, రెండు ఫోటోలు నింజాస్ అకాడమీ ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సంప్రదింపదించాలని, మరెన్ని వివరాలకు 9550821021 నెంబరుకు కాల్ చేయాలన్నారు.

## కూనవరం సిహెచ్‌సీలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

కూనవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం కూనవరం అగ్నిమాపక అధికారులు, సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలపై అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి కల్పించారు. ఆసుపత్రిలో గ్యాస్ లీక్ అయితే వెంటనే ధైర్యంగా తీసుకునే జాగ్రత్తలు, అలాగే ఫైర్ సిలిండర్లు ఉపయోగించే విధానం ప్రతీ ఒక్కరికి అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. అంతేకాకుండా ప్రమాదాలు జరిగే సమయంలో భయపడకుండా ప్రమాదాలు నివారించేందుకు పలు సూచనలు చేశారు. కూనవరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, ఎల్ఎఫ్ ఎం.వెంకటరావు, డిఓపి పి.రవి, ఫైర్మెన్లు డి.బాలాజీ, ఆర్.శ్రీను, వైద్యాధికారులు డా.ఎం.వంశీ, డా.రమ్య, హెడ్ నర్స్ బొజ్జి, వైద్య సిబ్బంది అనసూయ, రాజు, జోగారావు, ప్రసాద్, జీవన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయండి

అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



ఆంధ్రా ఊటీ అందాల అరకులోయ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మే ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఆలయ కమిటీ చైర్మన్ సమర్థి రఘునాథ్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పలరాం, కోశాధికారి కొర్రా రామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అరకలోయిలో మే ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు జరగనున్న శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత రెండు దశాబ్దాలకు పైగా వెంకన్న దేవాలయంలో ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు కరోనా కాలంలో తప్పా అంగరంగ వైభవంగా, ఘనంగా జరుగుతూ వస్తున్నాయన్నారు. ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అల్లూరి జిల్లాలో మరో తిరుమలగా ప్రఖ్యాతిగాంచిన అరకులో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవాలను జయప్రదం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఇక్కడ జరిగే వెంకన్న కళ్యాణ మహోత్సవాలు విజయవంతం అయితే వాడవాడల అరకులోయ పేరు మారుమోగుతుందని వారన్నారు. కుల మతాలతో సంబంధం లేకుండా, ఆంధ్ర ఊటీ అరకులోయకు ఉన్న పేరు ప్రఖ్యాతలను దృష్టిలో పెట్టుకొని, ఇది మన అందరి పండుగగా భావించి వెంకన్న ఉత్సవాలు విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు జరగనున్న శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాల్లో, అలాగే సాయంత్రం జరిగే వినోద కార్యక్రమాలలో భక్తులు, పురజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. కాగా ఆలయ, ఉత్సవ కమిటీల గౌరవ అధ్యక్షులు అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టలి దాసుబాబు సలహాలు సూచనలతో స్వామి వారి కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీల నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ, ఉత్సవ మాజీ చైర్మన్లు యు.రంగరాజు, కొల్లా రమేష్, కోశాధికారి వెలగా సుబ్రహ్మణ్య గుప్త, అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చందు పాడి, ఎంపీటీసీలు ఎల్‌బి భీమరాజు, శత్రుఘ్న, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అరకులోయలో పల్సర్ బైక్ దగ్ధం

అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అరకులోయలో ప్రధాన రహదారిలో శనివారం పల్సర్ 220 ద్విచక్ర వాహనం దగ్ధమైంది. ఉదయం 10గం.ల సమయంలో ప్రధాన రహదారి మీదుగా ప్రయాణిస్తున్న పల్సర్ బైక్‌లో ఉన్నట్టుండి పొగలు వచ్చి తర్వాత మంటలు వచ్చాయి. దీంతో బైక్ నడుపుతున్న యువకుడు ద్విచక్ర వాహనాన్ని వదిలి పరుగులు తీశాడు. అనంతరం మంటలు పెద్దగా చెలరేగడంతో పల్సర్ బైక్ దగ్ధమైంది. కాగా షార్ట్ సర్క్యూట్ కారణంగానే బైక్ ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా బైక్ నుండి మంటలు పెద్ద ఎత్తున రావడంతో సమీప ప్రాంత ప్రజలు పరుగులు తీశారు.

## విశాఖలో మే 1న ఉద్యోగుల ఉప్పెన

పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

సిపిఎస్ రద్దు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మే 1న విశాఖపట్నంలో ఉద్యోగుల ఉప్పెన అనే నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎస్ రద్దు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని విస్మరించి సిపిఎస్ స్థానంలో ఒకసారి జిపిఎస్ అని మరోసారి బిపిఎస్ అనీ సిపిఎస్ సమస్యను ఎటు తేల్చకుండా వదిలేసింది. అయితే ఎటువంటి హామీ ఇవ్వనటువంటి అనేక రాష్ట్రాలు రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేసింది. కానీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిపిఎస్ రద్దు విషయంలో ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తుంది. ఈ ధోరణికి వ్యతిరేకంగా మే 1న విశాఖపట్నంలో జరగబోయేలిఉద్యోగుల ఉప్పెన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని శాఖలకు చెందినటువంటి ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీ సిపిఎస్ ఈఏ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాసాడ ఈశ్వరరావు, కుడుముల వెంకటరమణ పిలుపునిచ్చారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్.లోహితష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ హరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జరా కూర్మా రావు, తెల్లబాబు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో పాడేరు కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త





పాడేరు మండలం లగిసపల్లి కస్తూరిభ గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్ విద్యార్థినులు జిల్లా స్థాయిలో (కేజీబీవీ కళాశాలలకు) ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నిక్కుల చంద్రకళ మాట్లాడుతూ ఇంటర్ ఎంపిహెచ్‌డబ్ల్యు (ఒకేషనల్) రెండవ సంవత్సరం పరీక్షలలో బిక్కవోలు శ్రావ్య 1000మార్కులకు గాను 921, మొదటి ఏడాదికి పచ్చ హరి ప్రియా 500మార్కులకు గాను 454 మార్కులతో ఉత్తీర్ణత సాధించి అల్లూరి జిల్లాకు మొదటి స్థానం సంపాదించారని ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు, విద్యార్థులకు ప్రతిభ కల్పించిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాడేరులో చలివేంద్రం ఏర్పాటు చేసిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

### తొలి రోజు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మజ్జిగ పంపిణీ -వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలి రోజున ప్రజలకు మజ్జిగను ఎమ్మెల్యే ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహర్తిని తీర్చడానికి ఎంతో దొహధపడుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వేసవి పూర్తయేంత వరకు చలివేంద్రం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, డిఎఎసి చైర్మన్ మినుములు సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, జిల్లా పంచాయితీ రాజ్ విభాగ వైసీపీ అధ్యక్షులు గబ్బాడ చిట్టి బాబు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్న దొర, ఎఎంసి సభ్యులు లకే సత్యవతి, స్థానిక.సర్పంచ్ కుర్ర బోయిన సన్నిబాబు ఎంపీటీసీ సల్ల చిట్టెమ్మ, ఫాస్టర్ మోద బాబురావు, సర్పంచ్ వంతాల సీతమ్మ, లింగ మూర్తి డిఎఎసి సభ్యులు మినుముల కన్నా పాత్రుడు, బొనంగి వెంకట రమణ, కన్వీనర్లు నాగేంద్ర, నరేష్ సోషల్ మీడియా అల్లాడ నగేష్ పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళశాలలో కిట్ల పంపిణీ



పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైస్ చైర్మన్ ఐటిడిఏ పిఓ అభిషేక్ ఆదేశాల మేరకు శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతి గృహంలో సుమారు 25 మంది విద్యార్థినులకు ఐజనిక్ కిట్లను ఆశుతోష్ శ్రీ వాత్సవ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని, విటమిన్లతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల బాలికలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్క్రాస్ బ్రాంచ్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి రెడ్ క్రాస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెడ్ క్రాస్ ఆఫీసులో ఉన్న చుట్టు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అప్పారావు, సభ్యులు లోహితాష్, సూర్యారావు, జి.గౌరీ శంకర్రావు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ మొబైల్ ఐసీటీసీ ద్వారా హెచ్ఐవి టెస్టులు

భీమునిపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్, సీడ్ మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి, మజ్జి పేట గ్రామాల్లో సీడ్ మొబైల్ ఐసీటీసీ ద్వారా టార్గెట్ పీపుల్‌కి హెచ్ఐవి, ఎయిడ్స్ టెస్టులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ గర్భిణులు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్‌పైన అవగాహన కల్పిస్తూ అవసరమైన వారిని గుర్తించి 44 మందికి రక్తపరీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా కరోనాపై కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ సర్పంచి మజ్జి సూరినాయుడు, కె.కిషోర్ కుమార్, లింక్ వర్కర్ ఎం.జ్యోతి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 30 ఏప్రిల్ 2023

# చరిత్రాత్మక కోటను పగలకొట్టకుండా అడ్డుకోండి



### అధికారులకు కురుపాం ప్రజలు వినతి

**కురుపాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కురుపాం రాజుల కోటకు ఎంతో చరిత్ర ఉన్న ఈ కోట 150 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కోటను పగలకొట్టి దాని రూపురేఖలు మార్చకుండ అడ్డుకోవాలంటూ శనివారం గ్రామ ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. అసలు విషయం ఏమిటంటే ఈ కోట విషయంలో వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్‌కు తన చిన్నాన్న చంద్రచూడమనిదేవ్ కుమారుడు ప్రదీప్‌దేవ్‌ల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ కోటకు చరిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిగా ఉంది,అందే కాక గ్రామ దేవత (పైడిమారమ్మ) పండుగ దసరా ఉత్సవాలు గ్రామ ప్రజలు కలసి ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈకార్యక్రమాలను ఆనందంగా ప్రజలు చేస్తుంటారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ కోట బాగోగులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ కోట యొక్క వాస్తు కళా నైపుణ్యాన్ని కురుపాం రాజా వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ కోట చరిత్రను కాపాడుకుంటూ వస్తున్నారు. ఇటీవల వైరిచర్ల సోదరుల మధ్య కోట కొట్టే విషయంలో వివాదం చోటుచేసుకుంది. తన చిన్నాన్నా చంద్రచూడమనిదేవ్‌కు నివాసం ఉండేందుకు కురుపాం పెద్దరాజ కుమారుడు అయిన కిషోర్‌చంద్రదేవ్ అనుమతి ఇచ్చారు. అయితే ఇటీవల ప్రదీప్‌దేవ్ ఆ భవనాన్ని మరమ్మతుల పేరుతో కోటను కూల్చివేస్తూ, పురాతన నిర్మాణ శైలిని మారుస్తూ నిర్మాణ కార్యక్రమాలను చేపడుతున్నారాని, వైరిచర్ల కుటుంబ పెద్ద కుమారుడైన కిషోర్ చంద్ర దేవ్ అనుమతులు లేకుండా కూల్చివేయడంపై ఆగ్రహం చెంది హైకోర్టుని ఆశ్రయించారు. హైకోర్టు నుండి కోట పరిధిలో ఖాళీ స్థలాల్లో ఎటువంటి నిర్మాణాలు,కోట మరమ్మతులు చేయకూడదని రక్షణ ఉత్తర్వులు కోర్టు నుండి వచ్చాయి. వీటిని ఎడ్యుక్యూట్ ఆఫీసర్‌కు రావటంతో వాటిని గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిబ్బంది ఆ నోటీసులను కోట వద్ద అంటించడం జరిగింది. వాటిని ధిక్కరించి మళ్లీ పనులు చేపట్టడంతో గ్రామ ప్రజలు కొంత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ఎంతో చరిత్ర గల ఈ కోటను పగలగొట్టకుండా చూడాలని శనివారం పంచాయతీ ఇఒకు వైస్ సర్పంచ్ అదిల్‌కు, కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్‌కు పిర్యాదు చేసారు. ఈ కాపీలను జిల్లా కలెక్టర్, ఆర్డిఓలకు కూడా పంపించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ చంద్ర దేవ్ ప్రత్యేక సలహాదారుడు రమణమూర్తి(కన్నా) మాజీ సర్పంచ్ కిమిడి రామరాజు, మాజీ జడ్పీటీసీ కలిశెట్టి కొండయ్య, కర్రి శ్రీను, రామకృష్ణ, దోనక జాను, తాడంగి రామారావు, కురుపాం, శివంపేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**సాలూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** సాలూరు నియోజకవర్గంలో మా నమ్మకం నువ్వే జగన్ ఇంకా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఉదయం పట్టణ జైపూర్ రోడ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో నియోజకవర్గస్థాయి వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయగా డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను నమోదు చేసే కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర బైక్‌పై కూర్చుని అందరిలోనూ జోష్ నింపారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, రెడ్డి సురేష్ పాల్గొన్నారు.

### జగన్‌పై అభిమానం ఉంటే వంటిపై పచ్చబొట్టు వేయుంచుకోండి..

# ఇంటిపై స్టికర్లు కాదు : నాదెండ్ల మనోహర్



**చీపురుపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జగన్‌పై అభిమానం ఉంటే వారి వంటిపై పచ్చబొట్టు వేయుంచుకోవాలి తప్ప ఇతరుల ఇంటిపై స్టికర్లు అంటించడం కాదని జనసేన పార్టీ వ్యవహారాల అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం మండలంలో గల బేవరపేటలో ఈ నెల 24న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జనసేన పార్టీ మధ్య గోడపై స్టికర్‌లు అంటించే విషయంలో ఘర్షణ చోటుచేసుకున్న విషయం విదితమే. ఈ సంఘటనలో 12 మంది జనసేన కార్యకర్తలు నేతలకు గాయాలయ్యాయి. వీరిలో చికిత్స పొంది గ్రామానికి చేరుకున్న 10 మందిని ఈయన పరామర్శించి ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ బాధితులకు ఎప్పుడు అండగా ఉంటుందని జన సైనికులు అధైర్య పడొద్దని ఆయన భరోసా కల్పించారు. ఈ విషయమే జిల్లా కలెక్టర్ ఎస్పీతో చర్చించానని వారు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ పాలవలస యశస్విని, చీపురుపల్లి జనసేన నియోజకవర్గం ఇన్చార్జి తుమ్మగుంట సూరినాయుడు, చీపురుపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి తో పాటు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిలకడలేని పాలనతో ఆందోళనలో ప్రజలు

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ సర్కార్ నిలకడలేని పాలన సాగిస్తున్నారని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోటలోని మాజీ ఎమ్మెల్యే కోళ్ల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిచ్చోడు చేతిలో రాయి ఉన్నంత సేపు అందరం భయపడాల్సిందే. అదేవిధంగా నిలకడలేని వ్యక్తికి రాష్ట్రాధికారం అప్పజెప్పితే ఈరోజు జగన్ సర్కారును చూసి రాష్ట్ర ప్రజలు భయాందోళనలో పడ్డారని ఆమె తెలిపారు. జగన్ సర్కార్ రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి సంక్షేమం అనే జపంతో ప్రజల సొమ్మును రాబందుల్లాగ తినేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇక అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానం చేసి యువతను మోసం చేశారని ఈరోజు యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. మహిళలకు భద్రత కరువైందని ఎక్కడ చూసినా అత్యాచారాలు పెరిగిపోయాయని మహిళలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇక ఇసుక మాఫియా, దుర్భరమైన రోడ్లు, నిధుల దుర్వి నియోగం,ఉసెత్తని మద్య పాన నిషేదం ఇలా చెప్పుకుంటూపోతే జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి, అక్రమ పరిపాలన సాగిస్తుందని ఆమె ఆరోపించారు.

**మే18న చంద్రబాబు ఎస్.కోట రాక :** వచ్చేనెల మే18వ తేదీన ఎస్.కోటలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటిస్తారని ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ఈమేరకు ఉత్తరాంధ్ర నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్ బుద్దవెంకన్న,విశాఖ పార్లమెంట్ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల చినరాజప్పలు నుంచి అధికారికంగా సమాచారం వచ్చిందని తెలిపారు. అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళలు అందరూ కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.

# జేఈఈ మెయిన్‌లో 1855వ ర్యాంకు సాధించిన జోజి కుమార్



**నెల్లిమర్ల, ఏప్రిల్ 29 (ప్రభాత వార్త) :** నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామానికి చెందిన కందుల శివశంకర్, సంతోషి దంపతుల కుమారుడు కందుల జోజి కుమార్‌కు జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశం కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్ ఎగ్జామ్స్‌లో ఆల్ ఇండియాలో ఓపెన్ కేటగిరీలో 1855వ ర్యాంకు వచ్చింది. ఇడబ్ల్యుఎస్ కేటగిరీలో ఆల్ ఇండియా స్థాయిలో 200 ర్యాంకు వచ్చింది. విశాఖలోని శ్రీ చైతన్య కళాశాలలో చదివాడు. టాప్ ఐఐటిలో సిఎస్ఈ చేయడమే లక్ష్యం. జోజికుమార్ తండ్రి శివశంకర ప్రస్తుతం శ్రీకాకుళం సాక్షి బ్యూరో చీఫ్‌గా పని చేస్తున్నారు.

### బండరాళ్లతో తల పగలు కొట్టి

# హత్య చేసిన దుండగులు

### – నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు



**రామభద్రపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఒక వ్యక్తినిదారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం వెలుగు చూసిందని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బుచ్చెంపేట గ్రామానికి చెందిన సాగి వెంకటరమణ 35సంవత్సరాలు రావివలస పంచాయతీ మధుర గ్రామమైన పంచమామిడివలస, సీత గుండమ్మ యాత్ర గుడి దాటిన తర్వాత కొండమీద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెంకటరావును శుక్రవారం అతి కిరాతకంగా బండరాళ్లతో బలంగా తలపై మోదడం వలన తల పగిలిపోయి ఘటన స్థలంలోనే మృతి చెందాడని తెలిపారు. ఈ హత్య ఇద్దరూ లేక ముగ్గురు వ్యక్తులు కలిసి చేసినట్టుగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయన్నారు. హత్య గురించి పూర్తి వివరాలు నిందితులు దొరుకుతే గాని చెప్పలేమన్నారు. విజయనగరం నుంచి క్లూస్, టీం, పోలీస్ జాగిలాల తో నిందితుల కొరకు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపడుతున్నామని తెలిపారు. నిందితుల ఆచూకీ త్వరలోనే గుర్తిస్తామని అన్నారు. హత్యకు గల కారణాలు తెలి రాలేదని వెల్లడించారు. గ్రామ వీఆర్వో మండంగి వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో మంచి స్పందన

### ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



**గజపతినరం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) :** తాము జగనన్నే మా భవిష్యత్తు పేరిట చేపడుతున్న మెగా పీపుల్స్ సర్వేలో ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని స్థానిక శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలు విజయవంతం కావడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా స్పందన తెలుసుకునే అవకాశం తమకు లభించిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వాలు తమ పాలనపై తామే సర్వే చేసుకోవడం జరగలేదని, అలాంటి వినూత్న కార్యక్రమానికి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని, పాలనలో లోపాలు ఉంటే సరిచేసుకునే అవకాశం దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో ఒక కోటి 65 లక్షల కుటుంబాలను కలవాల్సి ఉండగా, 28 వ తేదీ నాటికి ఒక కోటి 45 లక్షల మందిని కలిసి సర్వే చేపట్టామన్నారు. కోటి పది లక్షల మంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనకు మద్దతుగా మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలో 81 వేల మంది కుటుంబాలను కలవాల్సి ఉండగా, ఇప్పటి వరకు 75 వేల మందిని కలిసి సర్వే చేయడం జరిగిందన్నారు. అతి తక్కువ కాలంలో ఈ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయడంలో జేసిఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ గ్రామ స్థాయి నాయకుల కృషి అభినందనీయమన్నారు. ప్రతిపక్షాలను సైతం ఆకట్టుకోవడం కన్నా కావాల్సింది ఏముందన్నారు. టిడిపి మాటలను ప్రజలు నమ్మరు. ప్రతిపక్ష టిడిపి మోసకారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, జెసిఎస్ చైర్మన్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, గేదెల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆస్తిపన్ను చెల్లింపు

# ఐదుశాతం రిబేటు వినియోగించుకోండి

### – నేటితో ముగిసిన రిబేటు సదుపాయం

### – కోటి రూపాయలు పన్ను వసూలవుతుందని అంచనా



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** 2023-24 ఆర్థిక సంవత్సరం సంబంధించి ముందుస్తు ఆస్తిపన్ను చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన ఐదు శాతం రిబేటు ఆదివారంతో ముగిస్తుంది. ఆస్తి, ఖాళీస్థలాలపై రెండు అర్థ సంవత్సరాల పన్నును ఒకేసారి ఏకమొత్తంలో చెల్లిస్తే ఐదుశాతం రిబేటు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ అవకాశాన్ని ఈ నెల 30వ తేదీవరకు ఇచ్చింది. గత ఏడాది ఏప్రిల్ నెలాఖరునాటికి 14,693 ఎసెస్‌మెంటు దారులు 7.26 కోట్ల రూపాయల ఆస్తి, ఖాళీస్థలాల పన్నును చెల్లించగా ఈ ఏడాది శనివారం (29 తేదీ) నాటికి 7.01 కోట్ల రూపాయలు పన్నులను చెల్లించారు. ఆదివారం కోటి రూపాయల మేరకు ఆస్తిపన్ను చెల్లింపులు జరుగుతాయని నగరపాలక సంస్థ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. నగరలపాలక సంస్థలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలోని అన్ని సచివాలయాల్లోను కౌంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ ఆస్తిపన్ను చెల్లింపులకు సంబంధించి నగర ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఐదు శాతం రిబేటును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారంతో ఐదుశాతం రిబేటు ముగిస్తున్నందున ప్రతీ ఒక్కరూ పనులు చెల్లించి రిబేటును ఉపయోగించుకోవాలని కోరారు.ఈ నెలాఖరు తర్వాత మే,జూన్ నెలల్లో ఆస్తిపన్ను చెల్లింపులకు సంబంధించి ఎంతమేరకు పన్ను ఉంటే అంత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే జులై నుంచి వడ్డీతో కలిపి పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అందువల్ల ఐదుశాతం రిబేటు సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో కూడా పన్నులు చెల్లించుకోవచ్చునని వారు పేర్కొన్నారు.

# 47 వేల కుటుంబాలను కలిసాం : ఎమ్మెల్యే కడుబండి



**కొత్తవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ముగింపు సందర్భంగా కొత్తవలస క్యాంపు కార్యాలయంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మండలంలో శనివారం విలేకర్ల సమావేశం జరిగింది. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా 185 రోజుల్లో సూమారు 47వేల కుటుంబాలని కలిశానని తెలిపారు. శృంగవరపు కోట నియోజకవర్గంలో మండల జేసియస్ కన్వీనర్లు, మందలపార్టి అద్యాపకులు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసిలు, సర్పంచ్‌లు, గ్రామ నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులకు, 22రోజుల్లో సుమారు 79,000 ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అంటించి ఆయా కుటుంబాలతో జగనన్న ప్రవేశపెట్టిన పదకాలు వివరించడం జరిగిందని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమంలో శృంవరపుకోట నియోజకవర్గం నుంచి సుమారగా 60వేలు మీస్డ్‌కాల్స్ వచ్చాయన్నారు. అంటే 70శాతం మంది జగనన్న మళ్లీ రావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. కోట నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డి.సి.సి.బి చైర్మన్ వేచలపు వేంకట చినరామునాయుడు, ఏ.ఎమ్.సి చైర్మన్ మూకల కస్తూరి, స్థానిక ఎం.పి.పి నీలంశెట్టి గోపమ్మ, జెడ్పీటిసి నెక్కల శ్రీదేవి, ఎల్.కోట ఎం.పి.పి గేదెల శ్రీనివాసరావు, వేపాడ ఎం.పి.పి దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటిసి ఎస్.అప్పారావు, జామి ఎంపీపీ సబ్బవరపు అరుణ, నియోజకవర్గంలోని మండలం పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, మమ్ములూరి జగన్నాథం, ఒబ్బిన నాయుడు,గుమ్మడి సత్యనారాయణ, మోపాడ కుమార్,జే సి ఎస్ మండల ఇన్‌ఛార్జిలు బొంతల వెంకట రావు,బోజంకి శ్రీను, యెడ్ల కిషోర్, కె,వెంకటరావు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, అడపా ఈశ్వరరావు, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,మెలాస్త్ర తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సానుభూతిపరులపై దాడులు సరికాదు

### – జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) :** పబ్లిసిటీ పిచ్చితో.. సమాజంలో చీలిక తెచ్చే విధంగా వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టి గ్రామాలలో కొట్టుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీసుకు వచ్చారని జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. వైసీపీ స్టిక్కర్లను తమ ఇళ్లకు అంటించొద్దన్న తమ పార్టీ సానుభూతిపరులపై ముఖ్యమంత్రి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం విజయనగరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామంలో గత శనివారం గడపగడపకు కార్యక్రమం కోసం వచ్చిన వాలంటీర్లు, వైసీపీ ఎంపీపీ, ఇతర నాయకులు తమ పార్టీ సానుభూతిపరులపై దాడులు చేశారని ఆరోపించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి 40 మంది రౌడీలను తీసుకువచ్చి బ్యాట్లు, కర్రలతో దాడులు చేయించారని మనోహర్ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాల కోసం వైసీపీ నాయకులు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వైసీపీ స్టిక్కర్లను అంటించొద్దన్నందుకు జనసేన శ్రేణులపై దాడి చేశారన్నారు. ఈ దాడిలో 12 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వాళ్లంతా జనసేన పార్టీ సానుభూతిపరులేనన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి జనసేన పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై ఒక విధంగా, దాడికి గురైన వారిపై మరోక విధంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ మొత్తం ఘటనపై జిల్లా ఎస్పీకి మరోకసారి ఫిర్యాదు చేస్తామన్నారు. దెబ్బలు తిన్నవారంతా వైసీపీ పార్టీ కార్యకర్తలని మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, తన సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు సరైన న్యాయం జరగకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్‌పై అభిమానం ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పచ్చబొట్లు వేయించుకోవాలని, అంతేకానీ పథకాలు ఆపేస్తామని బెదిరించడం, కాదన్న వారిపై దాడి చేయడం సరికాదన్నారు. జనసేన పార్టీతో సహా ప్రతిపక్షాలంటే జగన్‌కు భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడడం, భయపెట్టడం సరికాదన్నారు. దాడిలో గాయపడిన యువకులపై కేసులు పెట్టడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జిల్లా నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి 1.10 కోట్ల కుటుంబాల మద్దతు

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, ఏప్రిల్ 29 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో 1.45 కోట్ల ఇళ్లు ఉంటే.. 1.10 కోట్ల కుటుంబాలవారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేస్తూ 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. 'జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలనపై ఆరా తీశారని చెప్పారు. ఒక విధంగా చెప్పాలంటే దేశంలోనే ఇది అతి పెద్ద పబ్లిక్ సర్వేగా అభివర్ణించారు. శనివారం తన నివాసం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల పరిపాలన పూర్తయిన తర్వాత ఇంత ధైర్యంగా గతంలో ఏ ప్రభుత్వమూ ప్రజల వద్దకు వెళ్లలేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో ఇతర రాజకీయ పార్టీల వారు సైతం సంక్షేమ పథకాల లబ్ధి పొందారని.. అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు అందడంతో ఆ కుటుంబంలోని మహిళలు సంతోషంతో, స్వచ్ఛందంగా 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను తమ ఇళ్లకు అతికించేందుకు అంగీకరించడం గమనార్హమన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లిన సమయంలో ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారా, లేదా అని అభిప్రాయాలు తెలుసుకున్నామని.. వారికి మంచి జరిగిందని చెప్పడానికి ఈ ప్రజా మద్దతు పుస్తకాలే సాక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జేసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# పాచిపెంటలో ప్రజా మద్ధతు అభిప్రాయ సేకరణ



**పాచిపెంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంటలో వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి ఆధ్వర్యంలో శనివారం ప్రజా మద్దతు అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంపై ప్రజల్లో మంచి ఆదరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కూరకుల సంఘం బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొత్తమామిడి పార్వతి, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాచిపెంట శ్రీనివాసు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండి ఆదినారాయణ, కొత్త మామిడి రామకృష్ణ, దన్నాన మహేష్, కసిన బోయిన తిరుపతి, బులకయ్య ముస్లిమ్ మైనారిటీ సంఘం నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ బకారీ, ముల్లు బాషా, గ్రామ సచివాలయం కన్వీనర్ కోట ఏర్రయ్య, మజ్జి వెంకట్ రావు, గ్రామ వాలంటీర్స్ నల్లి వెంకటేష్, కాళ్ల ఉమా,పాచిపెంట అలివేలు,రాంప్రసాద్, సిద్దల సురేష్, సవ్య గుణా, బొబ్బిలి ఈశ్వరావు, గృహసారథులు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పాచిపెంటలో బైక్ ర్యాలీ వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.

# క్వారీలు అనుమతికి ప్రజాభిప్రాయ సేకరణ



**వేపాడ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వేపాడ మండలం పరిధిలోని సోంపురం, వీలుపర్తి గ్రామ పంచాయితీ లలో స్టోన్ క్రషర్లు నిర్వహించుకోవడానికి అధికారులు శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సోంపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 7లో జి.సీతారాం, కె.వి. రమణమూర్తి, అదేవిధంగా వీలుపర్తి పంచాయతీ పెద్ద దుంగాడ సర్వేనెంబర్ 45లో దివ్యాంజనేయ స్టోన్ క్రషర్ నడుపుకొనుటకు దరఖాస్తు చేసినందున ప్రజల ఆమోదం కొరకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు ప్రజలు, మాట్లాడుతూ క్వారీలు నడుపుకొనుటకు మా నుంచి ఏ విధమైన అభ్యంతరం లేదని గతంలో ఇదేవిధంగా సమావేశాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అవి నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి విధంగా చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలని సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైన్స్ ఈఈ, మండల రెవెన్యూ అధికారి కృష్ణం రాజు, సిఐ సింహాద్రి నాయుడు, ఎస్సై రాజేష్, వీలుపర్తి గ్రామ సర్పంచు సేనాపతి లీల, పంచా యతీ కార్యదర్శులు అనూష, సోంపురం గ్రామ సర్పంచ్ ఎం.గంగరాజు, పంచాయతీ కార్యదర్శి బి.నాగమణి, ఎన్జీవోలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 'జగనన్నే మా భవిష్యత్తు'



**పార్వతీపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఏప్రిల్ 7న వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించి శనివారం చివరి రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో వైసీపీ శ్రేణులతో భారీ ర్యాలీ, బహిరంగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైసీపీ శ్రేణులు అందరికీ కూడా పాదాభివందనం తెలియజేసుకుంటున్నానని, సీఎం వైఎస్ జగన్‌కి పూర్తి మద్దతు తెలియజేసిన నియోజకవర్గ ప్రజానీకానికి పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్ సర్వే కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలు వారి కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు అని అందులో భాగంగా మన పార్వతీపురం నియోజకవర్గంలో 75 వేల కుటుంబాలు ఉంటే అందులో సుమారు 92 శాతం 70 వేల కుటుంబాలను నేరుగా కలుసుకుని సర్వేలో భాగస్వామ్య చేసామని అలానే 80శాతం మిస్సిడ్ కాల్స్ ద్వారా ప్రభుత్వానికి మద్దతు తెలియజేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో పార్వతీపురం నిలిచిందన్నారు.

# ఛాలెంజ్ చేయడం కాదు.. పని చేసి చూపిస్తాం : ఎమ్మెల్యే



**బొబ్బిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఓపెన్ చాలంజితో ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు. మాపార్టీతో పనులు పూర్తిచేసి చూపిస్తామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పనాయుడు అన్నారు. శనివారం పట్టణ పరిధిలో ఉన్న ఐటిఐ కాలనీలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన ఇండోర్‌స్టేడియం అసంపూర్తిగా ఉందన్నారు.దీనిపై ఇంతవరకు నాకు అదికారులు కూడా తెలియజేయలేదన్నారు. ఇక్కడ 6 ఎకరాలు స్థలంలో చుట్టూ ప్రస్తుతానికి కాంపౌండ్‌వాల్ నిర్మాణంకు చర్యలు తీసుకుంటామన్నారు. పక్కనే ఉన్న హౌసింగ్‌కు సంబందించిన స్థలం 3.7 ఎకరాలు స్థలం రెవెన్యూ డివిజినల్ ఆఫీసుకు నిర్మాణంకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రాణీ మల్లమదేవి పార్కు చెరువును టూరిజం పాయింటుగా తీర్చిదిద్దుతామన్నారు. బోటు షీకారు, వాకింగ్ ట్రాక్, సిటింగ్ కోసం బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. వ్యాయామం కోసం నడకదారి, విద్యుదీకరణ, ప్రతిపాదనలు పంపిస్థామన్నారు. కోనేటి గట్టు 3రోడ్ల కూడలివద్ద వైఎస్ఆర్ సర్కిల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. విగ్రహం చుట్టూ గ్యాలరీ ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ అందాలను తీర్చిదిద్దడానికి ఆధికార్లుకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, మున్సిపల్ కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు, తహాశీల్దార్ నమ్మి రాజారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్నే మా భవిష్యత్ మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ముగిసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకర్గంలో ఇంతవరకు 1,25000 కుటుంబాలను కలిసామన్నారు.

# ప్రకృతి సేద్యం పోషకాల నిలయం



**వంగర, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ప్రకృతి సేద్యం ద్వారా పండించే దేశవాళీ ఆహారధాన్యాలు,బ్రౌన్ రైస్ మంచి పోషకవిలువలు కలిగి ఉంటాయని సిబిఐ మాజీ జె.డి.లక్ష్మీ నారాయణ అన్నారు. రాజాం వికాసతరంగణి ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి సేద్యంపై అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన ప్రకృతి సేద్య విధానంతో పండించిన వరిధాన్యం నుండి వచ్చే బ్రౌన్ రైస్‌లో పోషకవిలువలు అన్న అంశంపై ప్రముఖ ప్రకృతి సేద్యరైతు పెంకి గౌరీశ్వరరావు మాష్టారుచే రాయబడిన బ్రోచర్‌ను జె.డి.లక్ష్మీ నారాయణ ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుల మందులను ఉపయోగించి పండించిన ఆహారధాన్యాలు విషతుల్యమైనవన్నారు. ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలు వాడకంవలనే ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నట్లు చెప్పారు. వాతావరణ కాలుష్యం, ప్రాణాంతకమైన దీర్ఘవ్యాధులకు రసాయన ఎరువుల వాడకమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు టిటివి రమణమూర్తి,రెడ్ క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్, పెంకి చైతన్య,కొత్తా రమేష్,కొత్తా మధు బి.వి.అచ్యుతకుమార్, వంజరాపు ఈశ్వరరావు వికాస తరంగణి సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్ సందర్శించిన డిప్యూటీ డిఇఓ



**సాలూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలోని మామిడిపల్లి జడ్పీ హైస్కూల్, కురు కుట్టిలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలను పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీరావు, సాలూరు మండల విద్యాశాఖ అధికారి రాజ కుమార్‌తో కలిసి సందర్శించారు. శనివారం ముందుగా మామిడిపల్లి జడ్పీ హైస్కూల్ కు చేరుకున్న డిప్యూటీ డిఇఓ పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే మిడ్ డే మీల్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పేరెంట్స్ మీ టింగ్ లో మాట్లాడుతూ కొద్దిరోజులు కిందట పాఠశాలలో సామాగ్రిని ధ్వంసం చేసిన ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు తమవంతు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. అనం తరం కురుకుట్టి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొనడంతో పాటు రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమానికి గాను అవసరమైన స్టీల్ గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వి లవ్ రీడింగ్, వేసవి సెలవులలో ఉపాధ్యాయులు చేపట్టనున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. వారికి తగిన సూచనలు సలహాలు అందించారు.

# వైసీపీకి విజయభాస్కరరావు సెల్ఫీ చాలెంజ్



**రామభద్రపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రామభద్రపురం మండల అధ్యక్షుడు విజయభాస్కరరావు సెల్ఫీ చాలెంజ్ చేశారు. బొబ్బిలి నియోజకవర్గంలో గల రామభద్రపురం మండలానికి సంబంధించినటువంటి ఇట్లామామిడిపల్లి గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ మంత్రి ఆర్.వి.ఎస్.కె. రంగారావు (సుజయనాయన) గ్రామ పంచాయితీ బిల్డింగు నిర్మాణం కోసం 13 లక్షలకు ఎస్టిమేషన్ వేయించి మంజూరు చేయించడం జరిగింది. అలాగే ఇదే గ్రామంలో తాడుతూరి సత్యం ఇంటి నుండి గ్రామపంచాయతీ బిల్డింగ్ వరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు 4 లక్షల 50 వేల రూపాయలు కూడా మంజూరు చేయడం జరిగింది. తదుపరి ఎలక్షన్‌కోడ్ రావడం వల్ల ఈ పనులను నిలిపివేయడం జరిగింది. తదనంతరం ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ మూడు సంవత్సరాలు దాటుతున్నా ఈ రోజు వరకు వాటి నిర్మాణపనులు చేయకుండా ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుంది. కాబట్టి తెలుగుదేశం పార్టీ తరపున తెలుగుదేశం పార్టీ రామభద్రపురం మండల అధ్యక్షుడు అయినటువంటి కరణం విజయభాస్కరరావు వైసీపీ ప్రభుత్వాన్ని సెల్ఫీ చాలెంజ్ ద్వారా ప్రశ్నిస్తూ, ఈ గ్రామ పంచాయతీ బిల్డింగు, రోడ్ నిర్మాణ పనులు బరియల్ గ్రౌండ్ బాగు చేయడానికి 3లక్షలు ఖర్చు చెశామని ఇవి పూర్తిచేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఘనంగా నారమ్మ తల్లి, బంగారంతల్లి పండుగ



**విజయనగరం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ నారమ్మ తల్లి బంగారం తల్లి పండుగ సందర్భంగా కుమ్మరవీధి దగ్గర నుంచి పెద్దపల్లి వీధి వరకు ఊరేగింపు జరిగింది. దున్నరాంబాబు ఆధ్వర్యంలో పండుగ మహోత్సవం జరిగింది. ఇందులో ఈ పండగ సందర్భంగా దున్న సూరిబాబు, దున్న గిరిబాబు, దున్న శ్రీనివాసరావు, దున్న చెన్నారావు, దున్న అనిల్ కుమార్, అనిల్ కుమార్ కన్ని రాజు, కోయిల ఈశ్వరరావు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# కురుపాంలో ఏనుగులు.. భయంతో ప్రజలు



**కురుపాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కురుపాం గ్రామంలో సివ్వన్నపేట సోమసాగరం చెరువుకు ఏనుగులు రావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శనివారం ఏనుగుల గుంపు సివ్వన్నపేట గ్రామ శివారు గల చెరువుకు చేరుకున్నాయి. ఇవి కురుపాం ప్రక్కన గల కోమరాడ మండలం వున్నాం, దళాయిపేట, చెక్కవలస గ్రామాల్లో చంచిరిస్తూ పాంటలను నాశనం చేస్తుండడంతో రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. సివ్వన్నపేట సమీపంలో గల అరటితోటలో ఏనుగుల గుంపు మకాం వేయడంతో రైతులు, చెరువుకొమ్మువాలస, సివ్వన్నపేట గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు వీటిని తరలించాలని కోరుతున్నారు.

# వేడుకగా శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




**సాలూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ కోటవీధిలో ఉన్న శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల ఆవరణలో శనివారం 31 వ. వార్షికోత్సవం కరస్పాండెంట్ డాక్టర్ కోదూరు.సాయి శ్రీనివాసరావు అ ధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి మాస్టారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సంస్కృతి కార్యక్రమాలు చాలా అవసరమని, ప్రతి వ్యక్తిలో కూడా సృజనాత్మకత అనేది ఉంటుందని అది వెలికి తీయడా నికి ఈ సంస్కృతిక కార్యక్రమాలు చాలా ఉప యోగపడతాయని చెప్పారు. పిల్లలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పేదరికం అనేది చదువుకి ఎట్టి ప రిస్థితుల్లో కూడా ఆటంకం కాకుడదన్ననారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు, అదేవిధంగా, పాఠశాల సిబ్బంది కూడా నీ తిని బోధించే నాటికలు, హాస్యం కలి గించే నాటికలు ప్రదర్శించారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

## న్యాయమూర్తి సబ్బవరపు వాణి



**శృంగవరపుకోట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మే 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పోలీసు అధికారులు, న్యాయవాదులకు ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి పిలుపునిచ్చారు. ఎస్.కోట కోర్టులో న్యాయమూర్తి వాణి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్‌పై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ అవదగ్గ ఐపీసీ(క్రిమినల్), ఎస్టీసీ కేసులను అప్పటికప్పుడు కాకుండా ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఎస్.కోట, జామి ఎస్.ఐలు తారకేశ్వరరావు, వీరబాబులకు ఆదేశించారు. ఇక సివిల్, చెక్ బౌన్స్, మనోవర్తి తదితర కేసులను ఎక్కువ సంఖ్యలో, కనీసం ఒక న్యాయవాది రెండు కేసులకు తగ్గకుండా రాజీ చేయాలని న్యాయవాదులకు సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు మనోవర్తి, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించేందుకు కక్షిదారులు ముందుకు రావాలని కోరారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం కావడం వల్ల కక్షిదారుల్లో ఇరువర్గాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చిన తీర్పులకు అప్పీలు తీసుకునే అధికారం లేదని వివరించారు. ఈ సమీక్షలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సింహాద్రినాయుడు, ఎస్.కోట బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యు.ఎన్.శర్మ, న్యాయవాదులు బి.త్రిమూర్తులు, మామిడి చంద్రశేఖర్, టీవీఆర్ మూర్తి, ఆర్.సత్యనారాయణ జి.చిట్టిబాబు, బీవీఎస్ రామారావు, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ తిరగబడి పలువురికి గాయాలు



**రేగిడి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ట్రాక్టర్ ట్రాలీ తిరగబడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయని 108 ఈఎంటి మీసాల ఈశ్వరరావు, ఫైలెట్ ఉత్తరావిల్లి అనిల్‌కుమార్‌లు తెలిపారు. వివరాల్లోకి వెళితే రేగిడి మండలం కోడిస గ్రామ సమీపంలో రాళ్లతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడి అంబకండి గ్రామంకు చెందిన ఎస్.అచ్యుతరావు, పాలవలస అప్పలనాయుడులకు తీవ్ర గాయాలయ్యాయని అటుగా వెళ్తున్న రేగిడి మండల తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి 108కు సమాచారం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని ఈఎంటి మీసాల ఈశ్వరరావు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజాంలో ఉన్న ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతానికి వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి



**వంగర, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులు, ఎం.రవణమ్మ, సురేష్ కుమార్ తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో వంగర, శివ్వాం పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్ద చేయవలసిన హోంవర్క్‌కు సంబంధించి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఈ ఏడాదిలో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలలో సాధించిన మార్కులు, క్రమశిక్షణ ఎలా ఉన్నది అనేదానిపై ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు అందజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలకు హైజనిక్ కిట్లు పంపిణీ



**మెంటాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలోని పెదమేడపల్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్ ఎస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో 100 మంది నిరుపేద ఒంటరి మహిళలకు హైజినిక్ కిట్లను ఉచిత పంపిణీ చేశారు. మరో 300 మంది పిల్లలకు వాటర్ బాటిళ్లను అందించారు. పెదమేడపల్లి, పులుగుమ్మి, కూనేరు, పోరాం తదితర గ్రామాలకు చెందిన ఒంటరి మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ప్రసాద్, గౌరీ తోపాటు హెచ్ ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు రోజా రమణి స్వయంగా ఒంటరి మహిళలకు, పిల్లలకు హైజనక్ కిట్లు, వాటర్ బాటిల్ను అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్ ఎస్ ఫౌండేషన్ నిర్వాహకురాలు రోజా రమణికి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

# వీధి కుక్కలు స్వైర విహారం.. బాలుడికి గాయాలు



**రేగిడి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వీధి కుక్కలు స్వైర విహారంతో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే మండలంలో ఖండ్యాం గ్రామంలో జరుగుతున్న సంబరాలకు బూర్జ గ్రామం నుంచి వచ్చిన భవిరి ధనుష్ నందన్‌కి వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఇంటి బయట ఆడుకుంటూ ఉండగా వీధికుక్కలు దాడి చేశాయి. అయితే బాలుడి తల్లి అపర్ణ కుక్కలపై ప్రతిదాడి చేసి తన కుమారుడిని కుక్కల నుంచి కాపాడుకోగలిగింది. స్థానికులు 108కు సమాచారం అందించారు. వెంటనే రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని ఈఎంటి మీసాల ఈశ్వరరావు, ఫైలెట్ ఉత్తరావెల్లి అనిల్‌కుమార్‌లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం పాలొకండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జగనన్నే మా భవిష్యత్తు సూపర్ సక్సెస్

## ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి



**వీరఘట్టం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నాలుగేళ్ల సంక్షేమ సుపరిపాలనతో కోట్లాది జనం గుండెల్లో సీఎంగా జగన్మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేసారని, జగనన్నే మా భవిష్యత్తు సూపర్ సక్సెస్ అయ్యిందని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఆమె శనివారం మండలంలోని వండువ క్యాంపు కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముగింపు సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఏప్రిల్ 7వ తేదీన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించిందని, ఏడు లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు వారి కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై అభిప్రాయాన్ని సేకరించారని తెలిపారు. గతంలో చెప్పినట్లుగా ఈ రోజే జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే తుది ఫలితాలను మీ ముందు ప్రకటిస్తున్నామని సర్వే ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో 1.45 కోట కుటుంబాలు పాల్గొన్నాయన్నారు. జగనన్న ప్రభుత్వానికి మద్ధతుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని ప్రకటించడానికి గర్విస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ క్యాడర్ నిబద్ధత, పట్టుదలతో పని చేసి ఈ సర్వేని పారదర్శకంగా నిర్వహించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మా నమ్మకం నువ్వే జగనన్న నినాదం మారుమోగుతుందన్నారు. సిఎం జగనన్న ప్రభుత్వం అవినీతి రహిత, మధ్యవర్తులు లేని సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వమని దీనికి కారణం సిఎం జగనన్న తెచ్చిన సంస్కరణల ఫలితమేనని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న వైకాపా నాయకులు వెలమల మన్మధరావు, కడగల వెంకటరమణ, బాసూరు కాంతారావు, కిల్లారి మోహనరావు, కె.విజయకుమార్, అనపాక సూర్యప్రకాశరావు, ఎంపపి బిడ్డిక ఆదినారాయణ, దమలపాటి ఉమామహేశ్వరరావు, మిడితాన కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శెలవుల్లో ఉయ్ లవ్ రీడింగ్



**గరివిడి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వేసవిశెలవుల్లో నిర్వహించే వుయ్ లవ్ రీండింగ్ కార్యక్రమ అవశ్యకతను తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. మే 1 నుంచి జూన్ 10 వరకు నిర్వహించే ఈ కార్యక్రమ ప్రాధాన్యత, ప్రాముఖ్యత, అవశ్యకతను వివరించిన బోదకులు తల్లిదండ్రులకు అందించారు. శెలవుల్లో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన అంశాలను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామారావు, ఆంగ్లోపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు వి.గౌరినాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో ఆర్కే కాలేజీకి ఆరు ర్యాంకులు

**పార్వతీపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్కే జనహిత విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు శనివారం విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆరు ర్యాంకులు వచ్చినట్లు కరస్పాండెంట్ పూడి రామకృష్ణ తెలిపారు. శనివారం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ సెకండ్ బైపిసిలో జిల్లా ఫస్ట్ సాధించడం జరిగిందన్నారు. జేఈఈ మెయిన్స్‌లో కూడా తమ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. దీనిలో భాగంగా బగ్గాం నిఖితకు 17501, బగ్గామ్ లిఖిత 17964, కోలా అభిషేక్ 23630, ఎందవ సంజయ్ 26331, కొత్తకోట సాయి సంతోష్ 28832, గెంబలి సాయి భార్గవి 33993 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు . తమ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఐపిఈ సిలబస్‌తో పాటు జేఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. పార్వతీపురంలో మునిపెన్నడూ లేని విధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జెట్.ఎఫ్.టీ.బీ. (జోనల్ ఫాస్ట్ ట్రాక్ బ్యాచ్) ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఆరు ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. పార్వతీపురం ప్రాంత తల్లిదండ్రులు తమ పిల్లలను అనేక వ్యయ ప్రయాసలకు లోనై విశాఖ, విజయవాడ తదితర ప్రాంతాలకు లక్షల రూపాయలు వెచ్చించి పంపిస్తున్నారని, అటువంటి ఇబ్బందులను చూసుకొని పార్వతీపురంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తమ కళాశాలలో అన్ని వసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9908353814, 8639536024లకు సంప్రదించాలన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు : ఎమ్మెల్సీ విక్రాంత్




**రాజాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వైసిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ విక్రాంత్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంటింటా జగనన్న స్టిక్కర్లు అతికించడం కార్యక్రమం విజయవంతం అవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిందని సమావేశంలో చెప్పారు. జగనన్నే మా నమ్మకం అంటూ ప్రజాదరణ కోసం 1.45 కోటి మంది కుటుంబాలు పాల్గొనగా,1.10 కోటి మంది కుటుంబాలు నుండి మిస్డ్ కాల్స్ సేకరించామని తేల్చి చెప్పారు. సంక్షేమ పథకాలు, మరియు నవరత్నాలు ప్రజలకు సరైన సమయంలో అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ అభివృద్ధి చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్వలేక వైసిపి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వంగర ఎంపీపీ, సురేష్ ముఖర్జీ, పాలవలస శ్రీనివాసరావు, సంతకవిటి ఎంపీపీ, మరియు మిగతా మండలాల నుండి వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తారు..నగదు దోచేస్తారు

## ముగ్గురు మహిళా దొంగలు అరెస్టు – టుటౌన్ సీఐ లక్ష్మణరావు



**విజయనగరం క్రైం ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఆటోలో ప్రయాణిస్తూ నేరాలకు పాల్పడిన ముగ్గురు మహిళలను టుటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారు దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ వివరాలను ఆయన శనివారం మీడియా వివరించారు. ఈ నెల 28న సాలూరుకు చెందిన బంధపు కూర్మారావు తన భార్యతో విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దిగి అక్కడ నుంచి ఆటో ఎక్కి సౌత్ ఇండియన్ షాపింగ్‌మాల్ దగ్గర దిగారు. తర్వాత భార్య హ్యాండ్ బ్యాగ్ చూడగా రూ. 37,500/ కన్పించలేదు.వెంటనే టుటౌన్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కొత్తవలస 202 కాలనీకి చెందిన పాత నేరస్తుల ఫోటోలను చూపించగా ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. శనివారం వచ్చిన సమాచారము మేరకు గంటా కాళేశ్వరి, మేకల రేవతి, ఆవుల పార్వతి నేరస్తులు ముగ్గురిని స్థానిక ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా ఆ నేరం చేసినట్లు అంగీకరించారు. రూ 37,500 స్వాధీనం చేసుకుని ముగ్గురు మహిళలను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసు ఛేధించడంలో కీలక పాత్ర పోషించిన ఎఎస్‌ఐ పైడితల్లి, హెచ్.సి.ప్రసాద్, కానిస్టేబుల్ వాసులను సీఐ అభినందించారు.

# భారీ కొండచిలువ హతమార్చిన ఉపాధి కూలీలు



**సంతకవిటి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలో సోమన్నపేట గ్రామంలో భారీ కొండచిలువ హతం గ్రామంలో మీసాల వాని చెరువులో వేతనదారులు ఉపాధి హామీ పనిచేస్తుండగా చెరువులోని పొదల నుంచి ఒక్కసారిగా కొండచిలువ వేతనదారులపైకి బుసలు కొట్టింది. దాంతో వేతనదారులందరూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అందరూ కలిసి దాన్ని అతమార్చడం జరిగింది. కొండచిలువ పొడవు సుమారు 12 అడుగులు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండుట కొరకు ఈ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ ఎంఈడిసి ఛైర్మన్ అడారి ఆనంద్కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు ఇందిరా కాలనీ-1, నూకాంబిక కమ్యూనిటీ హాల్లో స్థానిక నాయకులు కోరిక మేరకు ఆడారి ఆనంద్కుమార్ ఆధ్వర్యంలో ఏటిఆర్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయ్యబడింది. ఈ శిబిరంలో 120మంది పేషెంట్లకు బిపి, ఆర్బిఎస్, ఈసిజీ 2డి ఈసిహెచ్ఓ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ జియ్యాని శ్రీధర్ హాజరయ్యారు. ఈ కార క్రమంలో ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రినాథ్, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు 58వ వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, 61 వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ జెసిఎస్ కన్వీనర్ గల్లా శ్రీను, స్టేట్ ఐటీ వింగ్ కార్యదర్శి కొల్లి నూకరెడ్డి జి నరేష్, గౌరీ సంఘం అధ్యక్షులు ఆడారి అప్పారావు, మార్కెటింగ్ డైరెక్టర్ రమణి, ఆడా హరీశ్, అంగ రాంప్రసాద్, భీసెట్టి గణేష్ పూండి మల్లేశ్వరరావు, పొట్టి మూర్తి, నియోజకవర్గం సోషల్ మీడియాకో కన్వీనర్ స్పందన బాబురావు, టెలిఫోన్ డైరెక్టరీమెంబర్ సంతోష్, గంటా సుందర్రావు, మనోహర్ శంకర్, రాజేష్, 60వ వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆర్పీలు అనుబందం సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



# శిష్టకరణ మెరిట్ విద్యార్థుల స్కాలర్షిప్ జాబితా విడుదల

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



శిష్టకరణ ఫౌండేషన్ ప్రతీ ఏటా టెన్త్ మరియు ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లను ప్రధానం చేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులకు మే 7వ తేదీన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉపకార వేతనాలు ప్రధానం చేసే జాబితాను శనివారం ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని శిష్టకరణులకు ఈ స్కాలర్షిప్ లను ప్రధానం చేస్తారు. గత ఏడాది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పురస్కారాలు ప్రధానం చేస్తున్నట్లు శిష్టకరణ ఫౌండేషన్ అధ్యక్షులు మానాపురం సురేష్కుమార్ తెలియజేశారు. ఈమేరకు మెరిట్ విద్యార్థుల జాబితాను శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణికి అందజేశారు.

# వైభవంగా షిరిడిసాయి ఆలయ వార్షికోత్సవం

**జగదాంబ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



పాతటౌన్లో గల బైరాగి మఠంలో శ్రీశిరిడీ సాయిబాబా మందిరం 25వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబావారికి పంచామృత అభిషేకములు, ప్రత్యేక పూజలు మంగళధ్వని వేదమంత్రాలతో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. సన్నిధిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా 2000 మందికి (నారాయణసేవ) అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జి.నూకేశ్వరరావు, కార్యదర్శిసిహెచ్. కృష్ణమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, డివి బాలాజీకుమార్, ఎస్ సోమరాజు అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు

**జగదాంబ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




అంబేడ్కర్ యువసేన ఆధ్వర్యంలో దిగువరెల్లివీధి అంబేడ్కర్ విగ్రహంవద్ద ప్రముఖ గేయరచయిత, మహాకవి కీర్తిశేషులు శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) 113వజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ షారో రాజు హాజరై శ్రీశ్రీగారి జీవిత విశేషాలను వివరించారు. బడుగు, బలహీనుల కోసం, శ్రమజీవులకోసం శ్రీశ్రీ రచనలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కస్తూరి వెంకటరావు మాట్లాడుతూ శ్రమజీవుల కష్టాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని తన కవితల ద్వారా సమాజానికి తెలియచేసిన మహోన్నత వ్యక్తి శ్రీశ్రీ అని కొనియాడారు.ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ నాయుడు మాట్లాడుతూ శ్రీశ్రీ కూడా ఇదే కళాశలలో విద్యాభ్యాసం చేయడం మనందరి అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ సీనియర్ అసిస్టెంట్ ఎన్అప్పలకొండ తుని మైక్రో ఆఫీస్వారి ధనసహాయంతో 30 మదికి 9, 10 తరగతుల వారికి పుస్తకాలు పంపిణి చేశారు. జాతీయ క్రీడాకారుడు పి.మధు చింతపల్లి కేశవరావు, సెక్రటరీలు మాడుగుల సత్యనారాయణరావు, సంఘసేవకుడు బంగారి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్ సీడ్ ఫండ్ను అందిస్తోంది

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇనిషియేటివ్ తన 4వ సీజన్లో మొదటి పదిమంది విజేతలకు క్రటించింది. వ్యాపారాలను ప్రారంభించేందుకు ఒక్కొక్కరికి రూ. 10లక్షలను ప్రధానం చేసింది. మహిళలు తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించి పారిశ్రామికవేత్తఉగా మారేందుకు ఉపాధి సృష్టికర్తలుగా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేలా ప్రోత్సహించే ఒక వేదిక, ఈ ఫ్లాగ్షిప్ ప్రయత్నం ఈ సీజన్ 2 మిలియన్లకు పైగా ఔత్సాహికమహిళలు దీనిపై ఆసక్తిని చూపించారు. మేరీ గోల్డ్ బృందం వ్యాఆపర నైపుణ్యాల శిక్షణా కార్యక్రమంతో ఇప్పటి వరకు 80వేల మంది సభ్యులకు శిక్షణ ఇచ్చింది. గోల్డ్ మై స్టార్టప్ కాంటెస్ట్ 4.0ముగింపు సందర్భంగా బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అమిత్జోషి మాట్లాడుతూ కాలక్రమేణా బ్రిటానియా మేరీ గోల్డ్ దేశవ్యాప్తంగా మహిళలతో బలమైన సంబంధాన్ని ఏర్పరుచుకుంది. దీనిని గురించి గూగుల్ ఇండియా కస్టమర్ సొల్యూషన్స్ డైరెక్టర్ షాలిని పుచ్చలపల్లి మాట్లాడుతూ సాంకేతికత వ్యాపారవృద్ధికి సహాయపడుతుంది. సరైన నైపుణ్యాలు కలిగి ఉంటేనే అది సాధ్యమవుతుంది వ్యాపారాలు క్రియేటర్లు డెవలపర్లు లేదా స్టార్ట్ అప్లు, మా ఉత్పత్తులు ప్లాట్ఫారాలు, కార్యక్రమాల ద్వారా వారి ప్రయాణాలలో ఈ సముదాయానికి మద్దతు ఇవ్వాలనే మానిబద్ధత వెనుక ప్రేరణకు కారణంగా ఉన్న మహిళా పారిశ్రామికవేత్తలకు ఉమోన్ విల్ ప్రత్యేకంగా వర్తిస్తుంది.

# ఎమ్మెల్యే వెలగపూడి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ

**ఆరిలోవ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



జీవీయంసీ 9వ వార్డు పరిధిలోగల హనుమం తవాక జంక్షన్లో వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా పాధచారులకు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు దాహం తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం శుభపరిణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, తూర్పు ఐటీడీపీ ఇంచార్జు బాదరు బాలరాజు, సూరిబాబు, జికె రెడ్డి, గొలుసు పాండురంగ పాల్గొన్నారు.

# సిఎఫ్ఏ అభివృద్ధికి నిరంతర ప్రయత్నం

**జగదాంబ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

ఇన్వెస్ట్మెంట్ ప్రొఫెషనల్స్ గ్లోబల్ అసోసియేషన్ సిఎఫ్ఎ ఇనిస్టిట్యూట్ప్రోగ్రామ్ను అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటామని సంస్థ సిఇఒ మార్గరెట్ఫ్రాంక్లిన్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1963లో అది ప్రారంభమైనప్పటి నుంచి సిఎఫ్ఎ ప్రోగ్రామ్కి మేముచేసిన అత్యంత ముఖ్యమైన మార్పులు, భవిష్యత్ ఇన్వెస్ట్మెంట్ ప్రొఫెషనల్స్కి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. యజమానులు, అభ్యర్థులు పరిశ్రమల నుంచినేరుగా ఫీడ్బ్యాక్ పొందడానికి విస్తృతమైన పరిశోధన నిర్వహించామని పేర్కొన్నారు. ఉపాధికోసం మార్కెట్లో పైచేయి పొందడానికి అభ్యర్థులు అనూహ్యంగా ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్లో సుదీర్ఘమైన విజయవంతమైన కెరీర్పై అభ్యర్థులు గంభీరంగా ఆలోచిస్తున్నారని సిఎఫ్ఎప్రోగ్రామ్ స్పష్టంగా సూచిందన్నారు. ఈ సందరభంగా సిఎఫ్ఎ ఇనిస్టిట్యూట్ హెడ్ ఆరితపోర్వాల్ మాట్లాడుతూ సిఎఫ్ఎ ప్రోగ్రామ్ ద్వారా ఇనె వ్స్టెంట్ మేనేజ్మెంట్ పరిశ్రమకోసం టాలెంట్పూల్ను అభివృద్ధి చేయడానికి సిఎఫ్ఎ ఇనిస్టిట్యూట్ కట్టుబడి ఉందన్నారు. పరిశ్రమ గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన మార్పును చవిచూసిందన్నారు. ఈ మెరుగుదల ఇన్వెస్ట్మెంట్ ప్రొఫెషనల్స్ని ఒక అడుగు ముందుకు ఉంచడానికి ఉద్దేశించబడ్డాయన్నారు. ప్రోగ్రామ్ కరికు ్యలమ్ని మరింత షార్ప్గా, స్మార్ట్గా చేయడానికి మార్పుల్లో నేర్చుకునే కొత్త పద్దతులు కూడా చేర్చబడ్డాయని పేర్కొన్నారు.

# దిబ్బలపాలెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

## యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



అచ్యుతాపురం మండలం దిబ్బలపాలెం-1 సచివాలయం సెజ్ కాలనీ మోటూరుపాలెం, కొల్లివాని కొంపలు, గురజాపాలెం, నక్కపాలెం, దిబ్బపాలెం గ్రామాలలో ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) యువ నాయకులు యు సుకుమార్వర్మ (తేజ) నిర్వహించారు. ఈ గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పరిపాలనలో సంక్షేమా పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు వచ్చిన లబ్ధి గుర్చి వివరిస్తూ ఇంకా మీకు అర్హత వుండి ఏమైన పథకాలు రాలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారులను తక్షణం వారిసమస్యలను పరిస్కరిం చవలసినదిగా అదేశించారు. కేవలం ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే షుగర్ వ్యాధికి గురైన చిన్నారి కుటుంబ సభ్యులను కలిసి ప్రస్తుతం జరుగుతున్న వైద్యం గురించి చిన్నారి తల్లిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వారికి ఫోన్ చిన్నారి తల్లిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వారి ఫోన్ నెంబర్ చిన్నారి తల్లికి ఇచ్చి ఈసారి హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు డాక్టర్లతో నాతో మాట్లాడించమని మెరుగైన వైద్యం అందించే విధంగా మాట్లాడుతానిని చిన్నారి తల్లికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యలమంచిలి మునగపాక అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



# వైవి సుబ్బారెడ్డి సమక్షంలో కలిసిన సోదరులు

## ఉపమాక అభివృద్ధికి తోట వినతి

**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



టీటీడీ బోర్డు ఛైర్మన్ వైఎస్సార్ ఉత్తరాంధ్ర కన్వీనర్ వైవి సుబ్బారెడ్డిని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాష్ట్ర బీజేపీ నాయకులు తోట నగేష్ శుక్రవారం నక్కపల్లిలో మీసం రామకృష్ణ గృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధితో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న రామాలయం అభివృద్ధికి సహకరించాలని నగేష్ కోరారు. స్పందించిన వైవి సహకరిస్తానని తోటకు హామీ ఇచ్చారు. ఆ సమయంలో మీసం రామకృష్ణ ఇంటి దగ్గరకు వచ్చిన పాత మిత్రులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీలతోపాటు పలువురు నాయకులతో తోట కలివిడిగా తిరిగారు. ఆ సమయంలో మీసం రామకృష్ణ, మీసం నానాజీ లు కోరిక మేరకు వైవి సుబ్బారెడ్డితో భోజనం చేశారు. ఆ సమయంలో ఎంపీ డా.సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, చిక్కాల రామారావు, చింతలపూడి వెంకటరామయ్య, సాగి దత్తుడు సీతాబాబురాజులు ఉన్నారు. తోట నగేష్ రాజకీయ ప్రవేశంపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్టు బోగట్టా! వీరు మాట్లాడుతున్నప్పుడు ఎమ్మెల్యే గొల్లబాబూరావు అక్కడే ఉన్నారు.



# రజనీకాంత్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే అనిత

**నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



తమిళ సూపర్స్టార్ రజనీకాంత్ (భాషా)ను పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ లేడీ లెజెండ్ వంగలపూడి అనిత కలిసి ఆయనతో సెల్ఫీ దిగారు. హైదరాబాద్లో జరుగుతున్న విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ను ఈ సందర్భంగా అనిత కలిశారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అనితను రజనీకాంత్కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ ప్రతిభ ఉన్నవారు ఏ స్థాయికైనా చేరుకోవచ్చని నిరూపించిన సూపర్స్టార్ రజనీకాంత్ అన్నారు. ఆయనను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన ప్రత్యేక సేవా శిబిరం

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




స్థానిక డా.వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక సేవా శిబిరం ఈనెల 21న ప్రారంభమై 27తో ముగిసింది. ఈముగింపు కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఐ. విజయబాబు అంబేద్కర్ సేవా సంఘం కార్యదర్శి డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు డా.సుధీర్ లు ముఖ్య అతిధులకు వారం రోజులు పాటు ప్రత్యేక సేవా శిబిరంలో నిర్వహించినపలు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు గురించి సమగ్ర నివేదికను వివరించారు. ఉచిత మెడికల్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో 50మంది గ్రామ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్స్లో రాయి విజయబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ సమాజానికి సేవలను అండించాలని బాద్యతాయుతమైన పౌరుడిగా తనను తాను చక్కదిద్దుకోని సమాజానికి తొడ్పడాలని తెలిపారు. అంబేద్కర్ సేవా సంఘం కార్యదర్శి కె నరసింగరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని అన్నారు. డా.వి రత్నభారతి, డా.శామ్యూల్ డేవిడ్ రాజ్ లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు గురించి తెలిపారు. ఈకార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ జి రాజశేఖర్, డా. జి రాజ్కుమార్, డా. ఎం గోపి గ్రామస్తులు వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ నగరంగా తీర్చిదిద్దుదాం

## పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ, కమిషన్ సభ్యుడు డా.సీతారాం

**జగదాంబ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



విశాఖ ప్రజలు, ప్రభుత్వేతర సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షక నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ పేర్కొన్నారు. నూతన నగర పోలీస్ కమిషనర్గా నియమితులై బాధ్యతలు చేపట్టిన సిపి త్రివిక్రమవర్మను శనివారం సూర్యాబాగ్లో గల ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారం పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం నగరంలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థనిర్మూలన, పోక్సో కేసులు, బాలల అక్రమరవాణా, అనధికార దత్తల పై ఎఫ్ఐఆర్ల నమోదు, విద్యా సంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల సరఫరా, బాలల అక్రమ రవాణా పైనా, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహణతో బాల హక్కుల పరిరక్షణకు ఎటువంటి మేలుకలగనుందో ఇరువురు చర్చించారు. సిపి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ బాలల హక్కులపరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. బాలల హక్కులు, చట్టాలపై సమగ్ర శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి వారిని జాగృతపరుస్తామన్నారు. కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ విశాఖనగర పోలీస్ స్టేషన్లలో జరిగే అన్ని బాల్యవివాహాలపై ఎఫ్ఐఆర్ల నమోదు, పిల్లలతో యాచకవృత్తి చేయిస్తున్న వారిపై కేసులు నమోదుపై ప్రత్యేక చర్యలు, బాలల హక్కుల సంరక్షణ, వారిహక్కులు కాపాడడం పప్రత్యేక దృషి నిలపాలని పోలీస్ కమిషనర్ను కోరినట్టు సీతారాం తెలిపారు. పోలీస్ కమిషనర్ను కలిసిన వారిలో లవకుశ తదితరులున్నారు.

# స్టార్టప్ ప్రేమియం లీగ్

## - విశాఖలో వంద అంకుర సంస్థలు విద్యార్థులే పారిశ్రామిక అధిపతులు

## - స్టార్టప్ పరిశ్రమలకు అభివృద్ధి లక్ష్యంగా

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ వాణిజ్య రాజధాని విశాఖలో వంద అంకుర సంస్థల స్థాపన దిశగా అడుగులు పడనున్నాయి. దీనికి విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వేదక అయింది. సర్వజ్ఞా ఫౌండేషన్ నెంబర్ వన్ ఒటిటి స్టార్ట్ ఆఫ్ ప్రీమియర్ లీగ్, దర్బార్ ఎంటర్ టైన్మెంట్స్ సంస్థలు సహకారంతో నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన స్టార్టప్ ప్రీమియర్ లీగ్ ఆవిష్కరణనిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జె డి వి వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించి తద్వారా అంకుర పరిశ్రమలు నిర్మాణానికి సర్వజ్ఞ అని విధాల కృషి చేస్తుందని అన్నారు. వాటికిపలువురు బ్యాంకర్లు ఆర్థిక సంస్థలు ప్రభుత్వం సహకారం అందించడం ఈ కార్యక్రమంలో భాగంగా జరగడం ముదావహమన్నారు. విశాఖ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ నెంబర్ వన్ ఒటిటి. విద్యాసంస్థల చైర్మన్ జి సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరాయంగా కొనసాగే ఈకార్యక్రమంలో భాగంగా ఔత్సాహికులైన విద్యార్థులలో దాగి ఉన్న మేధోశక్తిని వెలికి తీసి వారిని భావి పారిశ్రామిక వేత్తలుగా అంకుర సంస్థ స్థాపన దిశగా జరుగుతుందని అన్నారు. మీడియా సంస్థ సీయండి మంచాల సాయి సుధాకర్నాయుడు, సర్వజ్ఞ సంస్థల వ్యవస్థాపకులు సీఈఓ డాక్టర్ అనిల్కుమార్ పసినిబిల్లి మాట్లాడుతూ తాము సంధాన కర్తలుగా సహాయ సహకారాలు అందుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ జె డి లక్ష్మీనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, పలువురు విద్యావేత్తలు, పారిశ్రామికాదిపతులు, సర్వజ్ఞ ఫౌండేషన్ విద్యాసంస్థ నెంబర్ వన్ ఒటిటి స్టార్టఅప్ ప్రీమియర్ లీగ్ దర్బార్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలను అభినందించారు.

# ప్రధాని మోడీ మనసులోని మాట

## -100వ ఎపిసోడ్ రేడియో ప్రోగ్రాం ద్వారా విశ్వజన హృదయనేతకు అభినందనలు -బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పాలనలో అవినీతి, లంచగొండితనం పెరిగి దేశ ప్రజలు అనేక కష్టనష్టములు ఎదుర్కొంటున్నా సమయంలో నేనున్నానని దేవ ప్రజలకు భరోసా ఇచ్చి 2014 ఎన్నికలలో గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు పర్యటనలు జరిపి ప్రజలలో నమ్మకము పెంచి అధిక మెజారిటీతో విజయం సాధించి ప్రధానమంత్రి పదవి చేపట్టిన విశ్వ జననేత నరేంద్ర మోడీ కి మనసులోని మాట 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో టెక్నాలజీ పెరిగి ప్రసార సాధనాలైన టీవీలు, సెల్ఫోన్ లకు ప్రాముఖ్యత పెరిగి పురాతన ప్రసార సాధనమైన రేడియోకు ఆకర్షణ తగ్గింది. ఈ సమయంలో రేడియోకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత ప్రధాని మోడీ మనసులోని మాట కార్యక్రమం మన్ కీ బాత్ ద్వారా ప్రధాని మనసులోని మాట కార్యక్రమం ప్రారంభం 2014 అక్టోబర్ 3న ప్రారంభించారు. మన దేశంలో పరిపాలనకు సంబంధించిన గ్రామీణ, స్థానిక పట్టణ, జాతీయ సమస్యలపై దేశ పౌరులతో విస్తృత ముగా రేడియో ప్రసారం ద్వారా ప్రధాని సంభాషణ చేయు కార్యక్రమం మనసులోని మాట మన్ కీ బాత్ ఈ ఎపిసోడ్ ప్రసారం రోజున ప్రపంచ వ్యాప్తంగా సుమారు 25కోట్ల మంది ప్రజానీకము రేడియో ద్వారా ఈ కార్యక్రమాన్ని వింటారని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ నిర్వహించిన సర్వేలో వెల్లడి అయింది. టీవీల ద్వారా కోట్లాది మంది ప్రజలు వీక్షిస్తారని అంచనా **లక్ష్యం:** నేటికీ భారతావనిలో మారుమూల గ్రామాలలో టెలివిజన్ సౌకర్యం లేని ప్రాంతాలలో రేడియో ప్రసారం ద్వారా 90శాతం ప్రజలు ప్రధాని మనసులోని మాట కార్యక్రమం విని వారి నుంచి సూచనలు, సలహాలు, పరిష్కార మార్గములను కనుగొనుటయే కార్యక్రమం లక్ష్యం అని అన్నారు మెదటి దశలో 61వేలకు పైగా సూచనలు సలహాలు, 143 లక్షల మంది నుంచి ఆడియో రికార్డింగ్ లు ప్రభుత్వానికి అందాయి వీటిలో ఎంపిక చేసిన కొన్ని కాల్స్ ని రేడియో ప్రసారం ద్వారా ప్రజలకు వినిపించారు. పీఎం కిసాన్ యోజన ద్వారా 11కోట్ల మంది రైతులకు నేరుగా ఖాతాలలోకి నగదు జమ చేసి దళారి వ్యవస్థను రూపుమాపారు. జలసంరక్షణ అందరించిపోతున్న తాగు, సాగు నీరును వృద్ధిచేసి వర్షాలు ద్వారా వచ్చు నీరును సంరక్షణచేయుటకు చెరువులు నదులు పెనరుద్ధరించారు. పర్యావరణ పరిరక్షణ నగరాలను కాలుష్యము బారి నుంచి రక్షించుటకు అడవులు మొక్కలు పెంపకము కాలుష్య రహిత నగరాలుగా తీర్చిదిద్దాలని మోడీ సందేశం. స్వాచ్ఛభారత్ ద్వారా వీధులు చెత్తలను వేయ్యకుండా స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమాలు రూపకల్పన తీర్చిదిద్ది ఆరోగ్యభారత్ గా రూపొందించే కార్యక్రమం. మహిళా సాధికారత సమాజంలో మహిళలను అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం విద్యావంతులుగా తీర్చిదిద్దిన నాడే మహిళా సాధికారత జరుగును. బాలికలకు విద్యా బేటీ పడావో బేటి బజావో నినాదము,

**ప్రధాని మోడీ విప్లవాత్మక నిర్ణయాలు:**

370 ఆర్టికల్ రద్దు త్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామాలయ నిర్మాణం, వారణాసి కాశీ విశ్వనాధకారిడార్ ఆలయ నూతన రూపకల్పన వంటివి సూపరిపాలన అందించిన ఘనత ప్రధాని మోడీదే జన్-దన్ పథకం నిరక్షరాస్యులైన నగర గ్రామీణ మురికివాడల్లో నివసించు పేద ప్రజల సంక్షేమము లక్ష్యంగా జాతీయ బ్యాంకులలో సుమారు 45కోట్ల మందికి పైగా బ్యాంకు ఖాతాలను తెరపించి నగదు వాడకము, ముద్రారుణాలు వీధి విక్రయదారులు, చిరు వ్యాపారుల వ్యాపారఅభివృద్ధి కోసం ఎటువంటి హామీలేకుండా పదివేల నుంచి పది లక్షల రూపాయల వరకు రుణము. తొమ్మిద సంవత్సరాల్లో గ్రామాలలో 9కోట్లు మంచినీటి కుళాయిలను ఏర్పాటు. అగ్రవర్ణపేదలకు విద్య ఉపాధి అవకాశములు కోసము 10శాతం రిజర్వేషన్ అమలు.ఎన్ఎంసి బిల్లు ద్వారా ఆరోగ్య శాఖలో ప్రక్షాళన చేపట్టారు. మెట్రో రైళ్లను ప్రవేశపెట్టారు రెండు వేల కు పైగా పనికిరాని చట్టాలను నిర్వీర్యము చేశారు. యువతకు స్టర్ ఆప్ పథకము ప్రవేపెట్టారు. దేశంలో నేడు తలసరి ఆదాయము 1,72,00రూపాయలుగా ఉన్నాది. ప్రపంచాన్ని వనికించి లక్షలాదిమంది ప్రజల ప్రాణాలు బలికొన్న కరోనా కట్టడి చేయుటకు శాస్త్రవేత్తలను ప్రోత్సహించి అతి తక్కువ వ్యవధిలో వ్యాక్సిన్ లను కనుగొని దేశ ప్రజలకు రెండు లక్షల కోట్లకు పైగా డోసులను అందించి దేశంలోనే కాక విదేశాలకు కూడా వ్యాక్సిన్ను ఎగుమతిచేసిన ప్రాణ రక్షణ ప్రదాత మోడీ అని శ్లాఘించారు.

# మన్యాల శ్రీనివాస్ సేవా కార్యక్రమాలు చూసి అభినందించిన వైవి సుబ్బారెడ్డి

## ఉచిత స్వర్గరథం ఏర్పాటు చేసిన మన్యాల శ్రీనివాస్

## -స్వర్గరథం పోస్టర్ ఆవిష్కరించిన వైవి సుబ్బారెడ్డి

**జగదాంబ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, టిటిడి ఛైర్మన్ శ్రీవైవి సుబ్బారెడ్డి జన్మదినంను పురస్కరించుకుని విశాఖజిల్లా బిసి విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ సేవా దృక్పదంతో పేద ప్రజల సేవకోసం మన్యాల శ్రీనివాస్ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత స్వర్గరథం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాపార్టీ అధ్యక్షులు పంచకర్లరమేస్బాబుదక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ ప్రభుత్వ అతిధి గృహంలో వైవి సుబ్బారెఆడ ఇకి మన్యాల శ్రీనివాస్చేస్తున్న సేవాకార్యక్రమాల గురించి వివరించారు. స్వర్గరథం విషయం ఆయనకు తెలియచేయగానే సుబ్బారెడ్డి మన్యాల శ్రీనివాస్ సేవాగుణాన్ని అభినందించారు.తనసొంత ఖర్చుతో ప్రజాసేవకోసం ఇంతటి మహత్తరమైన కార్యామం చేపట్టడం వలన ప్రజలకు మరింత చేరువవుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తను చేస్తునన్న సేవా కార్యక్రమాలన్నింటిని కొనియాడుతూ భుజం తట్టి అభినందించారు.

# సినీ నిర్మాత పీలా తిలక్కు కళాతపస్వి పురస్కారం

## ఓలలాడించిన మెలోడి సినీ సంగీత విభావరి

**జగదాంబ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



మెలోడిక్రియేటర్స్ సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సినీ దర్శకుడు స్వర్గీయకళాతపస్వి కె.విశ్వనాద్కు స్వరాభిషేకం పేరిట సినీ సంగీత విభావరిని నిర్వహించారు. ప్రముఖ సినీనటుడు ఎస్కెమిశ్రో, పౌరగ్రంథాలయం కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరౌ సినీ నిర్మాత పీలా నీల తిలక్ను కళాతపస్వి బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరలో సిహెచ్వి సత్యనారాయణ, నిషిత పాడిన గోవుళ్ళు తెల్లన్న, ఎమ్మెస్ మాధవ్, ఎన్.రాజేశ్వరి పాడినపారాహుషార్, కడలి, జ్యోతి పాడిన శివపూజకు, ప్రభాకర్,స్వాత్విక పాడినరావమ్మామహాలక్ష్మి, కెవి సురేష్, నీహారికిపాడిన ఘల్లుఘల్లు ఘల్లు, పుండరీకుమార్, లక్ష్మీ సాత్విక పాడినచుక్కలతో చెప్పాలని, శ్రీనివాస్, సాత్విక పాడినకొత్తగా రెక్కలొచ్చినా వంటి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన చిత్రగీతాలు ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ సంగీత సంస్థల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, విశాఖ సిటిజన్ ఫోరం అధ్యక్షులు డా.బిఎం.నాయుడు, కళాసంస్థల ప్రతినిధులు పెంటకోట వెంకటరావు, చెన్నా తిరుమలరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సన్మూర్తి, మాల్యాద్రి, ఉషాచీరాల, తిలక్పట్నాయక్ తదితర అభిమానులు పాల్గొన్నారు.

# శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్ కావాలన్నదే ప్రజల ఆకాంక్ష : ఉపముఖ్యమంత్రి బూడి



మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ప్రజలు ఊహించని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శని వారం ఎం.కోడూరు సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లిన మరల జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆశిస్తున్నారని చెప్పారు. ఇంకొందరైతే శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్ ఉండాలని ఆకాంక్షించారని చెప్పారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసిపి తన సత్తా చాటి అఖండ విజయం పొందడం తథ్యమన్నారు. ఈనెల ఏడో తేదీ నుంచి ప్రారంభమైన జగనన్న మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్ సర్వే ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల మంది పార్టీ సైనికులైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారని, వారి పిల్లల భవిష్యత్తు కోసం రానున్న రోజుల్లో ఎవరిని విశ్వసిస్తున్నారని అంశంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించగా లబ్ధిదారులందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని చెప్పారు. మొత్తం కోటి 45 లక్షల కుటుంబాలు ఈ సర్వేలు పాల్గొనగా, కోటి పది లక్షల కుటుంబాలు మిస్డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా తమ విశ్వాసాన్ని తెలియజేశారన్నారు. తద్వారా వారి కష్టసుఖాలను తెలుసుకొని వారి కళ్ళలో ఆనందం చూశారని చెప్పారు. నిజానికి కార్యకర్తలు మరోసారి పార్టీ ప్రతినిధులు కాకుండా అంకితభావం గల సేవకులుగా పనిచేశారని అభినందించారు. దేశంలోని ఇప్పటి వరకు ఈ రాజకీయ పార్టీ చేపట్టాలని అతిపెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్న మా భవిష్యత్తు నిలిచిందని చెప్పారు. కుల వర్గ రాజకీయాలు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారనీ చెప్పారు. మా నమ్మకం నువ్వే జగనన్న అన్న నినాదం రాష్ట్రంలో మారు మరుగుతుందని అన్నారు. అవినీతి రహిత పాలనందిస్తూ మధ్య వర్తిత్వం లేని సంక్షేమ అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని కొనియాడారు. గత ప్రభుత్వం మాదిరిగా జన్మభూమి కమిటీలు మాకొద్దు అంటూ నినాదాలు వినిపించాయన్నారు. ఈ నేపథ్యంలో రానున్నది మరల జగనన్న ప్రభుత్వమేనని సంక్షేమ పథకాలు మరల ప్రజలకు అందుబాటులో వస్తాయని ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ వి.రామధర్మజ, ఎం.కోడూరు సర్పంచ్ జి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం : ఉపముఖ్యమంత్రి బూడి



మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పెద్దేరు జలాశయం పరివాహక ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. మాడుగుల పెద్దేరు జలాశయం పరిధిలో కాలువల నిర్మాణానికి సీసీ లైను ఏర్పాటుకు, జలాశయం ఆధునీకరణ మిగిలిపోయిన పూర్తికి 84 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో జలాశయం వద్ద నెలకొన్న పరిస్థితులను అక్కడ చేపట్ట వలసిన పనులు ప్రాంతాలు పరిశీలనకు శనివారం జలశయం వద్దకు చేరుకున్న నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ ఉప ముఖ్యమంత్రిని కలిసి పెద్దేరు జలాశయం వద్ద చేపట్టే పనుల గురించి చర్చించి మెప్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున ఇన్ని కోట్ల రూపాయలు ఈ జలాశయానికి మంజూరు కాలేదని నా హయాంలో మంజు కావడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఈ జలాశయాన్ని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అంకితం ఇస్తే, నేడు అతను తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జలాశయం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ రైతుల పట్ల వ్యవసాయం పట్ల తమకున్న మక్కువను చాటుకున్నారన్నారు. పెద్దేరుతోపాటు గోటివాడ ఆనకట్ట వద్ద కూడా పరిశీలన జరిపి ఎక్కడ ఎలాంటి పనులు చేపట్టాలో నిర్ణయిస్తారని, అయితే మంజూరైన 84 కోట్లు రూపాయలతో అవసరం మేరకు కావలసిన అన్ని పనులు చేపట్టడం జరుగుతుందని, రైతులు రెండు పంటలు పండించుకోవచ్చని చెప్పారు. అయితే నవంబర్ దారిన తర్వాత పనులు ఎప్పుడు చేపట్టాలో పరిశీలిస్తారని అయితే పనులు జరుగుతున్న సమయంలో నీరు విడుదల చేసేందుకు అవకాశం ఉండదు కాబట్టి ఆ సమయంలో సాగునీరు లేదని రైతులు కలత చెందకుండా కాలువలు నిర్మాణానికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మొత్తానికి పెద్దేరు పరివాహక ప్రాంతంలో ఇక నుంచి కుడి ఎడమ కాలువ ప్రాంతాల్లో సాగునీటికి కొరత లేకుండా భవిష్యత్తులో ఆయకట్టు కాకుండా ఇంకా ఏమైనా ఆ ప్రాంతంలో సాగునీరు అందని భూములు ఏమైనా ఉంటే వాటికి కూడా సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

# సీతం కళాశాలను సందర్శించిన ప్రొ.సి.హెచ్.శాంతమ్మ




మాధవధార, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ పారిశ్రామిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ప్రొఫెసర్ సి.హెచ్.శాంతమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా తన జీవిత అనుభవాలను పంచుకున్నారు. దేవుడు మనుషుల అందరికీ అన్ని అవయవాలను, తెలివితేటలను, శక్తిసామర్థ్యాలను సమానంగా ఇచ్చినప్పటికీ కొందరు అనవసరమైన విషయాల పైన సమయాన్ని వృథా చేస్తున్నారు. అలా కాకుండ కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమస్య ఎక్కడ ఉంటుందో దాని పరిష్కారం కూడా అక్కడే ఉంటుందని సెలవిచ్చారు. నేటి సమాజ తీరును ఐన్‌స్టీన్ లిద్దీవన ఉద్దార సిద్ధాంతముతో పోల్చి విద్యార్థులకు వివరించారు. దేవాలయాలను మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని, సంస్కృత భాషను అన్ని పాఠశాలలలో ప్రాథమిక భాషగా తప్పని సరిగా బోధించాలని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మన మహర్షులు ఎన్నో ఏళ్ళ తపస్సు చేసి ఎన్నో చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించి, గమనించి, చేయవలసిన పనులు అని, చేయకూడని పనులు అని రెండు రకాలుగా వర్గీకరించారు. నాటి నుంచి మంచిని గ్రహించి మన జీవితాలను తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం తహశీల్దార్‌గా కనకారావు బాధ్యతలు స్వీకరణ



నర్సీపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

నర్సీపట్నం తహశీల్దారుగా (ఫుల్ అడిషనల్ ఛార్జ్) కనకారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రస్తుతం నాతవరం మండలం తహశీల్దారుగా కొనసాగుతున్నారు. ఇంతవరకు ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్ అన్నాజీరావు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కనకారావు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# మేడే జయప్రదం చేయండి సిఐటియు




అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

కార్మిక దినోత్సవం మేడేను కార్మికులందరూ జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. శనివారం గిరిజన సంఘం కార్యాలయంలో సిఐటియు అరకులోయ మండల విస్తృత సమావేశం ఎస్.ప్రభుదాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మాట్లాడుతూ మేడే ఉత్సవాల్లో సకల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కార్మిక హక్కులు చట్టాలు మార్చేస్తున్న నేపథ్యంలో కనీస వేతనం అమలుకై, ఉద్యోగ భద్రతకై కార్మిక హక్కులు చట్టాల అమలుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం కార్మిక వర్గం రక్త తర్పణ స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జే భగత్ రామ్ సిఐటియు మండల నాయకులు మగ్గన్న, సింహాద్రి, కొండలరావు రాజు గోవిందరావు వెంకటలక్ష్మి లక్ష్మి భవాని, సంగీత, మొత్తి తదితరులు పాల్గొన్నారు.

# సంఖ్యా పథకాల అమలులో రాజీ పడేది లేదు : విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బంగారుమెట్ట, ఎల్.బి.పురం అగ్రహారంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో విప్ ధర్మశ్రీ ఉదయం ఆరుగంటలకే గ్రామానికి చేరుకుని, ఇంటింటికి వెళ్లి గత నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని కరపత్రాల రూపంలో వివరించారు.సమస్యలు ఉంటే చెప్పాలని ప్రజలను కోరారు. ఉమ్మడి కుటుంబంలో ఉన్నవారికి ఇల్లు కావాలని, ఇల్లు స్థలాలు లేని వాళ్ళకి ఇల్లు స్థలాలు కావాలని, పింఛన్లు రానివారికి పింఛన్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .కరోనా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాల అమలులో సీఎం జగన్ రాజీ పడడం లేదన్నారు.శత శాతం హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు, కే.అచ్చం నాయుడు, దొండా నారాయణ మూర్తి, సాయం రమేష్, తమరాన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తర్లువాడలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం



ఆనందపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామ పంచాయితీలో సామాజిక భవనం ఎస్సీ కాలనీలో శనివారం చిరుధాన్యాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యసాయ అధికారి కె.అప్పలస్వామి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత 2023 సంవత్సరంను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించే దిశగా రైతులకి అవగాహనా సదస్సు ఏర్పాటు చెయ్యడం జరిగిందని చిరు ధాన్యాలు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడి ఖర్చుతో వర్షధార పంటలు వలన సాగు సులభం అని తెలిపారు. ఈ పంటలను ఎక్కువ విస్తీర్ణంలో పండించినట్లు కొనుగోలు కేంద్రాలు ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వం స్వీకరించి అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్నం భోజన పథకంలో పిల్లలకు ఆహారంగా అందించాలని యోచిస్తున్నారన్నారు. చిరు ధాన్యాలలో పిండి పదార్థాలు తక్కువ ఉండి సూక్ష్మ పోషకాలు, కాల్షియం ఎక్కువ ఉండటం వలన మన ఆరోగ్యానికి చిరుధాన్యాల ఆహారం చాలా మంచిదని తెలిపారు. ఈ సదస్సులో వివిధ రకాల చిరుధాన్యాల ప్రదర్శించటం జరిగింది. వీటి సాగును ప్రోత్సహించుటకు చిరు ధాన్యాల విత్తనాలను చిరు సంచుల రూపంలో పంపిణీ చేసారు. చిరు ధాన్యాల మిలింగ్ కోసం అధునాతన పరికరాలను అందుబాటులో తేవడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రహీం తుంపర్ల సాధ్యం, బిందు సాధ్యంపై అవగాహనా కల్పిం చారు. ఆంధ్రప్రదేశ్ సంఘ నిర్వాహక ప్రకృతి వ్యవసాయం ఏపీసీఎన్ ఎఫ్‌డీపీడీ మోహన్ రావ్ మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం, కూరగాయలు సాగు చెయ్యటం ద్వారా ఆర్గానిక్ ఉత్పత్తు లను పెంచి అధిక ధరలను పొందవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా ప్రకృతి వ్యవసాయ గిడ్డంగులు నిర్మాణంలో ఉన్నవని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై ప్రచురించిన కరపత్రాలను పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, ఉద్యయనశాఖ అధికారి మన్నదరావు, జిల్లా శిక్షణ అధికారి సిహెచ్ సుబ్రమణ్యం, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్ట్ ఆ.మోహన్ రావ్, ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రహీమ్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్నప్రభ, వ్యవసాయ అధికారులు సురేష్, శ్రీకాంత్, విహెచ్ఎ బి.దీపిక తర్లువాడ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జనసేన పీఏసీ చైర్మన్ మనోహర్‌తో మాటామంతి



ఆనందపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

వేముల జంక్షన్లో శనివారం జనసేన పిఏసి చైర్మన్‌ను నాదెండ్ల మనోహర్ ఆనందపురం జనసేన నాయకులు కలిశారు పద్మనాభం మండలంలో ప్రమాదవశాత్తు చనిపోయిన జనసేన సైనికుడుకు బీమా పాలసీలో చెక్కు పంపిణీ కార్యక్రమంలో భాగంగా జంక్షన్లో కాసేపు ఆగి నాయకులతో ముచ్చటించారు. అనంతరం పద్మనాభం ప్రయాణమయ్యారు ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల, శాఖరి శ్రీనుబాబు, దుక్క వెంకటరావు, మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, శివకృష్ణ, మీసాల నాగేశ్వరరావు, బాలు, అప్పలరాజు, రాజు, సురేష్, ఆనందపురం జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా పివివి ప్రసాద్ రావు పట్నాయక్



ఆనందపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామ పంచాయితీకి చెందిన పివివి ప్రసాదరావు పట్నాయక్‌ని కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. బిజేపి విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని విశాఖ జిల్లా బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సంద ర్భంగా మేడపాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆనందపురం మండల అధ్యక్షు లుగా, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్‌గా బిజేపి పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలు గుర్తించి కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ, బిజేపి పార్టీలో సేవలందించినందుకు, ఈ అవకాశం కల్పించినందుకు, విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డికి కిసాన్ మోర్చా, రాష్ట్ర అధ్యక్షులు, వంగల శశిభూషణ్ రెడ్డికి, కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్, పాకల పాటి రవిరాజుకి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విశాఖ జిల్లాలో కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో జిల్లా కమిటీలు వేసి,భారతీయ జనతా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా మాజీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు, కలిదండి వసంత వర్మ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్.దానిస్, విశాఖ జిల్లా ఐ.టీ.కన్వీనర్, కొనారి ప్రసాద్, యువ నాయకులు పి.సాయి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు పైడి నాయుడు కుటుంబానికి ఐదు లక్షల చెక్కు అందజేత



పద్మనాభం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, కృష్ణాపురం గ్రామపంచాయతీలో కరెంట్ షాక్ వల్ల చనిపోయిన బొడ్డు పైడి నాడు కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కును శనివారం జనసేన పిఎసి నేత నాదెండ్ల మనోహర్ అందజేశారు. కృష్ణాపురం పంచాయితీలో సుమారు 7 నెలల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన బొడ్డు పైడినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మృతుడు పైడినాయుడు జనసేన సభ్యత్వం తీసుకోవడం వల్ల అతనికి ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం వచ్చిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజల మధ్యలో ప్రజా సేవలో ఎప్పుడూ ఉంటుందని అన్నారు రూ.5లక్షలు చెక్కు కాకుండా మరణించిన తరువాత స్థానిక జనసేన అభిమానులు కార్యకర్తలు ఆర్థిక రూపేనా సుమారు రూ.75 వేలు పైడినాయుడు కుటుంబానికి అందజేశారని గుర్తు చేశారు. దేశంలో దేశంలో ఏ పార్టీ ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆ ఘనత జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్ నియోజకవర్గంలో ఉన్న జనసేన అభిమానులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు పద్మనాభం మండలం జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

## 46 మంది విద్యార్థులు హాజరు కాలేదు



భీమునిపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

నవోదయ విద్యాలయంలో ప్రవేశ పరీక్ష శనివారం భీమిలిలో ప్రశాంతంగా జరిగింది. భీమిలి ఏపీఆర్ఎస్ సెంటర్, సెంటాన్స్ ఆన్స్ స్కూల్‌లో పరీక్షలు జరిగాయి. ఏపీఆర్ఎస్‌లో 120 మందికి 102 మంది, సెంటాన్స్ ఆన్స్ లో 240 మందికి 212 మంది హాజరైనారు. భీమిలి మండల విద్యాధికారి అమృత బాలమణి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పద్మనాభ ఎంపీపీ కె రాంబాబుకు సన్మానం



పద్మనాభం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ ఎంపీపీ కే రాంబాబును మండల సర్వసభ్య సమావేశంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులలో భాగంగా రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేయడం ఆయుర్వేదిక ఆసుపత్రిని నిర్మించడం, మండల విద్యా శాఖ కార్యాలయం అధునూతనికరణ శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ఆధునికరించడం అనంతని కళ్యాణంతో పాటు తెప్పోత్సవం జరుగుటలోనూ ప్రధాన భూమిక పోషించుటలో కృషి చేసిన ఎంపీపీ రాంబాబును అభినందిస్తూ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

చోడవరం మండలంలో శనివారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతో కలిసి ఆమె గోవాడ గ్రామంలో ఎంపీ నిధుల నుంచి పది లక్షల రూపాయలతో నిర్మించిన తాపీ మేస్త్రి సంఘ భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓంశాంతి నిర్వాహకులు కోరిక మేరకు వారి భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీ చెప్పారు. తొలిత చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని అక్కడ 10 లక్షల రూపాయలతో నిర్మించిన రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.విష్ణుమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, ఎంపీపీ గాడి కాసులమ్మ, మండల అధ్యక్షుడు బైనా ఈశ్వరరావు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : భీమిలి ఎమ్మెల్యే అవంతి



పద్మనాభం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో మండల ప్రాంగణంలో ఉన్న మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ కే.రాంబాబు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు హాజరై మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అలసత్వం వహించకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సర్వసభ్య సమావేశంలో చెప్పారు. అభివృద్ధి పనులపై సమీక్ష జరిపి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు ఆయా శాఖల అధికారులను గత సర్వసభ్య సమావేశంలో మాట్లాడిన పనుల గురించి పురోగతి గురించి మాట్లాడి ఆ పనులు ఎంత మేర పూర్తయ్యాయో ఇంకా ఎంత మేరా అవ్వాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు వారి పరిధిలో ఉన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో తెలియపరిచారు. క్రిందిటి సర్వసభ్య సమావేశంలో పెంట నుంచి కొవ్వాడకు వెళ్లే రోడ్డు మరమ్మత్తుల కోసం సుమారు 50 లక్షలు అంచనాతో రూపొందించిన పనులు ఇప్పటివరకు పురోగతి సాధించలేదని ఆర్ అండ్ బి అధికారులను ఎంపీపీ ఎందుకు పనులు పూర్తవలేదని అడిగారు వైద్య శాఖలో ఆయుష్ శాఖ వారు ప్రతివారం ఒక సచివాలయంలో క్యాంపు నిర్వహించాలని దానివల్ల ఆయుర్వేద మందులు గురించి వైద్యం గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు విద్యుత్ శాఖ సంబంధించి మండలంలో అదనంగా రెండు విద్యుత్ స్టేషన్లను నిర్మిస్తున్నామని అదనంగా కోరాడలో మూడోది నిర్మానించడానికి ప్రాతిపదికలు జరుగుతున్నాయని విద్యుత్ శాఖ ఏఈ అన్నారు. తర్వాత మండలంలో అన్ని పంచాయతీల్లో వేసవిలో ఎటువంటి నీటి ఇబ్బందులు లేకుండా తాగునీటి బోర్లను మరమ్మతు చేయాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు వివిధ శాఖల పనితీరు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో 16 సచివాలయాలు గాను పది సచివాలయాలు పూర్తయ్యాయని మిగతా ఆరు సచివాలయాలు జూన్ 1వ తేదీకి పూర్తి చేయాలని సంబంధిత శాఖ ఇంజనీర్‌కు ఆదేశాలు ఇచ్చారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణంలో మూడుఇంట ఒక వంతు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయని లబ్ధిదారులకు మేము ఎంత అవగాహన కల్పించినప్పటికీ నిర్మాణంలో వేగం తగ్గిందని ప్రజాప్రతినిధులు కలగ చేసుకుని ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని అన్నారు రెవెన్యూ సంబంధించి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ల్యాండ్ పులింగ్ గురించి తహశీల్ధార్ను అడగగా ల్యాండ్ పులింగ్లో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని తొందర్లోనే ఒక కొలిక్కి తీసుకొని వస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వైఎస్సార్సీపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మహేష్, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీడీవో పద్మనాభం తహశీల్దార్ తదితర శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు.

# కట్నం వేధింపు కేసులో వివాహిత ఆత్మహత్య



చోడవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

చోడవరం లక్ష్మీదేవి పేట చెందిన ఒక వివాహిత కట్నం వేధింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. సంబంధించి చోడవరం సిఐ బి శ్రీనివాసరావు శనివారం అందించిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా కేకోటపాడు మండలం గుండుపాలెం గ్రామానికి చెందిన జామి వెంకనాయుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతని కుమార్తె అమ్మాజీ చోడవరం లక్ష్మీదేవి పేట చెందిన దొంకా గోవిందుతో 2022 మే 21న వివాహం జరిగింది. అయితే వివాహ సమయంలో కట్నకానుకలు ఇవ్వకపోవడంతో అమ్మాజీని అత్తింటి వారు అదేపనిగా వేధిస్తుండేవారు. దీంతో వేధింపులు తాళలేక అమ్మాజీ శనివారం ఉదయం తన స్వగృహం లోనే ఉరివేసుకొని మృతి చెందినట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్తింటివారైనా అత్త, తోటి కోడలు, ఆడపడుచు భర్త తదితరుల వేధింపులే తన కుమార్తె మృతి కారణమని ఫిర్యాదుల పేర్కొన్నారన్నారు. ఈ మేరకు ప్రాథమిక దర్యాప్తు అనంతరం తహశీల్దార్ తిరుమలరావు, అనకాపల్లి డిఎస్పి బి.సుబ్బరాజు సమక్షంలో శవ పంచినామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి తరలించినట్టు సీఏ చెప్పారు.

# కాగితలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలో కాగిత ఎంపిటిసి సిగ్మెంట్ పరిధిలో ఉన్న కాగిత గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ శనివారం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నక్కపల్లి మండల కాపు సంక్షేమ సేన జనరల్ సెక్రెటరీ పైల వెంకటరమణ, నక్కపల్లి మండలం కాపు సంక్షేమ సేన రైతు విభాగం అధ్యక్షుడు వెదుళ్ళ ప్రసాద్, కాగిత గ్రామ స్కూల్ చైర్మన్ దేవరపు ఉమామహేశ్వరరావు, దేవరపు గణేష్, కాగిత గ్రామం జనసైనికులు పాల్గొని మండే ఎండలో ఉపాధి కూలి పని చేస్తున్న ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి వేతనం కూలీలకు అందుతుందో లేదో అని అడిగి తెలుసుకున్నారు. పనికి తగ్గ వేతనం అందే విధంగా చూసుకోవాలని, తాగునీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, నీడ కొరకు టెంటు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితు ల్లో చికిత్స కొరకు ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ విలేజ్ అసిస్టెంట్‌కి ఎంపిటిసీ ఆకేటి గోవిందరావు తెలియపరిచారు.

# ఏకపక్ష నిర్ణయాలతో క్రీడాకారులు నలిగిపోతున్నారు

## ఎంపీ ఎదుట మొరపెట్టుకున్న హాకీ క్రీడాకారులు



నక్కపల్లి, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

బలిరెడ్డి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న నక్కపల్లి హాకీ క్రీడాకారులకు పలుచోట్లాడేందుకు అవకాశాలు దక్కడం లేదని, రాష్ట్ర హాకీ నాయకత్వం ఏకపక్షం వివరిస్తుందని నక్కపల్లి హాకీ క్రీడాకారులు ఎంపీ డా.సత్యవతి ఎదుట మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి హాకీ క్రీడాకారులు అభివృద్ధి కొరకు జిల్లా అసోసియేషన్ ఏక పక్ష నిర్ణయాలు లేకుండా సమస్య పరిష్కారం చూపాలని ఈ మధ్య కిరకారులకు నష్టం జరిగిన సంఘటన నను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావులకు కార్యదర్శి కొల్నాటి తాతాజీ వినతి పత్రం అందజేశారు. ఆయనతోపాటు హాకీ సభ్యులు తుమ్మ కల్పన, కర్రీ పద్మ, యెల్లేటి సత్య నారాయణ, రామచంద్ర రావు, ముద్దా శ్రీనువాసరావు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొరుప్రోలులో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



ఎస్.రాయవరం, ఏప్రిల్29, ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఆకస్మిక పర్యటన చేపట్టారు. శనివారం ఉదయం కొరుప్రోలు గ్రామంలో జగనన్న కాలనీలో మొదట పర్యటించిన ఆయన కాలనీలో మౌళిక వసతుల కల్పనపై ఆరా తీశారు. త్రాగునీరు, విద్యుత్ సౌఖర్యం, రోడ్లు వంటి వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను, మరుగుదొడ్లను, వంటగదిని పరిశీలించారు. గ్రామంలోని ఆయుర్వేద వెల్ నెస్ సెంటర్‌ను, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంను పరిశీలించి తగు సూచనలు చేశారు.గ్రామ నడి బొడ్డున ఉన్న ఊర చెరువు అభివృద్ధిని పరిశీలించిన ఆయన చెరువు నలువైపులా రాతికట్టు నిర్మించి, మొక్కలు పాతించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతనంగా నిర్మించిన సచివాలయం భవనంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు, ఎంపిడివో శ్రీరామచంద్రమూర్తి, ఇన్‌ఛార్జ్ తహశీల్ధారు శ్యామ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొరపాటి గోపాలం, పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమార్తె జడ్పీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు ఈర్ల అనురాధ ను నక్కపల్లి వచ్చిన సందర్భంగా కలసిన నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన ఉన్నదృశ్యం..... (విశాఖపట్నం ప్రభాతవార్త)

30-04Pg6exHMNWJQE :Layout 1 4/30/23 2:25 AM Page 1



# భారీ గాలులకు విరిగిపడిన ధ్వజస్తంభం



**గండేపల్లి (ఆలమూరు), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం అకస్మాత్తుగా వచ్చిన భారీ గాలులకు రామాల యంలో గల ధ్వజస్తంభం విరిగి పడిన సంఘటన అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో జరిగింది. చిలకలపాడు కాలనీలో యూపీ పాఠశాల వద్ద గల పూర్వపు రామాల యంలో భక్తులు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం విరిగి పైన గల మేకలములు శనివారం సాయంత్రం వీచిన భారీ గాలులకు భారీ శబ్దాలతో ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గుర య్యారు. రామాలయంలో పాత ధ్వజ స్థంభం స్థానంలో 10 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ధ్వజస్థంభం పైభాగం విరిగిపోవడంతో ఎటువంటి అరిష్టం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.

# వారాంతంలో లడ్డూకౌంటర్లు వెలవెల



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు ముందు....వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్త రుగా ఉన్నారు. టిటిడి ఊహించని రీతిలో భక్తులు శనివారం తిరుమలకు పెద్దగా చేరుకోలేదు. వారాంతం కావడం...వరుసగా సోమవారం వరకు సెలవులు వచ్చినా ఏడుకొండలవాడి దర్శనా నికి భక్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. శనివారం ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనానికి డైరెక్టులైన్‌లో అను మతించారు. ఉదయం 10గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు ప్రారంభ సమయంలోపే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఎలాంటి టోకెన్లు లేని భక్తులు 3 కంపార్టుమెంట్లలో ఉన్నా వారిని క్యూలైన్లలో నేరుగా ఆలయంలోనికి అనుమతించారు. మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు తిరుమలలో పెద్దగా లేదు. సామాన్యభక్తులకు గదులు కూడా సులభంగా కేటాయించారు. శనివారం ఉదయం నుంచి సర్వదర్శనం టైమ్‌స్లాట్, 300 రూపాయలు టిక్కెట్లు కలిగిన భక్తులను నేరుగా వైకుంఠమ్ 1 నుంచి ఆలయంలోనికి అను మతించడంతో రెండుగంటల్లోనే వెంకన్న దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చారు. ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూప్రసాదాల కోసం వచ్చిన వారికి వచ్చినట్లే అడిగనన్ని లడ్డూలు ఇచ్చారు. సాధారణంగా వారాంతం శనివారం భక్తుల రద్దీతో లడ్డూకౌంటర్లు కిటకిటలాడేవి. అయితే శనివారం మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు అడపాదడపా వందమందివరకు కౌంటర్లవద్దకు చేరుకుని లడ్డూలు అందుకున్నారు. ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు లడూ కౌంటర్లు వెలవెలపోయాయి. శనివారం సాయంత్రం వరకు 42వేలమంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనం చేయించారు.

# గజవాహనంపై పరిణయమండపానికి శ్రీనివాసుడు: పల్లకీపై అమ్మవార్లు



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి::** అలనాటి నారాయణవనంలో సాక్షాత్తు ఆకాశరాజు కుమార్తె పద్మా వతిదేవిని వివాహమాడిన శుభముహూర్తం, శుభ ఘడియలను కలియుగంలో నేటికీ ఆచ రిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం మూడురోజులు పద్మావతి పరిణయో త్సవాలు ఆనవాయితీగా జరిపిస్తున్నారు. ఈ పరిణయోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం తొలిరోజు ఏడుకొండలవాడు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరువలోని నారా యణగిరి ఉద్యానవనంలోని అందంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికకు మంగళవాయి ద్యాల మధ్య,పచ్చని తోరణాలతో వేంచేశారు. ఇక్కడ గజవాహనంపై స్వామివారిని, పల్లకీలో అమ్మవార్లను కొలువుదీర్చి వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు ముందుగా స్వామి అమ్మవార్ల తరపున పూలబంతులు విసిరేయడం, దండలు మార్చుకోవడం జరిగింది. ఓ వైపు అధికారులు మరోవైపు అర్చకులు ఈ తంతును జరిపించారు. అనంతరం ప్రత్యేక నివేదన సమర్పించి తిరిగి ఉత్సవ మూర్తులను ఆలయంకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీ కొట్టిన హార్టికల్చర్ వర్సిటీ విసి కారు

## విసి సతీమణి ఉషశ్రీ జానకిరామ్ దుర్మరణం

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విసి జానకిరామ్, డ్రైవర్



**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రయా ణిస్తున్న కారు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద శనివారం ప్రమాదానికి గుర యింది. అనంతరాజుపేట నుంచి తాడేపల్లిగూడెం వస్తుం డగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమయంలో కారులో వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్, ఆయన భార్య ఉషశ్రీ, కారు డ్రైవర్ శ్రీను ప్రసాద్ ఉన్నారు. చేబ్రోలు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైస్ చాన్సలర్ భార్య ఉషశ్రీ జానకిరామ్ ను ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. వైస్ చాన్సలర్ జానకిరామ్ ప్రస్తుతం తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శ్రీను ప్రసాద్ ను మెరుగైన చికిత్సకోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వైస్ ఛాన్సలర్ జానకిరామ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, వైకాపా నాయకులు కొట్టు విశాల్ పరామర్శించారు. ప్రమాదం వివ రాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. వైస్‌ఛాన్సలర్ సతీమణి ఉషశ్రీ జానకిరామ్ మరణ వార్త ఉద్యాన విశ్వవిద్యాలయంలో విషాదం నింపింది.వర్శిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలంటూ రైతులు రాస్తారోకో



నందమూరు గ్రామం వద్ద ధాన్యం బస్తాలతో రాస్తారోకో చేస్తున్న రైతులు

**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులను సత్వరమే పరిష్క రించాలని కోరుతూ రైతులు శనివారం నిరసనకు దిగారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామం వద్ద రహదారిపై రాస్తారోకో చేసారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆ తర్వాత మిల్లులు వద్ద ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. నూక అయిపోతుందంటూ మిల్లర్లు ధాన్యం బస్తాలు దించుకోకుండా రోజులు తరబడి ట్రాక్టర్లు, లారీలను మిల్లులు వద్ద ఆపేస్తున్నారని, దీనివలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. మిల్లర్లు కటింగ్ పెడుతూ దానికి డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని మిల్లులువద్ద ఎదురవుతున్న ఇబ్బం దులను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో రైతులకు మద్దతుగా తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రామ్‌ప్రసాద్‌చౌదరి, శనగన రాంబాబు, అరసాల ప్రసాద్, గారుసుపూడి సర్వేశ్వరరావు, దానయ్య, ఆరుగొలను బాలయ్య, నిడదవోలు త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నిమిషాల్లో ముగిసిన హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

## అవినీతిచైర్‌పర్సన్ తప్పుకోవాలన్న అసమ్మతి: ఆధారాలు చూపాలని ఇంద్రజ కౌంటర్



నేలపై కూర్చొని ప్లకార్డులతో వైఎస్సార్సీ కౌన్సిలర్ల నిరసన ,ఆరోపణలు ఖండిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ్ బైఠాయించిన టిడిపి సభ్యులు

**హిందూపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీసత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కౌన్సిల్‌లో అసమ్మతి మరింత ముదిరింది. శనివారం ఉదయం చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం కేవలం రెండు నిమిషాల్లో ముగిం చడంపై కౌన్సిలర్ల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. అజెండాలోని అంశాలపై చర్చ కూడా జరగకుండానే ముగించడం గమనించిన వైసిపి అసమ్మతి కౌన్సిలర్లు శివ కుమార్, అసిఫుల్లా, తదితరులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ దూసుకొచ్చారు. మున్సి పాలిటీలో పలు అంశాలపై చైర్‌పర్సన్ ఇంద్రజ అనుసరిస్తున్న విధానాలు అవినీతికి కారణమ వుతున్నాయని ఆరోపించారు. అజెండాలోని అం శాలే కాకుండా టేబుల్ అజెండా రూపొందించి అందులో పది వివాదాస్పద అంశాలను పెట్టి ఆమో దింపచేసుకోవాలని చైర్‌ప ర్సన్ ప్రయత్నిస్తున్నారని వారు మండిపడ్డారు. దీంతో ఒకే పార్టీకి చెందిన కౌన్సిలర్ల మధ్య రచ్చ ప్రారంభమైంది. తన సీటు నుండి చైర్‌పర్సన్ వెళ్లిపోవడంతో కౌన్సిల్‌హాల్‌లో అసమ్మతి వర్గానికి చెందిన 14 మంది వైసిపి కౌన్సిలర్లు ప్లకార్డులు చేతబూని నేలపై కూర్చుని నిరసనకు దిగారు. చెత్తపాలన చైర్‌పర్సన్ డౌన్ డౌన్ అంటూ నినా దాలు చేశారు. అనంతరం అసమ్మతి కౌన్సిలర్ శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ పరిగి బస్టాం డ్‌లో మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారులు, పూల వ్యాపారులకు దుకాణాలు కేటాయించేందుకు లక్షలాది రూపాయల అవినీతికి చైర్‌పర్సన్ పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసినా ఎందుకు ప్రారం భించలేదని ప్రశ్నించారు. సంబంధిత కాంట్రాక్టర్ పర్సేంటేజీలు ఇవ్వలేదని అందుకే అది పెం డింగ్‌లో పడిందన్నారు. రైల్వేరోడ్డు విస్తరిస్తామని చెప్పిన చైర్‌పర్సన్ తన పదవీకాలం ముగిసేలోపు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటీలో చెత్తపాలన సాగుతోందని చేతకాకపోతే ఆ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని సలహా ఇచ్చారు. అసమ్మతి సభ్యులు ఆరోపణలపై ఇంద్రజ తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడి వుంటే ఆధారాలు వుంటే చూపాలని సవాల్ విసిరారు. మార్కెట్ వ్యాపా రులు, ప్రజలకు మంచి జరగాలన్నదే తమ ప్రయత్నమన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టంట్‌లో సంబంధిత కాంట్రాక్టర్‌ను తాను పర్సేంటేజీలు అడగలేదని ఆర్‌అండ్‌బి శాఖ వారు రోడ్డు కటింగ్‌కు 15 లక్షలు కట్టాలని చెప్పడంతో ఆ డబ్బు చెల్లిం పులో జాప్యమవుతోందన్నారు. రైల్వేరోడ్డు విస్తరణ 70 శాతం పూర్తయిందని సకాలంలో పూర్తి చేస్తామన్నారు. మరోవైపు తెలుగుదేశంపార్టీకి చెందిన కౌన్సిలర్లు డిఇ రమేష్, సతీష్, రాఘవేంద్ర, తదితరులు చైర్‌పర్సన్ పోడియం వద్ద కూరి ్చన ఆందోళనకు దిగారు. పట్టణ ప్రజల సమస్యలు చర్చించకుండా రెండు నిమిషాల్లో కౌన్సిల్ సమావేశం ఎలాముగిస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 మంది వైసిపి కౌన్సిలర్లను జనం గెలిపిస్తే మీరు డ్రామాలు ఆడుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో మంచినీటి పథకం హిందూపురంకు రావడం వల్ల నేడు ప్రజలకు నీటి సమస్య లేదన్నారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతంలోని పోచనపల్లి వద్ద పెన్నానది బ్రిడ్జి రెండేళ్ల క్రితం వరదకు కొట్టుకపోయిందన్నారు. తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేయడం వల్ల ఇటీవల రెండు లారీలు ఆ బ్రిడ్జి వద్ద బోల్తాపడ్డాయని స్కూల్ బస్సులు నిత్యం ఆ మార్గంలో వెళుతుంటాయని బస్సులకు ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్ ్తం చేశారు. ఎంఎల్‌సి ఇక్బాల్ ఇప్పటికైనా స్పందించి అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తెప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. గతంలో కళాశాలల వద్ద ఈవ్‌టీజింగ్‌లు జరగకుండా పోలీసులు పర్యవేక్షణ చేసేవారని ఇప్పుడు అసలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు తమ విధులను ఎందుకు నిర్వర్తించడం లేదని వారు ప్రశ్నించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గడప గడపకు సంక్షేమ పథకాలే : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందు తున్నాయని, పార్టీలు, కుల, వర్గ, మత రహితంగా పథకాలను అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని వ్యవసాయా మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను ప్రసంగించారు. అవినీతికి తావులేకుండా పరిపాలన జరుగుతుందని, అనేక రకాల సంస్కరణలను సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యిందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలపట్ల సంతోషంగా ఉన్నారని, రైతులు కూడా సంతృప్తి చెందుతున్నారని, పంట నష్టాలు వాటిల్లితే ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. జగన్మోహనరెడ్డి మాకు మేలుచేశారు కాబట్టి ఆయన రుణం తీర్చుకుంటామంటూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు ఎంతో సత్వర ప్రయోజనం కలు



జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

గుతుందన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాల యాలు పనిచేస్తున్నాయని, సన్నకారు-చిన్నకారు రైతుల అవసరాలు కూడా గుర్తించి ప్రభుత్వం తద నుగుణంగా వారి సమస్యలు పరిష్కరిస్తోందన్నారు. చంద్రబాబు సచివాలయ వ్యవస్థ బాగాలేదు అది తుగ్లక్ పరిపాలన అంటుంటే ఆయన కుమారుడు లోకేష్ తాము అధికారంలోకి వస్తే సచివాల యాలను కొనసాగిస్తామంటూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. కాగా సమావేశంలో యార్డు చైర్మన్ ముత్తినేని విజ యశేఖర్, మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర రావు, పలువురు యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

**మా నమ్మకం నువ్వే జగన్ బైక్ ర్యాలీ:** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం కావటంపై హర్షం వ్యక్తంచేస్తూ పార్టీ నాయకులు కాకర్యకర్తలు జగ్గయ్యపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. జగన్మోహనరెడ్డికే మా మద్దతు అంటూ నినాదాలు చేశారు.

# ఎటిఎంలో అగ్నిప్రమాదం

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని వేదాయపాళెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్న సమయంలో స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఏటిఎం గదిలో దట్టమైన పొగలతో కూడిన మంటలు రావడంతో దుకాణదారులు బెంబేలెత్తి బ్యాంక్ అధికారులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది క్షణాలవ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు పక్క దుకాణాలకు వ్యాప్తిచెందకుండా సహాయక చర్యలు చేపట్టారు.



స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా సిబ్బంది మాత్రం అక్కడికి చేరుకోకపోవడంతో ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఒకే మిషన్‌లో వుండే గదిలో గతంలోకూడ ఇలాంటి ఘటనే చోటుచేసుకోవడంతో పలుఅనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సాధారణంగా ప్రతి బ్యాంక్ కూడా ఏటీఎం మిషన్లువుండే గదిలో ఎటువంటి ప్రమాదంజరిగిన వెంటనే దగ్గర్లో ఉన్నటువంటి ఆ బ్యాంక్ సంబందిత బ్రాంచ్‌కి అలారం మోగేల ఏర్పాట్లు చేస్తుంటారు. కాని ఈరోజు జరిగిన సంఘటనలో ఇలాంటి చర్యలు ఎందుకుచేపట్టలేదనే ప్రశ్నలు ప్రజలకు తలెత్తు తుంది. అసలు ప్రమాద సమయంలో ఆ మిషన్‌లో ఎంత నగదు ఉందనేది కూడా స్పష్టంచేయలేక పోతున్నారంటే సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం. పోలీసులు పూర్తి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బాబు మాటలు నమ్మి బోల్తాపడకండి

## పీలేరులో మళ్లీ వైసీపీ విజయకేతనం ఎగురవేయాలి

## పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి పెద్దిరెడ్డి భరోసా



శనివారం పీలేరుఓ కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పెద్ది రెడ్డి

**పీలేరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు మాటలు నమ్మి ప్రజలు ఎవరు బోల్తాపడకండని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచ ంద్రారెడ్డి అన్నారు. శనివారం పీలేరు మండలంలో మంత్రి విస్తతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామా ల్లో శుద్ధ నీటి ప్లాంట్లను ప్రారంభించారు. అనంతరం స్థానిక కడప రోడ్డులోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పీలేరు, కేవి.పల్లె మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలోనూ మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు వస్తే జాబు వస్తుందని, డ్వాక్రారుణాలతో పాటు రైతుల అనేక రకాల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాన ఆమాటలు తుంగలో తొక్కారని చెప్పారు. అవసరానికి ఓ మాట చెప్పి ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోను విఫలమైయ్యారని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాము ఎన్నికమ ముందు చెప్పిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.44 శాతం నెరవేర్చామన్నారు. ఈఘనత దేశంలో ఏరాష్ట్ర సీఎంకు లేదన్నారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా పీలేరు మండలంలో శుద్ధ నీటి ప్లాంట్ల ఏర్పాటు జరిగిందని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించలన్నదే తమ లక్ష్యం అన్నారు. రూ.2400కోట్లతో వైఎస్సార్ జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి వెనుకబడిన నియోజకవర్గాలైన పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె, రాయచోటికి తాగు, సాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. సదుం మండలంలోని ఆవులపల్లె రిజర్వాయర్ నుంచి రూ.672కోట్లు వ్యయంతో సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల, పీలేరు మండలాలలకు తాగునీరు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఎం సహాయ నిధి నుంచి చంద్రయ్య అనే వ్యక్తికి రూ.4 లక్షలు, వెంకటలక్ష్మమ్మకు రూ.2.25లక్షల చెక్కులనులబ్దిదారులకు అంద జేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, సర్పంచి డాక్టర్‌హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ రఫీ, నియోజకవర్గ పరిశీలకు సహదేవరెడ్డి, అన్నమయ్య జిల్లా మహిళా కన్వీనర్ మహిత ఆనంద్, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు, కేవి.పల్లె మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా, డివిజన్ మండల స్థాయి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ప్లెక్సీల కలకలం

**అనంతపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ప్రధాన వీధుల్లో పలుచోట్ల శనివారం వేసవి ప్లెక్సీలు చర్చనీయాంశంగా మారింది. డీజిల్ దొంగ ఎవరని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఫోటోలు వేసి ఏర్పాటు చేసిన ప్లెక్సీలు తాడిపత్రి పట్టణ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. తాడిపత్రి పట్టణంలో ప్రధాన కూడలిలో అధికార వైసీపీ పార్టీ నాయకులు ప్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా తాడిపత్రి మున్సిపాలిటీలో అక్రమంగా డీజిల్ మాఫియా జరుగుతుందని మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్లెక్సీలు చూసి చూసి నగర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ ప్లెక్సీలో పేర్కొన్న వివరాలు పరిశీలిస్తే జేసి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2014-19 వరకు డీజిల్ కొరకు చేసిన ఖర్చు 5.47 కోట్లు ఉండేది. అప్పట్లో లక్షల లీటర్లు సుమారు 70 రూపాయలు ఉండేది. 2014-2019 వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో 8,39,931 లీటర్ల డివిజన్‌లో వినియోగించారు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత వేల





లీటర్లు, డీజిల్ రేటు సుమారు 90 రూపాయలు ఉంది. 2019 నుంచి నేటి వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో వినియోగించిన డీజిల్ 3,68,671 లీటర్లు వినియోగించారు. డీజిల్ కొరకు ఖర్చు చేసిన సొమ్ము 3.27 కోట్లు, ఎవరి పాలనలో ఎంత ఖర్చు చేశారో తాడిపత్రి ప్రజలే తెలుసుకోవాలని బ్యానర్లు ఏర్పాటు చేశారు. డీజిల్ దొంగ ఎవరు అనేది తాడిపత్రి ప్రజలే తెలుసుకో వాల్సి ప్లెక్సీలలో పేర్కొన్నారు. ఈ ప్లెక్సీలపై తాడిపత్రిమాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# సూర్యలంక ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారు చేస్తాం: మంత్రి రోజా

**బాపట్ల.ఏప్రిల్29.ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయా రుచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రా ష్ట్ర పర్యాట,సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.బాపట్ల మడలం అడవి పల్లెపా లెంలో నిర్మించిన రిసార్ట్స్‌ను మంత్రి ఆర్‌కె రోజా శనివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ బాపట్ల పూర్యలంక ప్రాంతంలో టూరిజం ప్రదేశంగా విస్తరించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. సూర్యలకం ప్రాంతంలో ఉన్న 25 ఏకరాల అటవీశాఖ భూముల్లో రిసార్ట్స్ నిర్మించడానికి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

భూములను పరిశీలించడం జరిగిందన్నారు. దీనికి సంబం దించిన డిపిఆర్ ప్రభుత్వానికి పంపించామన్నారు. సూర్యలంక హరిత రిస్సార్ట్స్‌లో మరో 4 అదనపు సూట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు.బాపట్ల శాసన సభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో బాపట్ల,చీరాల పట్టణాలు జంట నగరాలుగా రాబోయే రోజుల్లో తయారు అవుతా యన్నారు. బాపట్ల నుంచి అడవి పల్లెపాలెం మీదుగా జాతీయ రహదారి 216 వరకు 4లైన్‌ల రహదారిగా రూ.135 కోట్ల రూపాయలతో నిర్మిం చడానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్మలెంట్ సభ్యులు నందిగం సురేష్,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి,చీరాల వైసిపి ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్‌బాబు,బాపట్ల జిల్లాజాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్,ఆర్‌డివో జి.రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు పాలించే అర్హత లేదు

## జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

**నెల్లూరు, ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పేర్కొన్నారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని 7వ డివిజన్ నవాబుపేటలో పార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుగుతున్న జనంకోసం జనసేన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన నాల్లుగేళ్ల కాలంలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తెలియని పరిస్థితి రాష్ట్రంలో దాపురిందించని దుయ్యబట్టారు. ప్రజలను పాలించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలవారు, కాంట్రాక్టర్స్, ఉద్యోగులు,ఉపాధ్యాయులు , ఇలా అన్నీ వర్గాల వారు జగన్ చేతకాని పాలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాట తప్పం, మడమ తిప్పం అని ప్రగలా ్బలు పలుకు తున్న వైకపా నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ బృతి, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదన్నారు.



మాట్లాడుతున్న అరుణ

ఇష్టా ్టను సారంగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ప్రజా జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతందని తెలిపారు. యువతకు ఉపాది అవకాశాలు లేక వలస వెల్లే పరిస్థిది ఏర్పడిందని, రాష్ట్రం గురించి, ప్రజల భవిష్యత్ గురి ంచి ఆలోచించే వారు రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజా శ్రేయస్సు కోసం విలాసవంతమైన జీవితాన్నివదిలి పార్టీని స్థాపించిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లోముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సుందర్రామిరెడ్డి, ఆలియా తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్రమోడీకి జనసేనాని అభినందన

### “మన్ కీ బాత్” 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు అత్యంత చేరువైన ప్రధాని నరేంద్రమోడీ రేడియో ద్వారా నిర్వహిస్తున్న “మన్‌కీ బాత్” కార్యక్రమం ఈనెల 30 ఆదివారంతో 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటుంది.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్వీటరు ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో “సేవా పరమో ధర్మ” అన్న మాటలు మనసును హత్తుకునే విధంగా ఉంటాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.2014 అక్టోబరు3న ప్రారంభమైన ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం అభినందనీయమన్నారు. ప్రధానితో పాటు కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు.మన్ కీ బాత్ కార్యక్రమం ఇలాగే కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 100 కోట్ల మంది ఈ కార్యక్రమం విన్నారన్నారు. వారందరిలో ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమం మరింత విజయవంతం కావాలన్నారు.

## అవినాష్ అరెస్టుకు అడ్డంకులు తొలగాయి

### పులివెందుల అసెంబ్లీస్థానం టిడిపిదే: ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టుకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని టిడిపి ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసులో సిబిఐ చట్ట ప్రకారం తనపని తానుచేసుకెళుతుందన్నారు. సిఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలోనూ ఎమ్మెల్సీ ఓట్లు టిడిపికే వచ్చాయన్నారు.టిడిపి తదుపరి టార్గెట్ పులివెందుల అసెంబ్లీసీటును కైవశం చేసుకోవడమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్సీ విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

### తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి: ఎస్పీ అన్బురాజన్




**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా, నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు.

## ఫైబర్‌బోట్ల తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### రూ.12 లక్షల వరకు ఆస్తినష్టం

**యానం, (తాళ్లరేవు), ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు బైపాస్ రహదారి సుబ్బరాయుని దిమ్మ సమీపంలోని జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ యూనిట్లో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. గుత్తుల శ్రీనివాస్‌కు చెందిన ఈ తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. మెటీరియల్తో పాటు సుమారు 42కి పైగా చెరువులకు ఉపయోగించే ఫైబర్ బోట్లు అగ్నికి ఆహుతయాయి. స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించి అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక వాహనా లకు సమాచారం అందించారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. కాకినాడ జగన్నాథపురం నుంచి ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఫైబర్ యూనిట్ పై నుంచి హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండటం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు.

# శ్రీకాళహస్తిలో జగనన్న పాలనకు తిరుగులేదు

## ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువనాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి తిరుగులేదని అలాగే ముఖ్యమంత్రి జగనన్న పాలనకు ఎదురులేదని ప్రజలు ప్రభుత్వ పక్షాన ఉన్నారని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శనివారం ఇక్కడ పది రోజుల పాటు పార్టీ ఆదేశాల మేరకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నిర్వహించిన ‘జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వె జగనన్న’ కార్యక్రమాలు ముగింపు సందర్భంగా సంబరాలుమిన్నుముట్టాయి. ఉదయం నుంచి పట్టణంలో పార్టీజెండాలు రెపరెప లాడాయి. వైకాపా కార్యకర్తల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. పది రోజుల పాటు నిర్ణీత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రచారంనిర్వహించారు.జగనన్న పాలనలో అభి వృద్ధికార్యక్రమాలకు సంబంధించిన స్టిక్కర్లను అంటించే కార్యక్రమాలు చేపట్టారు.

**వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు: ర్యాలి:**

శ్రీకాళహస్తిలోని కూడలి ప్రాంతంలో వైయస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలతో అభిషేకించారు. తరువాత పూలమాలలతో ముస్తాబు చేసారు.ఈ కార్యక్రమాలు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శాసనసభ్యుని చొరవతో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రెండేళ్ల పాటు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఆకర్షణీయంగా నిర్వహించామన్నారు. అంతేకాక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక నియోజకవర్గంలో జగనన్నచొరవతో ఆర్థికాభివృద్ధిలోభాగంగా ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. నాడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ప్రజారంజకంగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించారని నేడు ఎపిని శ్రీకృష్ణదేవరాయల్లా జగనన్న పరిపాలిస్తున్నారని వివరించారు.

**మోటార్‌సైకిల్ ర్యాలి:**

శనివారం వైకాపాసారధ్యంలో భారీఎత్తున వైఎస్సార్సీ ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు మోటార్‌సైకిల్ ర్యాలిని నిర్వహించారు. వైయస్ఆర్ సర్కిల్ నుంచి సినిమావీధి, నగరి వీధి,బజారు వీధి,తేరువీధి,రామసేత వంతెనల మీదుగా పార్టీకార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ కార్యలయంలో సంబరాలు జరుపుకున్నారు.

## అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

### శివయ్య దర్శనానికి నిరీక్షణ, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు.రాహుకేతు దోషనివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది.శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణపూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూ లైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహా రూపంలో వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వ రునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

## కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా

### ప్రకాశం జిల్లాలో రాజకీయ ప్రకంపనలు



**ఒంగోలు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమీప బంధువు, మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బాలినేని రాజీనామా వ్యవహారం పెద్ద సంచలనం అయ్యింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో బాలినేని రాజీనామా వ్యవహారం అన్ని వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధానంగా ప్రకాశం, బాపట్ల,నెల్లూరు జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పదవి నుండి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమించడంతో, అదే విధంగా మంత్రి వర్గ విస్తరణలో బాలినేనికి మంత్రి పదవి దక్కకపోవడం, ఇటీవల సిఎం జగన్ మార్కాపురం వచ్చిన సందర్భంగా ప్రొటోకాల్ లేదని అవమానించడంతో బాలినేని కలతతో రాజీనామా చేశారా అనే చర్చ ఆయన అనుచరుల నుండివినిపిస్తుంది. ప్రధానంగా జిల్లా పార్టీ పరంగా బాలినేని శాసించారు. కాని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల నుండి వేరే జిల్లాల కోఆర్డినేటర్‌గా నియమించడంతో జిల్లాలో పార్టీపరంగా ప్రాధాన్యత కోల్పోయారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

తన జిల్లా కాదని వేరే జిల్లాలకు కోఆర్డి నేటర్‌గా నియమించడం బాలినేనికి జరిగిన అవమా నమే అన్న చర్చ పార్టీ శ్రేణుల నుండి వినిపిస్తుంది. 2019 సంవత్సరంలో జిల్లా నుండి బాలినేని శ్రీనివాసరెడ్డికి, వైపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌కు సిఎం మంత్రిపదవులు కట్టబెట్టారు. అయితే విస్తరణలో బాలినేనిని తప్పించి ఆదిమూలపు సురేష్‌కు తిరిగి మంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ సమయంలో కూడా తీవ్ర అసంతృప్తిని బాలినేని వ్యక్తంచేశారు.

అదే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం వచ్చిన సందర్భంగా బాలినేనికి అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంతో రాజకీయంగా పెనుదుమారం రేపింది. ప్రొటోకాల్ విషయాన్ని అవమానకరంగా భావించిన బాలినేని మార్కాపురం నుండి ఒంగోలుకు వస్తున్న సమయంలో స్వరంగా ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని బాలినేనిని సభకు రప్పించడం జరిగింది. దీంతో బాలినేని అలకపాన్పు వీడారన్న సమయంలో తిరిగి పార్టీ పదవికి రాజీనామాచేస్తూ బాంబుపేల్చారు. ఇదిలా ఉండగా రానున్న ఎన్నికల్లో తన కుమారుడు ప్రణీత్‌రెడ్డిని పోటీ చేయించాలన్నా ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి గత సంవత్సరం నుండి నియోజకరవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూవచ్చారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకం కావడంతో కుమారుడి స్థానంలో మీరే పోటీ చేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి రాజకీయాలకు కొంత దూరంగా ఉండటం జరుగుతుంది. ఇలా ఉండగా బాలినేని వియ్యంకుడు భాస్కరరెడ్డితోపాటు బాలినేనిపై కూడా ఆరోపణలు రావడంతో తీవ్రంగా స్పందిస్తూ తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదంటూ ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం ఇవ్వడం జరిగింది. సౌమ్యుడిగా అందరిని కలుపుకుని పోయే స్వభావం ఉన్న బాలినేని ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆయన అనుచరుల్లోనూ, పార్టీపెద్దలల్లో చర్చసాగుతుంది.

## జనసేన సానుభూతిపరులపై దాడులు సరికాదు

### పార్టీ పొలిటికల్ అఫైర్స్‌కమిటీ ఛైర్మన్ మనోహర్



దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం పరావర్శిస్తున్న నాదెండ్ల మనోహార్

**విజయనగరం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) :** పబ్లిసిటీ పిచ్చితో.. సమాజంలో చీలిక తెచ్చే విధంగా వైఎస్సార్సీ శ్రేణులను రెచ్చగొట్టి గ్రామాలలో కొట్టుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. వైఎస్సార్సీ స్టిక్కర్లను తమ ఇళ్లకు అంటించొద్దన్న తమ పార్టీ సానుభూతిపరులపై ముఖ్యమంత్రి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం విజయ నగరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామంలో గత శనివారం గడపగడపకు కార్యక్రమం కోసం వచ్చిన వాలంటీర్లు, వైఎస్సార్సీ ఎంపిపీ, ఇతర నాయకులు తమ పార్టీ సానుభూతిపరులపై దాడులు చేశారని ఆరోపించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి 40 మంది రౌడీలను తీసుకువచ్చి బ్యాట్లు, కర్రలతో దాడులు చేయించారని మనోహర్ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాల కోసం వైఎస్సార్సీ నాయకులు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వైఎస్సార్సీ స్టిక్కర్లను అంటించొద్దన్నందుకు జనసేన శ్రేణులపై దాడి చేశారన్నారు. ఈ దాడిలో 12 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వాళ్లంతా జనసేన పార్టీ సానుభూతి పరులేనన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి జనసేన పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై ఒక విధంగా, దాడికి గురైనవారిపై మరోకవిధంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ మొత్తం ఘటనపై జిల్లా ఎస్పీకి మరోకసారి ఫిర్యాదు చేస్తామన్నారు. దెబ్బలు తిన్నవారంతా వైఎస్సార్సీ కార్యకర్తలని మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, తన సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు.

బాధితులకు సరైన న్యాయం జరగకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ పై అభిమానం ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పచ్చబొట్లు వేయించుకోవాలని, అంతేకానీ పథకాలు ఆపేస్తామని బెదిరించడం, కాదన్న వారిపై దాడి చేయడం సరికాదన్నారు. జనసేన పార్టీతో సహా ప్రతిపక్షాలంటే జగన్‌కు భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడటం, భయపెట్టడం సరికాదన్నారు. దాడిలో గాయపడిన యువకులపై కేసులు పెట్టడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జిల్లా నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతతో భక్తులకు సేవలందించాలి

### ఆలయంలో వెండివాకిలిదాటాక సాఫీగా దర్శనానికి వెళ్లేలా చూడాలి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు బాధ్యతాయుతంగా భక్తులకు సకల సేవలందించాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి కోరారు. మే 1వతేదీ నుంచి జులై 15వరకు ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు సంబంధితశాఖకు నివేదిక అందజేయాలన్నారు. భక్తులరద్దీ పెరిగితే ఆలయంలోపల మహాద్వారం దాటాక భక్తులు వెండివాకిలినుంచి బంగారు వాకిల్లోకి చేరుకునేవరకు సాఫీగా క్యూలైన్ కదిలేలా చూడాలని ,ఇక్కడ ఇబ్బందులు లేకుండా మరింత సౌకర్యవంతంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ సిద్దం చేయాలని విశ్రాంత సిఇ రామచంద్రారెడ్డి, విశ్రాంత ఆలయ డిప్యూటీ ఇఒ ప్రభాకర్‌రెడ్డిని కోరారు. వేసవి సెలవులు ఆదివారం నుండి మొదలవుతున్న నేపథ్యంలో వెంకన్న దర్శనానికి తిరుమలకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున అన్ని విభాగాల అధికారులతో ఇఒ ధర్మారెడ్డి శనివారం మధ్యాహ్నం అన్నమయ్య భవనంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికుల అవసరాలకు తీర్చడానికి సంబంధిత అధికారులు 24గంటలూ తిరుమలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జులై 15వరకు డిప్యూటేషన్‌పై వచ్చే సంబంధిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి విధులు కేటాయించిన ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ, సమస్యలు ఉత్పన్నం అయితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## వర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి పెరగాలి

### హైదరాబాద్ యూనివర్సిటీ విసి ఆచార్య బిజె రావు

### ఘనంగా జరిగిన ఎపి ఎస్ఆర్ఎం రీసెర్చ్ డే



శనివారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రీసెర్చ్ డే కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

**మంగళగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లోనూ శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి అతివేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బిజె రావు సూచించారు.ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనా తత్వం పెరగాలని, అప్పుడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. శనివారం ఉదయం ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 16వ రీసెర్చ్ డే కార్యక్రమం జరిగింది.ఈ సంద ర్భంగా జరిగిన సదస్సులో ఆచార్య బిజే రావు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు.దేశం కోసం శాస్త్ర సాంకేతిక పరంగా ఏదైనా చేయాలన్న తపన విద్యార్థుల్లో పెరిగితే, ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతమవుతాయంటూ,ఆ దిశగా బోధకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచించాలని సూచించారు.

సీఎస్ఐఆర్-నేషనల్ ఫిజికల్ లేబోరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల బ్రాండును నిర్మించేది విద్యార్థులేనన్నారు. ఏదేని విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని దాని పాత విద్యా ర్థులే ప్రతిబింబిస్తుంటారన్నారు. బోధన, పరిశోధ నల్లో ఎపి ఎస్ఆర్ఎం ముందుండటం సంతోషకర మన్నారు.

వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొ న్నారు. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ, గడచిన మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హైడ్రోజన్ మిషన్, డీప్ ఓషన్ మిషన్,సూపర్ కంప్యూటింగ్ మిషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రోగ్రాములను ప్రవేశపెట్టిందని,వీటిని జయప్రదం చేయడానికి యూనివర్సిటీలు ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీరు ఆవిష్కరించారు.

**విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్**

ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన 30మంది స్కాలర్లు, విద్యార్థులకు బంగారు పతకాలు,12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్,డీన్లు డాక్టర్ భరద్వాజ్,డాక్టర్ విష్ణుపథ్,డాక్టర్ రంజీత్ థాపా,రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ శిరీష,డాక్టర్ మణికంఠన్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌బికె యూనిట్‌గా ఇ-క్రాప్ నమోదు

### విత్తనాలు, ఎరువుల సరఫరా పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్

### ఎఎబి సమావేశంలో రాష్ట విద్యా శాఖామంత్రి బొత్స



శనివారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం ఏప్రిల్29 (ప్రభాత వార్త) :** రైతులు సాగుచేస్తున్న భూమిని వర్గీకరించుకొని కోర్ట్ కేసులు ఉన్నవితప్ప మిగిలినవన్నీ ఇ-క్రాప్ నమోదు చేయాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈనామ్ భూముల్లో పండించినా, దేవాదాయ, డిఫారం భూముల్లో పండించిన పంట ఉంటే ఇ-క్రాప్ నమోదు కావాలని, రైతు పేరుకు ఎదురుగా పండించే భూమి వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏఏబి అధ్యక్షులు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూముల ఇ-క్రాప్ చేయవలసి వస్తే సచివాలయ పరిధిని కాకుండా ఆర్‌బికే పరిధిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఆర్‌బికే పరిధిలో చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులు, విత్తనాలను పొసిషన్ చేసుకోవాలని ఆదేశించారు. సరఫరాలో ఎలాంటి తేడాలు జరగకుండా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడానికి ఒక టాస్క్ ఫోర్సు కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి వద్ద ప్రస్తుతం 450 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని ఇఇ రామచంద్రరావు వివరించారు. ఆంధ్ర, తాటిపూడిలో కూడా 50 శాతం నీటి నిల్వలే ప్రస్తుతం ఉన్నాయని ఇఇలు తెలిపారు. జూన్ మొదటి వారంలో నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. అనంతరం పరిశ్రమ శాఖ వారు ముద్రించిన పట్టుని పెంచుదాం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు అధిక ఆదాయం




**సోంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని రైతు సాధికార సంస్థ పేర్కొంది. శనివారం సోంపేట మండలం బారువ గ్రామ పంచాయతీలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2023-24 సంబంధించి ప్రకృతి వ్యవసాయంపై మహిళా రైతులతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. రసాయన ఎరువుల వల్ల ప్రజలకు హానికరమైన జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సూచించారు. పిఎండిఎస్ నవధాన్యాల సాగు వలన నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని, అలాగే వివిధ పంటలు వేర్లు భూమిలో వివిధ సూక్ష్మజీవులను ఆశ్రయం ఇచ్చునని తద్వారా ప్రధాన పంటకు కావల్సిన పోషకాలు లభిస్తాయని మండల యాంకర్ ఎంఎ ఎస్.కుమారి రైతులకు చెప్పారు. సేంద్రీయ ఎరువుల వల్ల ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన పంటలను అందజేయగలరని రైతులకు సూచించారు. ఈ ర్యాలీలో మండల యాంకర్ ఎస్.కుమారి, విఓఎలు, వాలంటీర్లు, వార్డు మెంబర్లు, ఐసిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భవన నిర్మాణానికి తాతారావు లక్ష రూపాయలు ఆర్థికసాయం



**మందస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధులు, మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రైతు గిట్టుబాటు ధరపై ఎన్నో ఉద్యమాలు నడిపి, రైతుల పక్షాన జమిందారి వ్యతిరేక పోరాటంలో భాగంగా ఆనాడు ఇచ్ఛాపురం నుంచి తడ వరకు పాదయాత్ర చేసిన ప్రముఖ కమ్యూనిస్టు వాది, కీర్తిశేషులు గానుగుల తరుణాచారి జ్ఞాపకార్థంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గానుగుల తరుణాచారి విజ్ఞాన భవనానికి తాతారావు స్వగృహంలో మామిడిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ పాతిన కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు మరియు మాజీ సర్పంచ్ జుత్తు సింహాచలం, ప్రముఖ ఇండస్ట్రీయలిస్ట్ తిమ్మల రమేష్ సమక్షంలో గానుగుల తరుణాచారి విజ్ఞాన భవన నిర్మాణానికి జుత్తు తాతారావు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. తాతారావుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజావీధిలో శ్రీచక్రార్చన



**నరసన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో రాజావీధిలో శుక్రవారం శ్రీవిద్య ఉపాసకులు విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో సంతోష్‌శర్మ, గౌరీ ప్రశాంత్‌శర్మల పర్యవేక్షణలో ప్రారంభమైన గాయత్రి పురచ్చరణ కార్యక్రమంలో భాగంగా శనివారం బంకుపల్లి ప్రసాద్‌శర్మ సురేఖ దంపతులు లోక కళ్యాణార్థం శ్రీచక్రార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ శర్మ, సంతోష్‌శర్మ, గౌరీప్రశాంత్ శర్మలు మాట్లాడుతూ జోష్యుల సంతోష్ శర్మ వేమకోటి హరీష్‌శర్మలచే శ్రీచక్రార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గాయత్రి హోమం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అలాగే రుద్రాభిషేకం, శ్రీమహావిద్య పారాయణం, చండీ పారాయణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌శర్మ, సతీష్‌శర్మ, లవకుమార్ శర్మ, శ్రీకాంత్‌శర్మ, సాయిశర్మ, వర్షిత్ శర్మ, నికిత్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని మట్టి మాఫియా ఆగడాలు



**ఆమదాలవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ఆమదాలవలసలో మట్టి మాఫియా ఆగడాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఆమదాలవలసలో ఎటు చూసినా అక్రమ కట్టడాలు, చెరువులు, కబ్జా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, ఇలా చెప్పుకుంటుపోతే అనేకం ఉన్నాయి. ఆమదాలవలసలో అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉండడంతో చెరువులు ఆక్రమించకూడదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు, వాల్టా చట్టాన్ని సైతం ఇక్కడ ఉల్లంఘిస్తున్నారు. మొన్నటి వరకు ప్రభుత్వ స్థలాలు,చెరువులు, కాలువలను కబ్జా చేసి సొమ్ము చేసుకున్న అక్రమార్కులు ఇప్పుడు చెరువుల్లో గ్రావెల్‌ను వంశధార, నారాయణపురం పిల్ల కాలువలకు ఉన్న గట్లును కూడా తవ్వి రూ.లక్షలు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. గత మూడు రోజుల నుంచి నారాయణపురం కుడికాలువకు అనుసరించి ఉన్న గట్టును దూసి ప్రాంతంలో ఒక ఇటుకలబట్టీలకు మట్టి తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి తరలింపుకు ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రాత్రనకా, పగలనకా మట్టిని తోడేస్తున్నా కనీసం అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని పరిసర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల సచివాలయం సిబ్బంది మట్టి మాఫియాను అడ్డుకోవడంతో మట్టి మాఫియా తమ పంథాను మార్చారు. రాత్రి సమయంలో అయితే అధికారులు ఎవరు ఉండరని రాత్రి సమయంలో ముందుగా అనుకున్న గమ్యస్థానాలకు మట్టిని తరలించుకోవాలని సంబంధిత అధికారులే మట్టి అక్రమార్కులకు సూచించినట్లు మట్టి మాఫియా నిర్వాహకులు చెప్పుకుంటున్నారు. ఆమదాలవలసలో ఇంత జరుగుతున్నా అధికారులు ఉన్నారా లేరా అనుమానం ప్రజల్లో కలుగుతుందని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ వచ్చి మట్టి తవ్వుతున్న జెసిబిలను, ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి ఇప్పటికి కార్యరూపం దాల్చలేదు.ఇప్పటికైనా ఇక్కడ జరుగుతున్న మట్టి మాఫియాపై జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులందరూ సమన్వయంతో ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



**కంచిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం స్థానికవిజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో యాన్యువల్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ దేవదాసురెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో విజ్ఞాన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ అన్ని రకాలుగా కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటుందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరూ అన్ని రకాలుగా రాణిస్తున్నారని చెప్పారు. కరస్పాండెంట్ ఆదినారాయణ విజ్ఞాన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌ను ఎంతో ఉన్నతస్థాయికి తీసుకు వెళ్లారని చెప్పారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నవోదయ పరీక్షల్లో ఎంతో ప్రతిభ కనబరుస్తున్నారని అలాగే విద్యార్థుల కోసం మంచి ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు చదువు చెప్పించడమే కాకుండా నృత్యాల్లో కూడా గుర్తింపు వచ్చేలా చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చేసిన ఒడిశా థిమ్సా నృత్యం, సర్జికల్ స్ట్రైక్, కాంతారా నృత్యాలు చక్కగా చేశారు. కార్యక్రమం జెడ్పీటీసీ ప్రతినిధి పిలక కృష్ణారావు, ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, కొల్లి ఈశ్వరరావు, కొల్లి తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**జలుమూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు ఎంఇఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. వేసవి సెలవుల్లో విద్యార్థులను తల్లిదండ్రులు చదివించాలని తెలిపారు. సమావేశం అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూఅక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పలాస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

గిరిజన భూములను ఆక్రమించేందుకు చూస్తున్న భూఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.తులసిదాస్, సిపిఐ రాష్ట్ర నాయకులు చాపర సుందర్‌లాల్ డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో మెళియాపుట్టి మండలం పెద్దమడి గ్రామానికి చెందిన గిరిజనులు వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ నందవ రెవెన్యూ పరిధిలో 64/2ఎ, 65/2, 68/1, 68/3ఎ సర్వే నెంబర్లుల్లో భూములను తరతరాలుగాసాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. మా భూములపై ఇతరులు దొంగ పట్టాలు సృష్టించి ఆక్రమించేందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.మోహనరావు, ఎన్.గణపతి, సిపిఐ నాయకులు చాపర వెంకటరమణ, చాపర వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# 180 మద్యం బాటిళ్లతో పట్టుబడిన వ్యక్తి అరెస్ట్



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని సంతబొమ్మాళి పోలీసులు చాకచక్యంగా శనివారం పట్టుకున్నారు. మండలంలోని ఎం.సున్నాపల్లి గ్రామానికి చెందిన అర్జాల ఈశ్వరరావు 180 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా సంతబొమ్మాళి పాలేశ్వర స్వామి ఆలయం వద్ద ఎస్సై మధుసూదనరావు ఆధ్వర్యంలో పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

## నీలకంఠాపురంలో అవ్వతాతలకు కంటి వెలుగు కార్యక్రమం



**కొత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

కొత్తూరు మండలంలోని నీలకంఠాపురం (ఎన్‌కె పురం) పంచాయతీ కేంద్రంలో శనివారం ప్రభుత్వ కార్యక్రమమైన వైఎస్సార్ కంటి వెలుగు ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అరవై మంది అవ్వతాతలకు ప్రాథమిక కంటి పరీక్షలు చేశారు. మళ్లీ మే 12న నిర్వహించే కంటి పరీక్షలలో కేటరాక్ట్‌లను గుర్తించి శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పరీక్షలు చేసిన తర్వాత అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కొప్పల రామకృష్ణ, సింహాచలం, లలిత, రమణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నాడునేడుతో పాఠశాలల రూపురేఖలే మారిపోయాయి

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారిపోయాయని మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ సర్పంచ్ గురువెల్లి కేశవరావు అన్నారు. శనివారం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యకే పెద్దపీట వేసి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

## చాపర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**మెళియాపుట్టి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మెళియాపుట్టి మండలంలోని చాపర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు గేదెల గణపతిరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలో వాతావరణం చాలా అపరిశుభ్రంగా ఉందని వారించారు. ప్రధానంగా చాపర మెయిన్‌రోడ్డు నుంచి మురుగునీరు పాఠశాలలోకి నేరుగా ప్రవేశిస్తుందని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు దగ్గర మరియు విద్యాకమిటీ చైర్మన్ దగ్గర, సర్పంచ్ వద్ద పలుమార్లు విన్నవించినప్పటికీ పరిష్కారం దిశగా అడుగులు వేయలేదు. ఈ విద్యాసంవత్సరం ముగుస్తుంది అయినా సరే ఈ సమస్యకు పరిష్కారం చూపలేదు. వర్షం పడిందంటే మురుగునీరు మొత్తం, చెత్తాచెదారం అంతా కూడా పాఠశాలలో పేరుకుపోతుంది. పిల్లలు మరియు ఉపాధ్యాయులందరూ కూడా అనారోగ్యం బారిన పడుతున్నారు. పాఠశాలలో పందులు సైతం ప్రవేశించి పాడుచేస్తున్నాయి. తక్షణమే ఈ మురుగునీరు దారి మళ్లించి పాఠశాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచాలని ఉన్నతాధికారులను కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, విద్యాకమిటీ చైర్మన్ వంజరాపు శ్రీరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు గండేటి చిన్నారావు, దారపు రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతం



**టెక్కలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు జగనన్న సంక్షేమ పాలనపై ప్రజల నుంచి వచ్చిన మహోన్నత స్పందన, విశేష ప్రజాదరణను గూర్చి విలేకర్లకు తెలిపారు.

# మే 10న కొత్తూరులో చంద్రబాబు రోడ్‌షో

**కొత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

కొత్తూరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఎన్.చంద్రబాబునాయుడు మే 10 నుంచి 19 వరకు ఉత్తరాంధ్రలో రాష్ట్రానికి ఇదే ఖర్మరా బాబు పర్యటనలో భాగంగా మే 10న కొత్తూరు మండలంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. శ్రీకాకుళం జిల్లాలో మొట్టమొదట పాతపట్నం నియోజకవర్గం ప్రధాన కేంద్రంలో 10వ తేదీన పార్టీ వర్గాలు ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొంటారని పార్టీ ముఖ్య నేతలు వెల్లడించారు. ఆయన 11వ తేదీన పాలకొండలో బహిరంగ సంభలో పాల్గొంటారు. అందువలన పాతపట్నం నుంచి గొట్టాబ్యారేజ్ మీదుగా పాలకొండ వెళ్లాల్సి వుంది. అయితే ఇంత వరకు ఏ పార్టీ అధినేత కూడా సెంటిమెంట్ వలన ఎవరూ కూడా గొట్టా బ్యారేజ్ మీదుగా వెళ్లడం లేదు. అందువల్ల పాతపట్నం నుంచి కొత్తూరు మండలం గుండా రోడ్‌షో చేస్తూ కొత్తూరు మండల ప్రధాన కేంద్రం మీదుగా పాలకొండ చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జిల్లాలో చంద్రబాబు పర్యటన పాతపట్నం నుంచి ప్రారంభిస్తుండడం వలన దేశం పార్టీ వర్గాల పర్యటన విజయవంతం చేయడానికి చర్యలు ప్రారంభించారు.

## తేనేటీగల దాడిలో గాయపడిన ఇద్దరు యువకులు




**బూర్జ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మండలంలోని అన్నంపేట పంచాయతీ పరిధిలో ఉన్న అటవీప్రాంతంలో కొండలపై తేనే సేకరించేందుకు వెళ్లిన ఇద్దరు యువకులపై శనివారం తేనేటీగలు తీవ్రంగా గాయపరిచాయి. దీంతో వారిద్దరూ అస్వస్థతకు గురయ్యారు. కోటబొమ్మాళి మండలం గంగపేట గ్రామానికి చెందిన బొమ్మాళి రవి, సీతపేట్గ ఆమానికి చెందిన డి.రవి అనే యువకులు తేనేటీగల దాడికి గురి కావడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు బూర్జ మండలం 108 వాహనం ఈఎంటి శ్రీనివాసరావు, పైలెట్ కె.సూర్యనారాయణ ప్రథమ చికిత్స నిర్వహించి పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అక్కడ డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. బొమ్మాళి రవి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిపారు.

# ప్రజాదారణ పార్టీకి శ్రీరామరక్ష




పాతపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రాజకీయపార్టీలకు ప్రజాదారణే శ్రీరామరక్ష అని అది వైసీపీ పార్టీకి ఎంతో మెండుగా ఉందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతంపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో జగనన్న సంక్షేమ పాలనపై ప్రజల నుంచి వచ్చిన మహోన్నత స్పందన, విశేష ప్రజాధారణ కలిగిన ఏకైక పార్టీ వైసీపీ అని అన్నారు. అభివృద్ధి పాలనపై ప్రజలు ధైర్యంగా ప్రభుత్వానికి మిస్డ్‌కాల్ ఇచ్చి దేశంలోనే సంక్షేమ ప్రభుత్వంగా ప్రజల వద్ద వైఎస్సార్ పార్టీ గుర్తింపు పొందిందని అన్నారు. అదే విధంగా అడిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 265 కోట్లు రూపాయల నిధులు ఇచ్చి వంశధార రిజర్వాయర్ నుంచి మంచినీటి సరఫరా కొరకు మంచినీటి పథకం మంజూరు చేశారని అన్నారు. ఈ పనులు వేగవంతం చేయడం జరుగుతుందని వీటి ద్వారా పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారు ఉత్సవాలకు నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. అందుకు గాను జగన్మోహన్‌రెడ్డి పాతపట్నం నియోజకవర్గం ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదుమండలాల నుంచి ఎంపీపీలు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

## పనులు జరగకుండా కౌన్సిలర్‌గా ఉండి ఏమి లాభం?



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

గడచిన రెండేళ్లుగా పనులు జరగకుండా కౌన్సిలర్‌గా ఉండి ఏమి లాభమని కౌన్సిలర్ పోస్టు అంటేనే విరక్తి కలుగుతుందని అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. జీరో అవర్‌లో కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు వేశారు? ఎన్ని పనులుజరుగుతున్నాయని నిలదీశారు. టెండర్లు ఆమోదిస్తున్నా అభివృద్ధి పనులు జరగడం లేదని, రెండేళ్లుగా జనరల్‌ఫండ్ నిధులతో కూడా పనులు జరగకపోతే కేవలం టీ బిస్కెట్లు కోసమే కౌన్సిల్ సమావేశంకు రావడం తప్పా ఏమీ లాభం లేదని నిలదీశారు. దీనిపై కమిషనర్ ఎన్.రమేష్ మాట్లాడుతూ జనరల్ ఫండ్‌తో ముఖ్యమైన పనులు మాత్రమే చేపట్టాలని అభివృద్ధి పనులు మొత్తం జనరల్ ఫండ్‌తో చేపడితే జీతాలు కూడా ఇచ్చుకోలేక ఖజానా ఖాళీ అవుతుందని చెప్పారు. 14వ ఆర్థికసంఘం నిధులు మురిగిపోవడంతో గడువు పొడిగింపునకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి కోరారు. 6.6 కోట్లు రూపాయలు 14వ ఆర్థిక సంఘం నిధులు పనులు జరగకపోవడంతో వెనక్కి మళ్లకుండా ఉండేందుకు 5.85 కోట్ల రూపాయలు కరెంటు బిల్లుల కోసం అడ్వాన్సుగా చెల్లించామని కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. కేవలం 58లక్షల రూపాయలు మాత్రమే పనులు చేపట్టినట్లు చెప్పారు. 15వ ఆర్థికసంఘం నిధులతో పురుషోత్తపురం చెరువు పనులు చేపట్టేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయని కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్‌కు కమిషనర్ వివరణ ఇచ్చారు. 11 వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి మాట్లాడుతూ పైపుల ద్వారా పురుషోత్తపురం, ఏఎస్‌పేట వార్డులకు మంచినీటి సరఫరా కల్పించాలని, కాలువలు, రోడ్లు, నిర్మించాలని కోరారు. ఎన్ని ట్యాంకర్ల నీటిని సరఫరా చేస్తున్నారో తెలపాలని కోరారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు డిడి డబ్బులు రిఫండ్ విషయమై లేఖ రాసినట్లు కమిషనర్ వివరించారు. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించాలని కమిషనర్‌ను మధుమూర్తి కోరారు. సయ్యద్‌ఖాన్ చెరువు అభివృద్ధి చేయాలని కోరారు. సదరం ధృవపత్రాల్లో పర్మినెంట్ వైకల్యం వచ్చే విధంగా చూడాలని చెప్పారు. 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు ఎందుకు ఇన్‌యాక్టివ్ అవుతున్నాయో వివరించాలని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. 5లక్షల రూపాయల నిధులతో పురుషోత్తపురం, ఎఎస్‌పేట వార్డులకు అదనపు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం కౌన్సిల్ ఆమోదించింది. ఒరియా లైబ్రరీలో టాయ్‌లెట్ల నిర్మాణానికి దాఖలైన టెండర్లును కౌన్సిల్ ఆమోదించింది.

# క్రిస్టియన్ స్మశానవాటిక నిర్మాణం కోసం టీటీడీ చైర్మన్‌కు వినతిపత్రం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

క్రిస్టియన్ల కోసం స్మశానవాటిక నిర్మాణం మరియు అభివృద్ధి చేయాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో 62 చర్చిలు ఉన్నాయని 14679 మంది మత విశ్వాసకులు ఉన్నారని చెప్పారు. బ్రిటిష్‌కాలం నాటి స్మశాన వాటికను అభివృద్ధిపర్చి రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ప్రహారీనిర్మాణం చేపట్టాలని, సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. అలాగే ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పోరేషన్ చైర్మన్ బి.జాన్ వెస్లీకి వినతిపత్రం అందజేశారు.

# ఘనంగా అంకుర్పాన కార్యక్రమం

**సీతంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

సీతంపేట మన్యంప్రాంతంలో వెలసిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి అంకురార్పణ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. శనివారం మండల కేంద్రం సీతంపేటలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొదటి రోజు టీటీడీ వేద పండితులు వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి భక్తులుపెద్దసంఖ్యలో హాజరయ్యారు. వేద మంత్రోచ్చరణల మధ్య కార్యక్రమం నిర్వహించారు. నేటి నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఈఓ గుణభూషణరెడ్డి ఇన్‌స్పెక్టర్ టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ నిధులతో నియోజకవర్గానికి రెండు ఆలయాలు మంజూరు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నియోజకవర్గానికి రెండు ఆలయాలు నిర్మాణం కోసం నిధులు మంజూరైనట్లు సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఎస్సీ, బీసీ మత్స్యకార కాలనీల్లో ఆలయాల నిర్మాణం కోసం టీటీడీ ప్రతిపాదనమేరకు రెండేళ్ల క్రితం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని కోరినట్లు చెప్పారు. ఈ మేరకు మండలం బొడ్డబడ గ్రామంలో అన్నపూర్ణమ్మ గుడి నిర్మాణానికి పది లక్షల రూపాయలు, కవిటిమండలం జి.బెలగాంలో శివాలయం నిర్మాణానికి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయకు లిఖితపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

30-04Pg10exHMNWJQE:Layout 1 4/30/23 2:28 AM Page 1



# కెకెఆర్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు

## ఏడు వికెట్ల తేడాతో కెకెఆర్‌కు తప్పని ఓటమి




**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 39వ మ్యాచ్ కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే విక్టరీ సాధించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌మూడు వికెట్ల నష్టానికి 17.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. దీనితో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 51పరుగులుచేసాడు. రెండుఫోర్లు ఐదు సిక్సులు కూడా సాధించాడు. కెకెఆర్ బౌలర్లకు శంకర్ చుక్కలుచూపించాడు. శుభమన్‌గిల్ 35 బంతుల్లో 49 పరుగులుచేసి ఎనిమిది ఫోర్లుఊడా బాదాడు. డేవిడ్‌మిల్లర్ 18 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లు ఆయనచేతిలో ఉన్నాయి. హార్ధిక్ పాండ్యా 20 బంతుల్లో 26 పరుగులతోరాణించారు. కెకెఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, ర్సెల్, సునీల్ నరైన్‌లు తలో వికెట్‌తీసారు.విజయంతో గుజరాత్ టైటాన్స్ టాప్‌కు దూసుకుపోయింది. 180 పరుగుల లక్ష్యంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు.శుభమన్‌గిల్ క్లాసీ బౌండరీలతో స్కోరు బోరున దపరుగులు పెట్టించాడు. సాహా యాంకర్‌రోల్ ప్లేచేసాడు. ఈ జోడీ జోరుకు రస్సెల్‌బ్రేకులువేసాడు.

పది పరుగులుచేసిన సాహాను ఔట్‌చేసాడు. 41 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింద.ఇ తర్వాత కెప్టెన్ హార్ధిక్‌పాండ్యాతోకలిసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను గిల్‌ముందుకునడిపాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. రెండో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్‌రాణా బ్రేకులువేసాడు. 20 బంతుల్లో 26 పరుగులుచేసిన హార్ధిక్‌ను ఔట్‌చేసాడు. ఆకాసేపటికే 49 పరుగులుచేసిన గిల్‌కూడా నరైన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

కెకెఆర్ బౌలర్ల వ్యూహాన్ని డేవిడ్ మిల్లర్, విజయ్‌శంకర్‌లు తిప్పికొట్టారు. ఇద్దరు మెరుపులు మెరిపించారు. విజయ్‌శంకర్ స్పిన్నర్ల బౌలింగ్‌లో విరుచుకుపడ్డాడు. క్షణాల్లో మ్యాచ్‌స్వరూపమే మార్చేశాడు. వరుణ చక్రవర్తివేసిన 17వ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది 24 పరుగులు పిండుకున్నాడు.

దీంతో మ్యాచ్ గుజరాత్‌వైపు మళ్లింది. ఈక్రమంలో 24 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. అదేజోరుతో తన జట్టుకు విజయం తెచ్చాడు. అంతకుముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫైలింగ్ టోటల్‌చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటింగ్‌లో రహ్మానుల్లా గుర్జాబ్ 39 బంతుల్లో 81 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఏడు సిక్సర్లుకూడా సాధించాడు. చివరిలో బర్త్‌డే బాయ్ రస్సెల్ 19 బంతుల్లో 34పరుగులుచేసాడు.

కోల్‌కత్తాకు మంచి టోటల్ ఇచ్చాడు. గుజరాత్ బౌలర్లలో షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. జోషువా లిటిల్ నూర్ అహ్మద్ చెరోరెండువికెట్లు తీసారు.

## పంజాబ్ క్రికెటర్లకు ప్రీతి ఆలూపరాఠాలు!



**మొహాలి:** బాలివుడ్ నటి ప్రీతి జింటా ఐపిఎల్‌ఫ్రాంచైజీలోని పంజాబ్‌కింగ్స్‌కు సహయజమాని.ప్రస్తుతం ఐపిఎల్ సీజన్‌లో తన జట్టునుప్రోత్సహించే ఆమె గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని అభిమానులతో పంచుకుంది. 2009 సీజన్‌లో పంజాబ్‌క్రికెటర్లకోసం 120కిపైగా ఆలూ పరాఠాలను చేసినట్లు గుర్తుచేసుకుంది. ప్రీతిని ఒకక్రీడా ఛానెల్ యాంకర్ చేసిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. అబ్బాయిలు ఎంత తింటారనే విషయం మొదటిసారి అప్పుడే నాకు తెలిసింది. మేం దక్షిణాఫ్రికాలో టోర్నీ జరిగినపుడు అక్కంతా వారికి మంచి పరాఠాలు పెడుతున్నట్లు అనిపించలేదు. వెంటనే నేను చెఫ్‌లవద్దకువెళ్లి మీకు పరాఠా ఎలాచేయాలో నేర్పుతా అని చెప్పానన్నారు. అదిచూసిన ఆటగాళ్లు అన్నిరకాల పరాఠాలు చేయడం వచ్చా అని అడిగారని, అప్పుడే తాను మ్యాచ్‌లో మీరు గెలిస్తే ఆలూపరాఠాలుచేసిపెడతానని చెప్పానని, వారు విజయం సాధించారుని,దీనితో మా పంజాబ్‌క్రికెటర్లకోసం 120 పరాఠాలను తయారుచేసానని, ఇక అప్పటినుంచి ఆలూ పరాఠాలుచేయడం ఆపేశానని ప్రీతి జింటా సమాధానం ఇచ్చింది. వెంటనే ఆసమాధానం విన్న పక్కనే ఉన్న హార్భజన్‌సింగ్ స్పందిస్తూ ఇర్ఫాన్‌పఠాన్ ఒక్కడే 20 పరాఠాలు తిన్నాడని చెప్పడంతో అక్కడ అంతా నవ్వులు వెల్లివిరిసాయి.



## రాహుల్ స్కోరుపై నెటిజన్ల సెటైర్లు!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసి సునామి సృష్టించింది. ఐపిఎల్‌లో రెండో అత్యధికస్కోరు నమోదుచేసింద.ఇ కైల్‌మేయర్స్, స్టొయినిస్ అర్ధసెంచరీలకు ఆయుష్ బదౌని 43 పరుగులు, నికోలస్‌పూరన్ 45 పరుగులు తోడయి లక్నోభారీ స్కోరుకు మద్దతిచ్చింది. బదులుగా పంజాబ్‌కింగ్‌స 19.5 ఓవర్లలో 201పరుగులకే పరిమితం అయింది.లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ బ్యాట్‌తోచేసింది. రాహుల్‌వల్లే లక్నో ఇంత భారీ స్కోరుచేసిందని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. ఈమ్యాచ్‌లో రాహుల్ 12 రన్స్‌చేస్తే తొమ్మిది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రాహుల్ త్వరగా ఔట్ కావడంవల్లనే లక్నో భారీ స్కోరు సాధించిందని చెప్పారు. ఆ జట్టు 16 ఓవర్లలోనే 200 పరుగులుచేయడానికి కారణం కూడా ఇదేనని చెప్పారు. అందుకే ఐపిఎల్‌లోనిమిగిలిన జట్లు ఈ అంశం చూసి రాహుల్‌ను త్వరగా ఔట్‌చేయండంటా నెటిజన్లు సెటైర్లువేస్తున్నారు. ఇదే మంచి వ్యూహం అంటున్నారు. రాహుల్ త్వరగా ఔట్ అయితే లక్నో మోస్ట్ డేంజరస్ టీమ్ అంటూ జనాలు సెటైర్లు వేస్తున్నారు. ఈసీజన్‌లో రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్న లక్నో అత్యధిక స్కోరకు 159/8. అదే రాహుల్ 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఉన్న సందర్భాల్లో ఆజట్టుచేసిన అత్యల్ప స్కోరు 193/6. ఈసీజన్‌లో రాహుల్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఎదుర్కొనగా మూడు సందర్భాల్లో జట్టు 200కిపైగా రన్స్‌చేసింది. రాహుల్‌ఫ్యాన్స్ మాత్రం ఆతడిని వెనకేసుకొస్తున్నారు.193 చేసిన పిచ్‌కాకుండా మిగతావన్నీ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లే. అదే రాహుల్ రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్నది కఠినమైన పిచ్‌లపైనే అని సమర్థిస్తున్నారు.

## సెలక్షన్‌టీమ్ మీటింగ్స్‌లో నేనెప్పుడూ లేను!: రవిశాస్త్రి



**ముంబయి:** బిసిసిఐ సమావేశాల్లో లెక్కకుమించిన సభ్యులు పాల్గొనడం బిసిసిఐ రూల్స్‌కు విరుద్ధమని మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో టీం సెలక్షన్ సమావేశాల్లో చాలామంది పాల్గొనేవారని అంతమంది పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమన్నాడు. తనకు ఈ సమావేశాలపై ఎలాంటి అనుభవం లేదని, నేను జట్టుతో ఉన్న ఏడు సంవత్సరాల్లో ఒక్కసారికూడా సెలక్షన్ మీటింగ్‌కువెళ్లలేదని అన్నాడు. నన్ను ఎవ్వరూ ఆహ్వానించలేదు కూడా అని ఈ లాంగ్‌రన్‌లో జట్టులోని కుర్రాళ్లతోనే చాలాసమయం గడుపుతామని, కాబట్టి సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఓటింగ్ అవకాశం ఇవ్వకపోయినా సెలక్టర్‌దోరణి తెలుసుకోడానికైనా ఈ సమావేశంలో పాల్గొనాలని వివరించాడు. ప్రస్తుతం సెలక్టర్లమీటింగ్‌లో కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ ఇద్దరూ పాల్గొంటున్నట్లు తెలుస్తోందని, సెలక్టర్ల ఆలోచనావిధానం తెలిస్తే జట్టుకు ఏంకావాలోచేసే ఛాన్స్ ఉంటుందని, కానీ తనకు ఎప్పుడూ ఈ మీటింగ్‌లో పాల్గొనే ఛాన్స్‌రాలేదన్నాడు. అసలు ఈ మీటింగ్ ఎలా ప్రారంభం అవుతుందో కూడా తనకు అవగాహన లేదన్నాడు. ఎలా మొదలవుతాయో ఎలా ముగుస్తాయోకూడా తెలియదని, గడచిన మూడునాలుగేళ్లలో చాలామంది పాల్గొన్నారని, రూల్స్‌ప్రకారం ఈ మీటింగ్స్‌లో వాళ్లు పాల్గొనకూడదని, ఇది బిసిసిఐ రాజ్యాంగానికి విరుద్ధమని, కానీ వాళ్లంతా పాల్గొన్నట్లు సమాచారం ఉందని రవిశాస్త్రి అన్నాడు.

## రోహిత్ బర్త్‌డేకు భారీ కటౌట్!



**హైదరాబాద్:** ముంబయి ఇండియన్స్ టీమ్ కెప్టెన్ రోహి త్‌శర్మ 37వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగను న్నాయి. హైదరాబాద్‌లో రోహిత్‌కు ఉన్న కోట్లాది అభిమా నులందరూ కలిసి భారీఎత్తున కటౌట్ ఏర్పాటుచేస్తు న్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 1987 ఏప్రిల్ 30న జన్మించిన రోహిత్‌శర్మ ఆదివారం 36వ బర్త్‌డే జరుపకుంటున్నారు. ఓపక్క ఫ్రాంచైజీ ముంబయి ఇండి యన్స్ ఘనంగ ఏర్పాట్లుచేస్తుంటే ఆతడి ఫ్యాన్స్‌కూడా ఘనమైన ఏర్పాట్లుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ అభిమానులు ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో 60 అడుగుల కటౌట్ ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. సుదర్శన్‌థియేటర్‌ముందు ఈభారీ కటౌట్‌ను ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు. భారత్‌లో ఓక్రికెటర్‌కు ఇంత భారీ కటౌట్ ఏర్పాటుచేయడం ఇదేప్రథమం. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సినిమా హీరోల కటౌట్‌లే దర్శనమిస్తాయి. కానీ రోహిత్‌శర్మ బర్త్‌డే కారణంగా ప్రత్యేకంగా ఆతని కటౌట్‌ను ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. నగరంలో రోహిత్ అంటే చాలామంది పడిచచ్చేవారున్నారు. వారంతా ముంబయి ఇండియన్స్‌ను అందుకే అభిమానిస్తారు. సన్‌రైజర్స్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి అభిమానులు, సన్‌రైజర్స్ అభిమానులతో గొడవలుపడిన విడియోలు కూడా హల్‌చల్‌చేసాయి. అంతపిచ్చిగా అభిమానించే ఫ్యాన్స్ రోహిత్ బర్త్‌డేకు ఈ భారీ కటౌట్ ఏర్పాటుచేసి తమ అభిమానాన్ని చాటుకోవాలని భావిస్తున్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.